ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్ fb.com/vaartha
PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
1-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 90 పేజీలు : 10+4 వెల : 6.50

'మహా'మార్కెట్ కమిటీ ఎన్నికల్లో
చతికిలబడ్డ బిఆర్ఎస్
ఎన్సీపి నాయకునికే
మహారాష్ట్ర సిఎం పీఠం!
5లో

## కీలక ఫైళ్లపై తొలి సంతకాలు

అపూర్వ రీతిలో నిర్మాణమైన తెలంగాణ పాలనా సౌధం


టీచింగ్ ఆసుపత్రుల్లో స్టాఫ్‌నర్స్‌ల రిక్రూట్‌మెంట్, పంట నష్టపోయిన రైతులకు పరిహారం విడుదల ఫైల్‌పై మంత్రి హరీశ్ సంతకం.




అంగన్‌వాడీలకు సన్నబియ్యం, రాంజీగోండ్ మ్యూజియానికి రూ. 10 కోట్లు మంజూరు ఫైల్‌పై మంత్రి సత్యవతి సంతకం.


మహిళా సంఘాల ఆధ్వర్యంలో వినియోగదారుల సేవా కేంద్రాల ఏర్పాటు ఫైల్‌పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతకం.


వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్‌కు మే నెల బకాయిలు రూ. 958 కోట్లు విడుదల చేస్తూ మంత్రి జగదీశ్‌రెడ్డి సంతకం.

## పంజాబ్‌లో గ్యాస్‌లీక్ 11మంది మృతి



**లుధియానా, ఏప్రిల్ 30:** పంజాబ్‌లో ఆదివారం ఘోర ప్రమాదం జరిగింది. లుధియానాలోని గియాస్‌పుర పారిశ్రామిక ప్రాంతంలో గ్యాస్ లీకైన ఘటనలో 11మంది చనిపోయారు. మరో నలుగురు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ప్రస్తుతం వారు అస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. లీకైన గ్యాస్ ఏమిటన్నది ఇంకా నిర్ధారించలేదు. గ్యాస్ లీక్ గురించి తెలియగానే జాతీయ విపత్తు స్పందన దళాలను(ఎన్‌డిఆర్ఎఫ్) సంఘటనా స్థలానికి తరలించి సహాయక చర్యలు చేపట్టారు. స్థానిక ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎన్‌డిఆర్ఎఫ్ బృందంలో పలువురు గ్యాస్‌లీక్ ఘటనల పట్ల అవగాహన ఉన్న నిపుణులు ఉన్నారు. వారు అక్కడి శాంపిళ్లను తీసుకొని పరిశీలిస్తున్నారు. ఈ దుర్ఘటనపై పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, అస్వస్థకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నవారికి రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యమంత్రి బల్బీర్‌సింగ్ తెలిపారు. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

5544 కాంట్రాక్టు ఉద్యోగుల
## క్రమబద్ధీకరణ

కొత్త సచివాలయ ప్రారంభోత్సవ వేళ కాంట్రాక్టు ఉద్యోగులకు తీపి కబురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్30:** నూతన సచివాలయం ప్రారంభోత్సవ వేళ కాంట్రాక్టు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కాంట్రాక్టు ఉద్యోగులు సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న క్రమబద్ధీకరణ ఫైల్‌పై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5544 కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ ఆదివారం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జారీ చేసిన ఉత్తర్వులను మంత్రి హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సిఎం కెసిఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన మాటను సిఎం కెసిఆర్ నిలబెట్టుకున్నారంటూ ధన్యవాదాలు తెలిపారు. ఎంతోకాలంగా రెగ్యులరైజ్ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగుల కల ఎట్టకేలకు తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవం సాకారమైంది. సిఎం కెసిఆర్ నిర్ణయంపై కాంట్రాక్టు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. కాగా, ప్రభుత్వ నిర్ణయంతో 2909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు (ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు,వైద్య ఆరోగ్య శాఖలోని >>2

## మరో చరిత్రకు శ్రీకారం


ఆదివారం హైదరాబాద్‌లో కొత్త సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు, సిఎస్ తదితరులు

బి.ఆర్. అంబేద్కర్ కొత్త సచివాలయ భవనం ప్రారంభం

తెలంగాణ పునర్నిర్మాణంపై కొందరు అవాక్కులు పేలారు..

ప్రతిపక్షాలపై సిఎం కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్30:** రాజధాని నడిబొడ్డున హుస్సేన్‌సాగర్ తీరాన ఠీవీగా రాజసం ప్రదర్శిస్తున్న సమీకృత సచివాలయ భవనం ప్రారంభమైంది. అత్యంత అట్టహాసంగా ఆదివారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు రాష్ట్ర పాలనా సౌధాన్ని ప్రారంభించారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సిఎం కెసిఆర్..మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు,ఉద్యోగులను ఉద్దేశించి సిఎం కెసిఆర్ ప్రసంగించారు. కొత్త సచివాలయం ప్రారంభం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు, సచివాలయ ప్రారంభం నా చేతుల మీదుగా ప్రారంభించడం గొప్ప అదృష్టమని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంపై కొందరు అవాకులు, చెవాకులు పేలారని, పునర్నిర్మాణ కాంక్షను జీర్ణించుకోలేని పిచ్చివాళ్లు కొందరు కారుకూతలు కూశారని, కొన్ని పిచ్చివాంతులు కూడా చేసుకున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్ర పునర్మిర్మాణమంటే మొత్తం కూలగొట్టి మళ్లీ కడతరా? మొత్తం తెలంగాణనే కూలగొట్టి మళ్లీ కడుతారా అని >>3



## కర్ణాటక కాంగ్రెస్‌దే?

119 స్థానాలు లభించే అవకాశం

ఎబిపి.. సి ఓటర్ ఒపీనియన్ పోల్

**బెంగళూర్, ఏప్రిల్ 30:** కర్నాటకలో అధికారం చేతులు మారుతుందని ఎబిపి..సి ఓటర్ ఒపీనియన్ పోల్‌లో వెల్లడైంది. బిజెపి నుంచి కాంగ్రెస్ చేతుల్లోకి అధికారం మారుతుందని ఒపీనియన్ పోల్‌లో స్పష్టమైంది. జెడిఎస్ అంతా అంచనా వేసినట్లే మూడో స్థానంలో నిలవనుంది. ఒపీనియన్ పోల్ కోసం ఆయా ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల నుంచి 17,772 మందిని ఎంపిక చేసి అభిప్రాయాలు తీసుకున్నారు. ఒపీనియన్ పోల్స్ ప్రకారం..224 స్థానాలున్న కర్నాటకలో కాంగ్రెస్‌కు 107 నుంచి 119 స్థానాలు, బిజెపికి 74 నుంచి 86 వరకు, జెడిఎస్‌కు 23నుంచి 35 స్థానాలు రానున్నాయి. ఇతరులకు 5 సీట్ల వరకు రానున్నాయి. ఓట్ షేర్ విషయంలో కాంగ్రెస్‌కు 40 శాతం, బిజెపికి 35 శాతం, జెడిఎస్‌కు 17 శాతం, ఇతరులకు >>3

## నిరుద్యోగులకు 'విదేశీ' ఎర!

అక్రమంగా ఉద్యోగాలు భర్తీ చేస్తున్న ఏజెన్సీలు

ఇ-మైగ్రేట్ ఎందుకు విఫలమైంది?

కొత్త చట్టాలు ఎప్పటికి!



**హైదరాబాద్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** విదేశీ ఉద్యోగాలపై యువతకు వున్న మోజు అందరికి తెలిసిందే. లక్షల్లో జీతం, మంచి సౌకర్యవంతమైన జీవితం, అనేక వె సులుబాట్లు వుండడంతో యువత విదేశాల్లో ఉద్యోగాలకు ఎగబడుతున్నారు. ఇందుకోసం ఎన్ని లక్షల రూపాయలనైనా ఖర్చు చేసేందుకు వె నుకాడడం లేదు. విద్యావ ంతులే కాదు, అంతంత మాత్రం చదువుకున్న వారు, ఆఖరుకు నిరక్షరాస్యులు సైతం విదేశీ ఉద్యోగాల కోసం ఎగపడుతుండడం ఇందుకేన్నన్నది నిర్వివాదాంశం. సరిగ్గా ఈ ఒక్క కారణంగానే అమాయకులను కొన్ని సంస్థలు, ఇంకొందరు ఏజెంట్లు నిలువునా మోసం చేస్తూ కోట్లాది రూపాయలతో ఉడాయిస్తున్న ఘటనలు రాష్ట్రంలో ఆ మాటకు వస్తే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తరచూ వెలుగు చూస్తూనే వున్నాయి. ఇదే సమయంలో విదేశాలకు ఉద్యోగాలకు వెళుతున్న అనేక మంది తాము వచ్చింది తప్పుడు పత్రాలతోనని ఆలస్యంగా తెలుసుకుని ఆయా దేశాలలోని అధికారులకు పట్టుబడి జైళ్లలో మగ్గుతున్నారు. ఇంకొందరు చాలీచాలని జీతంతో అక్కడి సంస్థల్లో బానిస బతుకులు ఈడుస్తున్నారు. కొందరు మహిళలు పలు దేశాల్లో ఉద్యోగాల కోసం వెళ్లి సెక్స్ వర్కర్లుగా మారుతున్న ఉదంతాలు వెలుగు చూశాయి. ఇలాంటి వారిని రక్షించేందుకు ఆయా రాష్ట్రాలు నానా కష్టాలు పడు తుండడం గమనార్హం. ఇలా జరగడానికి విదేశీ ఉద్యోగాల భర్తీ కోసం వున్న సంస్థలు కారణమనేది బహిరంగ రహ స్యమే అయినా ఇదే సమయంలో చట్టా ల్లో వున్న లొసుగులతో పాటు బడా బాబులతో వాటికున్న సంబంధాల వల్ల ఆడింది ఆట పాడింది పాటగా సాగుతోంది. ఈ తరహా మోసాలను నివారిం చేందుకు కొత్త చట్టాలను తెస్తామని విదేశాంగ శాఖ డిజిపి కార్యాలయంలో ఇటీవల జరిగిన సమావేశంలో ప్రకటించింది. ఈ విషయంలో అన్ని రాష్ట్రాల సలహాలు తీసుకుంటామని కూడా వెల్లడించింది. ఇంతవరకు బాగానే వున్నా 2019 లో తెలంగాణ సర్కారు ఈ తరహా మోసాలను నివారించేందుకు ఈ- మైగ్రేట్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది. మొదట్లో ఈ వ్యవస్థ బాగానే పనిచేసినా ఆ తరువాత ఎందుకో...? ఏమో...? అతీగతి లేకుండా పోయింది. ఈ క్రమ ంలోనే మోసకారి సంస్థలు మళ్లీ మోసాలు చేయసాగాయి. తాజాగా విదేశాంగ, పోలీసు శాఖలు చేబట్టిన కొత్త ప్రక్రియ మెరుగైన ఫలితాలు ఇస్తా యా...? అనేది చూ >>2

కోట్లాది భారతీయులను చేరువచేసిన
## 'మన్‌కీబాత్'



ప్రజల మనసుల్లోని భావాలు చెప్పేవేదిక

వేలాది లేఖలను చదవగలిగిన ఓ పవిత్ర సందర్భం

మన్‌కీబాత్ నాకు ఒక తపస్సు.. 100వ ఎపిసోడ్‌లో ప్రసంగించిన ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** మన్‌కీబాత్ కార్యక్రమంలో కోట్లాదిమంది సామాన్యులకు చేరువకాగలిగానని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంతో వేలాదిగా వచ్చిన సందేశాలను కూడా చదవగలిగానని, సామాన్యుల మనసులోని మాటలను అర్థంచేసుకోగలిగానని ప్రధానిపేర్కొన్నారు. ప్రతినెలా చివరి ఆదివారం చేపట్టే మన్‌కీబాత్ కార్యక్రమం 100వ ఎపిసోడ్‌లో ప్రధానిమోడీ ప్రసంగించారు. ఈ కార్యక్రమం ప్రారంభం కాకముందువరకూ తనలో ఏదో శూన్యం ఆవహించేదని, మన్‌కీబాత్‌తో అదికాస్తా దూరం అయ్యాయని, కోట్లాది భారతీయుల మనసులోని భావాలను తెలుసుకోగలిగానని ఆయన అన్నారు. ఇది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, తనవరకూ ఇది ఒక నమ్మకం, విశ్వాసంతో కూడిన పవిత్ర యాత్ర అని పేర్కొన్నారు. మన్‌కీబాత్ ఒక తపస్సులాంటిదని ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తానని అన్నారు. భారతీయుల సానుకూల ధృక్పథం, ప్రజల ఆలోచనా ధోరణుల వేదిక మన్‌కీ బాత్ అని అన్నారు. వేలాదిగా వచ్చిన లేఖలే ఇందుకు నిదర్శనమని అన్నారు. కోట్లాది భారతీయుల మనసుల్లోని మాటకు ప్రతిరూపమే మన్‌కీ బాత్ కార్యక్రమమని, వారి మనసుల్లోని భావాలను వెల్లడించేందుకు సరైన వేదికగా నిలిచిందన్నారు. స్వచ్ఛ్‌భారత్, ఖాదీ, ఆజాదికా అమృత్ మహోత్సవ వంటి అంశాలను మన్‌కీబాత్‌లోప్రస్తావించగలిగానని, ప్రజా ఉద్యమాలుగా మారాయని ఆయన గుర్తుచేసారు. నెలవారీ రేడియో ప్రసారం రాజకీయాలకు అతీతంగా కొనసాగిందని పేర్కొన్న ప్రధాని ఈ ప్రత్యేక కార్యక్రమంతో తాను నిరంతరం ప్రజలకు చేరువగా ఉన్నానన్న భావన కలిగించిందని పేర్కొన్నారు. 100వ ఎపిసోడ్‌లోకూడా ప్రధాని కొందరు శ్రోతలతో టెలిఫోన్ సంభాషణలు కూడాచేసారు. 2014 అక్టోబరు మూడవ తేదీప్రారంభించామని, పవిత్ర దినం విజయదశమిరోజు ప్రారంభించిన ఈ మన్‌కీబాత్ దుర్గామాత ఆశీస్సులతో ఆరంభం అయిందని మోడీ అంటూ దేశప్రజల సానుకూలధృక్పథానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. గుజరాత్‌లోని ఆర్ఎస్ఎస్‌నేత అయిన లక్ష్మణ్‌రావు ఇనామ్‌దార్ తనకు ఎప్పుడూ చెపుతుంటేవారని ఇతరుల మంచి లక్షణాలను ఆరాధించాలని, గౌరవించాలని, శతృవులయినా సరే వారి లక్షణాలను గౌరవించాలని చెపుతుండేవారని, మన్‌కీబాత్‌లో కూడా తానుప్రజలనుంచి ఎన్నో మంచి అంశాలను నేర్చుకోగలిగానని మోడీ అన్నారు. గుజరాత్‌ముఖ్యమంత్రిగా ఉన్న కాలంనుంచే తనకు సామాన్య ప్రజలను కలుసుకోవడం >>2



## హైదరాబాద్‌లో భారీ వర్షం

కరెంట్ వైరు తగిలి కానిస్టేబుల్ మృతి
3లో

'దళిత బంధు' కమిషన్లు
## కక్కించగలరా?



ఆ 30 శాతం కమిషన్ ఎందుకు తీసుకున్నారు?: బండి సంజయ్

**హైదరాబాద్,ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,మంత్రులు దళిత బంధులో 30 శాతం కమిషన్ తీసుకున్నారని సిఎం కెసిఆర్ చెబుతున్నారని..వారి నుంచి సొమ్మును రికవరీ చేసే దమ్ముందా? అని రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సవాల్ విసిరారు.ఆదివారం కాచిగూడలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టీసి కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.దళిత బంధు నిధుల్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పక్కదారి పట్టిస్తున్నారని స్వయాన సిఎం ఒప్పుకున్నారని బండి గుర్తుచేశారు. ఈ నిధుల్లో కెసిఆర్‌కి కూడా వాట ఉందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబం ఆర్టీసి ఆస్తులను కాజేసేందుకు కుట్రచేస్తోందని ఆరోపించారు. ఆర్టీసి సంస్థకు చెందిన విలువైన ఆస్తులను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు లీజు పేరిట దోచిపెడుతున్నారన్నారు. సంస్థను వ్యూహాత్మకంగానే దివాలా తీయిస్తున్నారని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని సంజయ్ విమర్శించారు. తెలంగాణ ఉద్యమం నాటి తెగువను చూపాలని..కెసిఆర్ పాలనకు చరమగీతం పాడేదాకా పోరాడాలని కార్మికులకు ఆయన పిలుపు నిచ్చారు. బిజెపి అధికారంలోకి వచ్చాకతొలగించిన ఉద్యోగులందరిన్నీ విధుల్లోకి >>2

తెలంగాణ పునర్నిర్మాణంలోనూ
## అన్యాయమే

కెసిఆర్‌ను ఎంపీగా గెలిపిస్తే చేసిందేమిటి?

పాలమూరు - రంగారెడ్డి పథకం ఎందుకు పూర్తి కాదు?

నిరుద్యోగ నిరసన ర్యాలీలో పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ ప్రతినిధి, ఏప్రిల్ 30,ప్రభాతవార్త:** పాలమూరు గడ్డలో కష్టాన్ని నమ్ముకున్న బిడ్డలు ఉన్నారు.. తట్ట, మట్టి,కూలి పని చేసి కష్టపడే బిడ్డలు.. నాగార్జున్ సాగర్, శ్రీశైలం డ్యాంలు పూర్తికావడం వెనక పాలమూరు బిడ్డల కష్టం ఉన్నదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ నిరసన ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కల్వకుర్తి, జూరాల, బీమా, నెట్టెంపాడు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ హయాంలోనే ప్రారంభించారన్నారు. కరీంనగర్ ప్రజలను మోసం చేసి, అక్కడి నుంచి పారిపోయి పాలమూరుకు వచ్చి 2009లో కేసీఆర్ మహబూబ్‌నగర్ >>3



ఆదివారం హైదరాబాద్‌లో డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కొత్త సచివాలయంలో ఫైళ్లపై సంతకాలు చేస్తున్న మంత్రులు మహమూద్ అలీ, ఇంద్రకరణ్, గంగుల కమలాకర్, మల్లారెడ్డి, నిరంజన్‌రెడ్డి, పువ్వాడ అజయ్, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి

# కీలక ఫైళ్లపై తొలి సంతకాలు

## కొత్త సచివాలయంతో మరో చరిత్రకు శ్రీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్30:** తెలంగాణలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆత్మగౌరవ ప్రతీకగా సంప్రదాయం, ఆధునికత,సాంకేతిక మేళవింపుగా నిర్మించిన... డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించారు. అనంతరం 6వ అంతస్తులో పూజా కార్యక్రమాల్లో పాల్గొని... సిఎం ఛాంబర్‌లో కెసిఆర్ ఆసీనులయ్యారు. నిర్ణీత ముహూర్తం... ఒంటిగంట 20 నిమిషాల నుంచి ఒంటి గంటా 32 నిమిషాల మధ్య ఒప్పందం ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఫైల్‌పై తొలి సంతకం చేయగా... మొత్తం 6 ఫైళ్లపై సంతకాలు సిఎం చేశారు.

**కీలక ఫైల్‌పై కెటిఆర్ సంతకం**

సచివాలయంలోని ఛాంబర్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పూజలు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ఛాంబర్‌కి వెళ్లి సిఎస్‌కి అభినందనలు తెలిపారు. సుముహూర్త సమయంలో ఫైల్‌పై సిఎస్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రులు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించచిన అనంతరం తమ ఛాంబర్లలో ఆశీనులై తొలి ఫైళ్లపై సంతకాలు చేశారు. హైదరాబాద్‌లో లక్ష రెండు పడక గదుల ఇళ్ల పంపిణీ మార్గదర్శకాలు ఫైల్‌పై మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంతకం చేశారు.

**రెండు ఫైళ్లపై సంతకాలు చేసిన మంత్రి హరీశ్‌రావు**

ఆర్థిక శాఖ మంత్రి రెండు ఫైళ్లపై సంతకాలు చేశారు. టీచింగ్ ఆసుపత్రుల్లో 18 వందల 27 స్టాఫ్‌నర్స్‌ల డైరెక్ట్ రిక్రూట్మెంట్ భర్తీ దస్త్రాలు... ఇటీవల అకాల వర్షాలతో పంట దెబ్బతిని నష్టపోయిన రైతులకు పంట సాయం కింద రూ.151.64 కోట్ల నిధుల విడుదల ఫైల్‌పై హరీశ్‌రావు సంతకాలు చేశారు. సచివాలయంలోని మొదటి అంతస్తులో మూడు కమిషనరేట్ల జోన్ల పునర్వ్యవస్థీకరణ,పోస్టుల మంజూరు ఫైల్‌పై హోం శాఖ మంత్రి మహమూద్ అలీ సంతకం చేశారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్‌కి బంధించిన మే నెల బకాయిలు 958 కోట్ల రూపాయలను విడుదల చేస్తూ మంత్రి జగదీశ్‌రెడ్డి... అంగన్‌వాడీలకు సన్నబియ్యం పంపిణీ, రాంజీగోండ్ మ్యూజియానికి రూ.10 కోట్లు మంజూరు చేస్తూ ఫైల్‌పై మంత్రి సత్యవతి రాథోడ్ సంతకాలు చేశారు.

**ఆ శాఖ పునర్వ్యవస్థీకరణ ఫైల్‌పై ప్రశాంత్‌రెడ్డి సంతకం**

ఆర్ అండ్ బి శాఖ పునర్ వ్యస్థీకరణ ఫైల్‌పై సచివాలయంలోని ఐదో అంతస్తులో మంత్రి ప్రశాంత్‌రెడ్డి సంతకం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖకు 472 పోస్టుల మంజూరు చేయడం ద్వారా ఆర్ అండ్ బి శాఖ పునర్వ్యవస్థీకరణ చేపట్టి,మూడు చీఫ్ ఇంజనీర్ కార్యాలయాలు,10 సర్కిల్స్, 13 డివిజన్లు,79 సబ్-డివిజన్లు,124 సెక్షన్లను కొత్తగా ఏర్పాటు చేసుకున్నామని మంత్రి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో పూజా కార్యక్రమాల అనంతరం కార్మిక,ఉపాధి కల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మేడే ఫైల్‌పై మొదటి సంతకం చేశారు. అలాగే శ్రమశక్తి అవార్డుల ఫైల్‌పై మల్లారెడ్డి సంతకం చేశారు.

**కీలక ఫైళ్లపై సంతకాలు చేసిన మంత్రులు**

రాష్ట్ర వ్యాప్తంగా సిఎం కప్ క్రీడా పోటీల నిర్వహణకు సంబంధించిన ఫైల్‌పై నాలుగో అంతస్తులో ఎక్సైజ్,క్రీడా,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు,యువజన సర్వీసుల శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తొలి సంతకం చేశారు. ఈ సందర్భంగా సిఎం కప్ నిర్వహణకు రూ.3 కోట్ల 20లక్షల రూపాయలను విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల హబ్‌గా రూపుదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. మండల కేంద్రాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వినియోగదారుల సేవా కేంద్రాల ఏర్పాటు ఫైల్‌పై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతకం చేశారు.

25శాతం రాయతీ,75శాతం స్త్రీనిధి రుణంతో 25లక్షల వ్యయంతో వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ట్రాక్టర్లు,వరికోత యంత్రాలు,వ్యవసాయ ఉపకరణాల సేవల కోసం 125 కోట్ల వ్యయంతో 500 మండలాల్లో సేవా కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**1-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
ఏకాదశి రా.08-27; పుబ్బ సా.04-28
వర్జ్యం రా.12-15 ల 01-58
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఖర్చులు అధికం. భాగస్వామ్య వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది.

**వృషభం:** వృత్తి ఉద్యోగాల్లో ప్రతికూల తలుంటాయి. ఓర్పుతో ఉండండి.

**మిథునం:** గృహ రుణాలు లభిస్తాయి ఉత్సాహంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**సింహం:** ముఖ్యమైన పనులు పూర్తి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** ఖర్చులు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి. చర్చలు వాయిదా.

**తుల:** విలువైన వస్తువులు కొనుగోలు. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** జాయింటు వ్యవహారాలు సానుకూలం. ఆర్థిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**మకరం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సమస్యలు పరిష్కారమవుతాయి.

**కుంభం:** వాహన ప్రాప్తి. సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**మీనం:** మొండి బాకీలు వసూలవుతాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

*- పాలకుర్తి సంతోష శర్మ,* విజయపురి కాలనీ, హైదరాబాద్

# కమిషన్లు కక్కించగలరా?

≫ తీసుకుంటామని..బడ్జెట్‌లో ఆర్టీసికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చారు. 'ఉచిత కరెంటు ఇస్తున్నావు మంచిదే..డిస్కంలకు కట్టాల్సిన డబ్బులు ఎందుకు కట్టడం లేదు? డిస్కంలు రూ.60వేల కోట్ల నష్టాల్లో ఉన్నాయి. ఆర్టీసి కార్మికులు భయపడుతూ బతకకండి..భయపడితే మరింత భయపెడతారు. మీరు తలుచుకుంటే ప్రభుత్వం పని ఖతమవుతుంది. సింగరేణి కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంలా తయారైంది' అని ఆరోపించారు.సింగరేణి, విద్యుత్, ఆర్టీసి ఉద్యోగులంతా ఏకమై పోరాడాలని తెలిపారు. మరో ఐదు నెలల్లో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. సర్వేలన్నీ బిజెపికే అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు విరుద్ధంగా..ఓవైసీ కోసం సచివాలయం నిర్మాణం జరిగిందన్నారు. పోచమ్మ దేవాలయానికి రెండున్నర గుంటల స్థలమా? అని నిలదీశారు. ప్రజల డబ్బుతో నిర్మించిన సచివాలయంలో హిందువుల వాటా రెండున్నర గుంటలా అని నిలదీశారు. కొత్త సచివాలయం తాజ్ మహల్‌లో బిఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం నేతలు పండుగ చేసుకోవచ్చన్నారు. ఆ తరువాత సిఎం ఎవరైనా ఆ డూమ్‌లు కూల్చేవరకు సచివాలయంలో అడుగు పెట్టనని పేర్కొన్నారు. అది తనకు సచివాలయం లాగా కనబడట్లేదని చెప్పారు. కెసిఆర్‌కి తినడం, తాగడం, పడుకోవడం ఇవే తప్ప ప్రజల సమస్యలపై ఆయనకు పట్టింపు లేదని విమర్శించారు. వర్షాల వల్ల చిన్నారని చనిపోతే కనీసం పట్టించుకోవట్లేదని అన్నారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన - 03/2023-24. CGM/OP/రూరల్ జోన్ యొక్క 01/2023-24, 02/2023-24 1వ విస్తర స్పెసిఫికేషన్ నెంబర్ల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన. వివరాలు ఈ విధంగా: పైన పేర్కొన్నవాటి కొరకు. 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 01.05.2023 14.00గం. నుండి. 2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేది: ఆన్‌లైన్ టైమ్: 08.05.2023 14.00గం. వరకు. 3. బిడ్ దాఖలు చివరి తేది, సమయం: 08.05.2023 14.30గం. వరకు. 4. హార్డ్ కాపీలకు, DDs/BGs లతో చివరి తేదీ, సమయం మరియు టెక్నికల్ బిడ్ తెరచు తేదీ, సమయం: 09.05.2023 14.00గం. వద్ద మరియు 09.05.2023 15.00గం.వద్ద. 5. ప్రైస్ బిడ్ తెరచు, తేదీ, సమయం: 15.05.2023 15.00గం. వద్ద. 'ఇ'-టెండర్ ప్రకటన, స్పెసిఫికేషన్‌లను గురించిన తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in దయచేసి దర్శించండి మరియు బహిరంగ టెండర్ ప్రకటనకు www.tssouthern-power.com దర్శించండి మరియు CGM/Op/రూరల్ జోన్, గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్ కార్యాలయాన్ని సంప్రదించండి. ఫోన్ నెం. 040-23431473.
సం/-. చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్, రూరల్-జోన్, TSSPDCL గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్.
DIPR.No.967-PP/CL/Advt/1/2023-24 తేదీ: 28.04.2023

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:30/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 255647
2nd Prize Rs.7000/- 01997
3rd Prize Rs.3500/-
19916 22481 32443 52292 52324
57667 74108 76396 84940 98158
4th Prize Rs.200/-
0602 0793 0929 1125 1321 1581 3615
8471 8758 9396
5th Prize Rs.100/-
0058 1152 1286 4728 5532 5979 6432
7379 7631 7887
6th Prize Rs.50/-
0079 1174 3476 4643 6322 7755 9392
0089 1328 3522 4772 6338 7767 9395
0140 1593 3528 4817 6676 7937 9444
0176 1812 3571 4948 6685 8352 9446
0192 1869 3671 5061 6761 8386 9574
0244 1897 3865 5308 6783 8423 9854
0407 2373 3892 5372 6797 8468 9878
0594 2403 3921 5566 6804 8598 9936
0650 2444 4067 5735 6805 8837 9953
0753 2596 4068 5820 7149 8852 9961
0862 2668 4091 5971 7194 8901
0944 2839 4149 6026 7371 9069
1019 3213 4243 6054 7411 9095
1026 3343 4314 6167 7506 9184
1121 3348 4439 6285 7539 9207

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 127293
2nd Prize Rs.7000/- 90849
3rd Prize Rs.3500/-
15915 22818 44847 46082 47746
53720 64279 64741 92170 92474
4th Prize Rs.200/-
0445 1337 1802 3138 7135 7289 8035
8152 8754 8918
5th Prize Rs.100/-
1045 2279 2342 3074 4519 5466 5776
6067 7626 8175
6th Prize Rs.50/-
0007 1083 2831 4000 6196 7394 8964
0167 1116 2965 4467 6297 7520 9034
0298 1258 2979 4663 6342 7694 9170
0377 1577 3004 4725 6514 7775 9268
0379 1704 3075 5113 6519 7956 9320
0598 1747 3110 5145 6618 8068 9414
0653 2124 3454 5191 6641 8432 9419
0773 2133 3694 5451 6723 8454 9673
0861 2281 3826 5565 6820 8552 9761
0880 2410 3827 5595 7094 8603 9809
0943 2458 3869 5869 7169 8612
0950 2475 3920 5920 7206 8716
0961 2483 3937 5956 7255 8739
1001 2566 3943 5977 7296 8812
1034 2607 3989 6140 7328 8846

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:30/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 739384
2nd Prize Rs.7000/- 34560
3rd Prize Rs.3500/-
18167 22237 44298 48337 51241
53932 55725 66911 88610 96555
4th Prize Rs.200/-
1354 1423 2218 4181 4497 5802 6104
7843 9414 9861
5th Prize Rs.100/-
0433 0981 1768 2681 5409 6083 6645
7584 8917 9504
6th Prize Rs.50/-
0003 1603 3249 4168 5472 7009 8870
0018 1734 3394 4416 5473 7022 8910
0060 1779 3420 4643 5520 7152 8958
0338 2103 3439 4730 5628 7179 9022
0432 2139 3513 4837 5708 7246 9154
0483 2226 3547 4951 5764 7341 9198
0589 2535 3553 5035 6327 7346 9204
0627 2552 3607 5057 6436 7717 9419
0828 2617 3766 5100 6440 8040 9615
1054 2624 3845 5219 6483 8044 9637
1123 2895 3920 5221 6635 8152
1145 3007 3954 5334 6700 8359
1378 3112 4021 5345 6730 8664
1382 3232 4137 5377 6755 8706
1397 3244 4150 5442 6934 8830

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 487929
2nd Prize Rs.7000/- 26479
3rd Prize Rs.3500/-
00145 06788 07705 27963 29658
34165 78831 83089 88532 98526
4th Prize Rs.200/-
1086 1497 2219 2337 3358 4573 5004
7211 8289 8649
5th Prize Rs.100/-
2304 4278 4658 5797 6585 7125 7220
7826 8575 9780
6th Prize Rs.50/-
0045 1141 3456 5080 7030 8296 9141
0058 1317 3457 5167 7129 8324 9177
0183 1566 3603 5280 7154 8401 9214
0318 1579 3675 5433 7358 8443 9370
0338 1897 3716 5514 7395 8497 9409
0398 2418 3806 5647 7444 8525 9416
0405 2586 4002 5912 7585 8551 9564
0469 2657 4170 5978 7598 8679 9643
0687 2697 4254 6155 7699 8761 9674
0698 2720 4418 6157 7823 8797 9823
0828 2721 4558 6301 7846 8807
0830 2741 4632 6402 7853 8847
0910 2927 4674 6514 7984 8857
0960 3239 4713 6895 8140 9034
1122 3401 4845 6995 8272 9041

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:30/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 542631
2nd Prize Rs.7000/- 12420
3rd Prize Rs.3500/-
00570 20731 23661 27804 33919
36849 61312 67729 70691 85954
4th Prize Rs.200/-
0676 1836 3388 3612 4180 5507 6343
6916 8733 9536
5th Prize Rs.100/-
1563 4454 5407 5963 5994 6334 6843
7084 7231 8735
6th Prize Rs.50/-
0064 1869 3345 4749 6375 7795 9452
0068 1990 3410 4972 6446 7825 9498
0328 2125 3588 5034 6644 7957 9570
0485 2167 3765 5036 6786 8002 9578
0498 2228 3857 5052 6794 8090 9598
0606 2398 3862 5067 6802 8141 9664
0625 2430 3971 5110 6839 8353 9720
0689 2456 3997 5299 6899 8391 9739
0705 2778 4046 5384 6913 8394 9784
0709 2825 4174 5625 7162 8504 9942
0906 2829 4361 5992 7282 8650
0939 2896 4398 6086 7405 8685
1049 3131 4577 6185 7537 8900
1075 3203 4653 6191 7609 9116
1293 3254 4744 6219 7712 9400

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 659815
2nd Prize Rs.7000/- 72673
3rd Prize Rs.3500/-
22682 29900 49087 51747 55185
68977 71083 74292 83724 92298
4th Prize Rs.200/-
0367 1608 2040 2974 3599 4154 5676
6323 7026 7799
5th Prize Rs.100/-
0013 1451 1644 2360 3422 5102 7399
8145 8718 9793
6th Prize Rs.50/-
0058 1441 2763 4930 6684 7994 9215
0090 1446 2808 5139 6802 7996 9246
0117 1516 3035 5422 6847 8234 9256
0142 1664 3232 5578 6877 8355 9371
0480 1787 3670 5678 6908 8414 9574
0516 1828 3790 5765 6923 8478 9619
0559 1913 3801 6090 7082 8492 9792
0676 1968 4034 6132 7183 8592 9819
0805 2043 4137 6142 7373 8602 9836
0935 2044 4332 6202 7588 8641 9868
1088 2222 4420 6223 7707 8882
1282 2486 4613 6355 7709 9012
1377 2576 4829 6444 7737 9023
1384 2690 4836 6504 7932 9113
1417 2748 4918 6545 7961 9155

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:30/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 958604
2nd Prize Rs.7000/- 37080
3rd Prize Rs.3500/-
35224 40363 42911 47089 59048
73612 74008 93084 96854 99739
4th Prize Rs.200/-
0187 0940 3461 5266 5344 5845 6952
7925 8197 9433
5th Prize Rs.100/-
0649 0689 1269 6621 7244 7271 8916
9066 9549 9956
6th Prize Rs.50/-
0017 1566 2860 4209 5634 6702 8977
0159 1676 2864 4231 5654 6980 9061
0263 1746 2948 4241 5828 7394 9158
0358 1750 2963 4682 5849 7476 9180
0501 1958 3058 4806 5874 7640 9358
0566 1961 3063 4867 5979 7779 9464
0909 2011 3268 5068 6094 7976 9630
0948 2116 3360 5084 6110 8163 9825
0997 2194 3384 5173 6222 8228 9855
1149 2405 3424 5196 6229 8254 9959
1324 2495 3493 5199 6240 8322
1364 2570 3575 5255 6253 8394
1425 2646 3668 5282 6378 8632
1452 2679 3698 5346 6523 8809
1536 2856 4194 5519 6550 8838

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 885538
2nd Prize Rs.7000/- 67967
3rd Prize Rs.3500/-
16952 26188 27013 28144 40556
41634 42941 59998 80781 87772
4th Prize Rs.200/-
0579 1641 2419 4125 4689 5112 5347
6544 8245 9508
5th Prize Rs.100/-
0087 0726 2768 3733 6013 6926 7209
8274 9470 9754
6th Prize Rs.50/-
0059 1840 3231 5037 6784 8105 9552
0118 1956 3303 5163 6856 8258 9584
0292 2030 3556 5329 6881 8307 9586
0387 2068 3622 5468 6941 8409 9616
0596 2149 3671 5515 7075 8534 9618
0600 2158 3677 5564 7435 8666 9656
0741 2315 3709 5721 7493 8676 9711
0787 2335 3740 5952 7545 8744 9886
0931 2650 3884 5957 7618 9017 9911
0995 2770 4029 6109 7719 9095 9936
1012 2846 4244 6255 7721 9152
1034 2859 4435 6279 7788 9224
1089 3035 4583 6507 7895 9320
1171 3053 4800 6568 7908 9342
1257 3229 4890 6720 7926 9391

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:30/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 472501
2nd Prize Rs.7000/- 66308
3rd Prize Rs.3500/-
11927 42824 47443 55120 66443
71825 81868 84401 92455 93304
4th Prize Rs.200/-
0863 1055 3378 3585 4747 4781 4875
6877 7374 8588
5th Prize Rs.100/-
0074 1343 2605 3535 4574 5084 5383
5414 8349 9226
6th Prize Rs.50/-
0021 1780 3014 4513 6289 7962 9168
0344 1872 3048 4710 6398 8019 9283
0551 2076 3265 4866 6409 8098 9329
0595 2079 3310 4884 6537 8122 9397
0659 2150 3420 5098 6575 8166 9400
0740 2215 3424 5105 6755 8195 9568
0879 2296 3495 5121 6849 8265 9616
0925 2320 3497 5213 7117 8273 9621
1180 2367 3758 5399 7149 8397 9785
1420 2472 3830 5499 7174 8481 9840
1526 2602 4002 5646 7311 8624
1542 2641 4031 5723 7439 8687
1611 2669 4209 5952 7469 8901
1678 2856 4220 5976 7558 8927
1745 2888 4488 6254 7791 8980

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 748403
2nd Prize Rs.7000/- 34805
3rd Prize Rs.3500/-
28711 30515 42854 59344 62088
62233 64279 79771 81098 90055
4th Prize Rs.200/-
0475 1803 2181 3459 4354 7485 7695
7775 7932 9733
5th Prize Rs.100/-
0666 1637 1673 2660 2876 2999 3495
7107 7120 9491
6th Prize Rs.50/-
0030 1007 3139 4283 6234 7472 9485
0076 1061 3287 4483 6281 7503 9597
0079 1064 3411 4553 6321 7551 9719
0250 1178 3418 4954 6396 7605 9796
0294 1198 3476 5016 6583 7821 9804
0344 1304 3529 5128 6592 7942 9806
0356 1553 3551 5156 6808 7948 9869
0542 1675 3615 5167 6820 7968 9878
0652 1752 3681 5218 6881 7997 9885
0692 1899 3717 5399 7015 8016 9959
0758 2096 3735 5488 7158 8658
0772 2139 3827 5569 7205 9203
0774 2209 3933 5721 7321 9312
0787 2882 4167 5935 7374 9359
0869 2971 4271 6055 7454 9379

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:30/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 351745
2nd Prize Rs.7000/- 73845
3rd Prize Rs.3500/-
16434 27937 38228 38628 49136
51262 62522 73348 84237 95599
4th Prize Rs.200/-
0391 1140 1590 3945 4538 7230 8467
8517 9387 9428
5th Prize Rs.100/-
0697 1328 1400 2535 3232 3304 6739
8080 8960 9418
6th Prize Rs.50/-
0101 1743 3003 4936 6228 7898 8942
0189 1773 3041 5107 6340 8076 8994
0221 1887 3070 5166 6523 8136 9052
0254 1902 3201 5169 6534 8179 9070
0559 1913 3233 5235 6714 8189 9224
0615 2032 3478 5345 6720 8192 9599
0631 2082 3623 5363 6736 8239 9679
0661 2206 3702 5384 6789 8282 9807
0952 2234 3888 5506 7103 8288 9911
1122 2238 4273 5623 7232 8335 9962
1172 2240 4315 5871 7351 8384
1303 2380 4338 5956 7444 8398
1522 2423 4414 6109 7509 8511
1547 2834 4924 6159 7570 8644
1636 2893 4929 6190 7637 8853

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 126426
2nd Prize Rs.7000/- 61784
3rd Prize Rs.3500/-
15492 26945 37261 48184 48990
59808 61358 72379 83766 94601
4th Prize Rs.200/-
1138 1226 1247 3972 4648 6104 6550
9090 9402 9469
5th Prize Rs.100/-
0616 3189 4380 5241 5618 5829 6115
6846 7049 7881
6th Prize Rs.50/-
0078 1331 2786 3878 5293 6820 9179
0173 1332 2887 3911 5307 6992 9188
0367 1536 2906 3975 5338 7046 9306
0391 1672 3036 4075 5363 7165 9448
0401 1700 3058 4183 5398 7572 9510
0412 1811 3084 4197 5461 7596 9625
0510 1839 3174 4266 5702 7598 9835
0699 1915 3249 4342 6253 7720 9840
0754 1945 3255 4367 6364 8197 9875
0766 1981 3282 4445 6416 8441 9884
0858 2242 3390 4476 6424 8529
0895 2246 3395 4869 6513 8547
1029 2490 3399 4921 6585 8627
1056 2630 3486 5000 6651 8696
1140 2638 3814 5240 6793 9071

# భారతీయులను చేరువచేసిన 'మన్‌కీబాత్'

≫ వారితో మాట్లాడటం అలవాటని అన్నారు. అయితే 2014లో ఢిల్లీకి వచ్చినతర్వాత ఇదంతా విభిన్న వాతావరణంగా కనిపించిందని, ఇక్కడ పనివిధానం కూడా వేరుగా ఉందని, బాధ్యతలు వేరుగా ఉన్నాయని, పరిస్థితులకు అనుగుణంగాను, భద్రతా కారణాలపరంగాను కొన్ని పరిమితులకు లోబడి పనిచేయాల్సి వస్తోందన్నారు. తొలినాళ్లలో తనకు కొంత శూన్యత ఆవహించినా రానురాను క్రమేపీ అలవాటుపడినట్లు మోడీ చెప్పారు.మొక్కలు నాటడం, స్వచ్ఛత, నిరుపేదలను విద్యావంతులుచేయడం వంటి స్ఫూర్తిదాయక ప్రతినిధులను కలుసుకోగలిగానన్నారు. మన్‌కీబాత్‌లో తానుప్రస్తావించిన ప్రముఖులందరూ దేశ హీరోలేనని వారివల్లనే ఈమన్‌కీబాత్ ఇప్పటికీ సజీవంగా నిలుస్తున్నదన్నారు.

**దేశవ్యాప్తంగా నాలుగులక్షలకూడళ్లలోప్రసారం**

మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌ను దేశవ్యాప్తంగా నాలుగు లక్షల ముఖ్యకూడళ్లలో వీక్షించేవిధంగా బిజెపి చర్యలుచేపట్టింది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా ఇందుకు సంబంధించి అన్న ఏర్పాట్లుచేసారు. 100వ ఎపిసోడ్ చరిత్రలో నిలిచిపోయేవిధంగా జెపినడ్డా ఏర్పాట్లు స్వయంగా పర్యవేక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులందరూ వినేలా ఏర్పాట్లుచేసారు. అన్ని రాష్ట్రాల రాజ్‌భవన్లు, బిజెపి కార్యాలయాలు, మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోని సిఎంల నివాసాల్లోకూడా వందవ ఎపిసోడ్‌ను వినిపించారు.రాజ్‌భవన్‌లకు పద్మ అవార్డుల గ్రహీలను కూడా ఆహ్వానించారు. ఐక్యరాజ్యసమితిప్రధాన కార్యాలయంలో భారత కాలమానంప్రకారం ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రసారం అయ్యేటట్లు కూడా ఏర్పాట్లుచేసారు. లండన్‌లోని భారత రాయబార కార్యాలయంలోకూడా మన్‌కీబాత్‌నుప్రసారంచేసారు. అమెరికాలోని న్యూయార్క్, వాషింగ్టన్ ప్రవాసభారతీయులు ఎక్కువ ఉన్న నగరాల్లోకూడా మన్‌కీబాత్‌ప్రత్యక్షప్రసారం ఏర్పాట్లుచేసారు. కేంద్రమంత్రి అమిత్‌షా ముంబయినుంచి, రాజ్‌నాథ్‌సింగ్ ఢిల్లీనుంచి జెపినడ్డా కర్ణాటకనుంచి ప్రజలతోపాటు భాగస్వాములయ్యారు. పార్టీ పాలన సాగిస్తున్న రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు ఇతర ప్రముఖులతోకలిసి మన్‌కీబాత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకర్యాక్రమంపై కేంద్ర మంత్రులు, పార్టీ హైకమాండ్ ఎంతో స్ఫూర్తిని కలిగిస్తున్నదని చెపుతుంటే విపక్ష కాంగ్రెస్ మాత్రం విమర్శలతో దెప్పిపొడిచింది. వందవ ఎపిసోడ్‌ను అట్టహాసరంగా అభిమానగణంతో కొనసాగించిన ప్రధానిమోడీ కీలక అంశాలపై మౌన్‌కీ బాత్‌గా కొనసాగారని అంటే మౌనమే వహించారని విమర్శించింది. చైనాసరిహద్దుల అంశం, ఆదాని అంశం, ఆర్థిక అసమానతలు, ఢిల్లీలోని రెజ్లర్ల లైంగికవేధింపుల సమస్యలపై కొనసాగిస్తున్న నిరసనలు ఎంతమాత్రం పట్టలేదని కాంగ్రెస్ పార్టీ విమర్శించింది.



ఆదివారం న్యూఢిల్లీలో మన్‌కిబాత్ 100వ ఎపిసోడ్‌ను ప్రదర్శించిన కార్యక్రమానికి హాజరైన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా తదితరులు

# ఉద్యోగుల క్రమబద్ధీకరణ

≫ 837 మంది వైద్య సహాయకులు,179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మిసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారుల ఉద్యోగాలను క్రమబద్ధీకరిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్వర్వుల్లో పేర్కొంది. కన్జూమర్ డిస్‌పూట్స్ కమిషన్‌లో జూనియర్ స్టెనోగ్రాఫర్ 6, టిపిస్ట్ 4, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ డిపార్లమెంట్‌లో 6 ఉద్యోగులను, జిఎస్‌బి సెక్రటేరియట్ ఇద్దరు జూ.కార్పెంటర్ ఉద్యోగులను,కాలీజియేట్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ లో 10 మంది మినిమమ్ టైమ్ స్కేల్ లెక్చరర్లను, 68మంది మల్టీ పర్పస్‌హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగులను మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నలుగురు క్యాత్ లాబ్‌టెక్నిషయన్లను, 26మంది గ్రేడ్2 ఉద్యోగులను, 31గ్రేడ్ ఫార్మాసిస్ట్‌లను క్రమబద్ధీకరించనున్నారు.

# నిరుద్యోగులకు 'విదేశీ' ఎర!

≫ డాల్సి వుంది. భారత్ నుంచి ఏటా విదేశాలకు ఉద్యోగాల నిమిత్తం వెళుతున్న వారి సంఖ్య 50 లక్షలకు పైగానే వుంటుందని విదేశాంగ శాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో అమెరికా సహా యూరప్ దేశాలకు వెళుత్ను వారు విద్యావంతులుకాగా గల్ఫ్ దేశాలకు వెళుతున్న వారు తక్కువగా చదువుకున్న వారుగా తేలింది. ఇతర రాష్ట్రాల విషయ ం అలా వుంచితే తెలుగు రాష్ట్రాల నుంచి యూరప్ దేశాలతో పాటు గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల నిమిత్తం వెళుతున్న వారి సంఖ్య ఏటా లక్షన్నరకు పైగానే వుంటుందని అ ంచనా. వీరిని ఆయా దేశాలకు పంపడంలో కొన్ని ఏజెన్సీలు, ఇంకొన్ని కంపెనీల పాత్ర క్రియాశీలకంగా వుంటోంది. అయితే ఇందులో కొన్ని సంస్థలు, ఏజెన్సీలే సవ్య ంగా పనిచేస్తుండగా ఇంకొన్ని నిబంధనలను బేఖాతరు చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో చెల గాటమాడుతున్నాయి. విదేశాలలో ఉద్యోగాల నిమిత్తం వెళ్లాలంటే ఆయా దే శాల్లో వున్న నిబంధనలను అందరు కచ్చితంగా పాటించాల్సి ందే. ముఖ్యంగా ఉద్యోగాల కోసం వెళ్లే వారు పాస్‌పోర్టుతో పాటు వర్క్ వీసా ఇతరత్రా పత్రాలు కొన్నింటిని కలిగి వుండాల్సి వుంది. అయితే చాలా వరకు కంపెనీలు, స ంస్థలు కేవలం విజిట్ వీసా, టూరిస్టు వీసా, మెడికల్ వీసాలతో అనేక మందిని విదేశాలకు పంపుతూ వారిని నిలువునా ముంచుతున్నాయి. ఈ కారణం గా ఒక్క తెలంగాణ నుంచే ఏటా వేలాది మంది అమాయకులు నిండా మునుగుతుండగా తప్పుడు పత్రాలతో విదే శాలకు వెళుతున్న అనేక మంది అక్కడి అధికారులకు దొరికిపోతూ జైళ్ల పాలవుతున్నారు. ఇందులో గల్ఫ్ దేశాల్లో చిక్కుకుని జైళ్లలో మగ్గుతున్న వారే అధికంగా వున్నా రు. విదేశాలకు ఉద్యోగాల నిమిత్తం పంపే సంస్థలు తెలంగాణలో వందకు పైగా వున్నాయని పోలీసులు చెబుతుండగా ఇందులో ఒక్క హైదరాబాద్‌లోనే 52 వున్నట్లు అధికార వ ర్గాలు తేల్చాయి. ఈ సంస్థల్లో అనేకం భోగస్‌వే కావడం గమనార్హ ్ం. ఈ భోగస్ సంస్థల బారినపడి గడచిన పదేళ్ల కాలంలో మూడు లక్షల మందికి పై గా మోసపోవడం లేదా విదేశాల్లో పట్టుబడి జైలు పాలవడం జరిగిందని పోలీసులు చెబుతున్నారు. ఇలా జరగడానికి భోగస్ సంస్థల కార్యకలాపాలేనని పోలీసులు చెబుతు న్నారు. ఉద్యోగాల కోసం భర్తీ చేస్తున్న ఈ సంస్థలు వర్క్ విజిట్ వీసా కాకుండా విజిట్ వీసా, టూరిజం వీసాలతో అమాయకులను విదేశాలకు పంపుతున్నాయని పోలీసుల పరిశీలనలో తేలింది. ఈ విషయాలను భర్తీ సందర్భంగా వచ్చే వారికి ఆయా సంస్థల నిర్వాహకులు చెప్పడం లే దని తేలింది. మీరు మొదట విదేశాలకు వెళ్లం డి....అక్కడ మావాళ్లు అన్ని చూసుకుంటారు...అని బోగస్ సంస్థలు అమాయకులను నమ్మించి విదేశాలకు పంపుతున్నాయని, తీరా అక్కడకు వెళ్లాక పరిస్థితులు భయా నకంగా వుంటున్నాయని బాధితులు చెబుతున్నారు. కొన్ని సందర్భాలలో అన్ని పత్రాలు సరి గ్గా వున్న వారిని కూడా విదేశీ కంపెనీలు ముప్పుతిప్పలు పెడుతూ ము ందుగా కుదిరిన ఒప్పందం ప్రకారం జీతాలు ఇవ్వకపోగా సరైన బోజనం కూడా పె ట్టకుండా బానిసలుగా చూస్తున్నాయని పోలీసుల పరిశీలనలో తేలింది. ఇక మహిళా ఉద్యోగుల పరిస్థితి మరీ దుర్భరంగా వుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అక్కడి ధనవంతుల ఇళ్లలో ఆయాలుగా పనిచేసేందుకు వెళుతున్న మహిళలపై అక్కడ జరిగే అఘాయిత్యాలు అన్నీ ఇన్నీ కావని చెప్పాలి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలకు వెళుతున్న మహిళల పరిస్థితి మరీ దయనీయంగా వుంటోంది. గల్ఫ్ దేశాలకు ఉద్యోగాల కోసం వెళుతున్న మహిళలపై అత్యా చారాలు జరుగుతున్న ఉదంతాలు ఇటీవల కాలంలో అనేకం వెలుగు చూశాయి. వీటన్నింటికి అడ్డగోలుగా భర్తీ చేస్తున్న కంపెనీలు, సంస్థలే కారణంగా చెప్పాలి. ఈ కంపెనీలకు కొందరు నాయకుల మద్దతు వుండడం మరో కారణంగా చెప్పాలి. అనేక గల్ఫ్ దేశాలలో ఇంట్లో పనివారిగా వెళుతున్న మహిళ లు పనిచేస్తున్న ఇంట్లోనే వ్యభిచారిణులుగా మారుస్తున్నారు. ఈ తరహా మోసాలను నివారించేందుకు 2019లో తెలంగాణ సర్కారు ఈ-మైగ్రేట్ను అనే వ్యవస్థను ఏర్పాటు చేసింది. విదేశాల్లో ఉద్యోగాలు, నియామకాలకు సంబంధించి భర్తీలు నిర్వహించే కంపెనీలు, సంస్థలు తప్పనిసరిగా ఈ-మైగ్రేట్ లో నమోదు చేయాల్సి ందేనని అప్పట్లో తెలిపారు. మొదట్లో ఈ-మైగ్రేట్ వ్యవస్థ బాగానే పనిచేసినా ఆ తరువాత మళ్లీ బోగస్ ఎజెన్సీల మోసాలు మొదల య్యాయి. ఈ నేపథ్యంలో గత వారం డి జిపి కార్యాలయంలో విదేశాంగ శాఖ, పోలీసు శాఖలు మోసకారి సంస్థల భరతం పట్టేందుకు ఒక సమావేశం ని ర్వహించారు. మోసాలకు పాల్పడుతున్న సంస్థలకు చెక్ పెట్టేలా కొత్త చట్టాలు తెస్తామని సమావేశంలో నిర్ణయించారు. ఈసారి తెచ్చే చట్టాలయినా విదే శాల్లో ఉద్యోగాల కోసం వెళ్లే వారు మోసపోకుండా చూడాల్సి న అవసరం ఎంతైనా వుంది.

# పేలుళ్ల కోసం మావోయిస్టుల వినూత్న ఎత్తుగడలు

## పోలీసుల కన్ను గప్పేందుకు ఫాక్స్‌హోల్ టెక్నాలజీ వాడకం
## దంతేవాడలో 13 మంది పోలీసులను ఇదే పద్ధతిన బలిగొన్నారు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నిషిద్ధ మావోయిస్టులు తమ టార్గెట్‌లో వున్న వారిపై మందు పాతరలతో పాటు ఐఈడీ బాంబులతో దాడులు చేసే క్రమంలో పోలీసులు గుర్తించకుండా వుండేందుకు చాలా కాలంగా ఫాక్స్ హోల్ అనే టెక్నాలజిని వాడుతున్నా దీనికి ఇప్పటి వరకు భద్రతా బలగాలు విరుగుడు కనిపెట్టలేక పోవ డం పెద్ద వెలితిగా మారింది. ఛత్తీస్‌ఘడ్‌లోని దంతేవాడ జిల్లా అటవీ ప్రాంతంలో రహదారిపై ఏప్రిల్ 26వ తేదీన ఫాక్స్ హోల్ అనే టెక్నాలజిని వాడి మందు పాతర ఐఈడీ బాంబును పేల్చి 13 మంది పోలీసులను చంపిన ఘటన 2000 మార్చి ఏడవ తేదీ రాత్రి శివార్లలోని ఘట్‌కేసర్‌లో అప్పుడప్పుడే పూర్తవుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఇదే టెక్నాలజిని వాడి మందు పాతరను పేల్చిన నక్సలైట్లు నాటి మంత్రి మాధవ రెడ్డి సహ పలువురు పోలీసులను హత్య చేసిన ఉదంతాన్ని తలపించే విధంగా వుండడం గమనార్హం. దంతేవాడ ఘటనపై విచారణ చేబట్టిన భద్రతా బలగాలకు నక్సలైట్లు ఫాక్స్ హోల్ టెక్నాలజిని వాడి పోలీసులపై దాడికి పాల్పడినట్లు తేలింది. ఈ తరహా టెక్నాలజిని నక్సలైట్లు ఇటీవల కాలంలో వాడడం ఇదే తొలిసారిగా భద్రతా బలగాలు చెబుతున్నాయి. నక్సలైట్లు తమ టార్గెట్‌లో వున్న పోలీసులతో పాటు రాజకీయ నాయకులను మట్టుబెట్టేందుకు అనేక పద్ధతులను అనుసరించడం తెలిసిందే. ఇందులో మందు పాతరల వాడకం కూడా ఒకటిగా చెప్పాలి. సాధారణంగా మందు పాతరలతో పాటు ఐఈడీ బాంబులను ఎక్కువగా వాడుతున్న ఐఈడీ బాంబులు వినియోగం అటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతాలలో రహదారులపై గల కల్వర్టులు లేదా చిన్నపాటి వంతెనల వద్ద ఎక్కువగా వుంటుందనేది తెలిసిందే. ఇదే సమయంలో కొన్నిసార్లు రహదారులు లేదా ఫ్లై ఓవర్లు నిర్మాణదశలో వున్న సమయంలో నక్సలైట్లు రాత్రివేళలో కార్మికుల మాదిరిగా రంగంలో దిగి వాటికింద ఎవరికి అనుమానం రాకుండా మందు పా తరలు లేదా ఐఈడీ బాంబులను అమర్చి వీలును బట్టి పేలుస్తుంటారు. 2000 మార్చి ఏడవ తేదీ రాత్రి శివార్లలోని ఘట్‌కేసర్‌లో అప్పుడప్పుడే పూర్తవుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఇదే టెక్నాలజిని వాడిన నక్సలైట్లు మందు పాతరలు పేల్చడం ద్వారా నాటి మంత్రి మాధవ రెడ్డి సహా పలువురు పోలీసులను హత్య చేసిన వైనం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ సమయంలో ఘట్‌కేసర్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అప్పుడప్పుడే పూర్తవుతుండడంతో, అంతకు ముందు ఇది నిర్మాణ దశలో వుండగానే నక్సలైట్లు ఫ్లై ఓవర్ మధ్యన, ఫ్లై భాగంలో మందు పాతరలు అమర్చి కెమెరా ఫోటో ఫ్లాష్‌తో వాటిని పేల్చి మాధవ రెడ్డి సహా పోలీసులను దారుణంగా చం పారు. ఆ సమయంలో రాష్ట్రంలో ఉమ్మడి ఎపిలో మున్సిపల్ ఎన్నికలు జరుగుతుండడంతో, మాధవ రెడ్డి హైదరాబాద్ నుంచి తన సొంత జిల్లా అయిన నల్లగొండకు ని త్యం ఇదే మార్గం గుండా రాకపోకలు సాగిస్తున్న విషయాన్ని గుర్తించిన నక్సలైట్లు ఆయనపై దాడిచేసేందుకు ఘట్‌కేసర్ వద్ద అంతకు ముందు నిర్మాణంలో వున్న ఫ్లై ఓ వర్ బ్రిడ్జిని ఎంచుకున్నారు. అప్పట్లో ఈ ఘటన రాజకీయ నాయకులతో పాటు పోలీసులకు షాక్‌కు గురిచేసింది. మాధవ రెడ్డి నక్సలైట్ల హాట్ లిస్టులో వున్న క్రమంలో ఆయనకు భద్రత కల్పించినా పోలీసులు ఆయనను కాపాడలేక పోయారు. మాధవ రెడ్డి రాకపోకలు సాగించే మార్గంలో పోలీసులు నిత్యం తనిఖీలు చేసేవారు. పోలీసుల తనిఖీలకు చిక్కకుండా వుండేందుకు నక్సలైట్లు ఫాక్స్ హోల్ టెక్నాలజిని వాడడం గమనార్హం. ఇక తాజా విషయానికి వస్తే దంతేవాడ జిల్లాలో ఏప్రిల్ 26వ తేదీన అట వీ ప్రాంతంలో నక్సలైట్లు సరిగ్గా ఇదే ఫాక్స్ హోల్ టెక్నాలజిని వాడి ఐఈడీ బాంబును పేల్చి 13 మంది పోలీసులను అన్యాయంగా చంపేశారు. ఘట్‌కేసర్‌లో 2000 మార్చిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై వాడినట్లుగానే దంతేవాడ వద్ద రహదారి నిర్మాణంలో వుండగానే నక్సలైట్లు పేలుడుకు పాల్పడ్డారు. ఫాక్స్ హోల్ టెక్నాలజీ అంటే చిన్నపాటి సొరంగం తవ్వడం లాంటిదన్నమాట. దీనిని పోలీసు బలగాలు గుర్తించడం అంత సులభం కాదు. రహదారి కింద మందు పాతరను అమర్చడం కోసం ముందుగానే సొరంగం తవ్వి, పని పూర్తయ్యాక దీనిని మూసివేస్తారు. ఈ తరహా టెక్నాలజిని ఎక్కువగా నిర్మాణంలో వున్న రహదారులు, వంతెనలు, కల్వర్టుల వద్ద నక్సలైట్లు ఎక్కు వగా వాడుతుంటారు. పోలీసులు రహదారులపై తనిఖీ చేసే క్రమంలో ఈ టెక్నాలజి ద్వారా అమర్చే మందు పాతరలను గుర్తించడం అంత సులభం కాదని నిపుణులు చెబుతున్నారు. ఘట్‌కేసర్ వద్ద 2000 మార్చిలో మాధవరెడ్డి సహ పోలీసులను హతమార్చే క్రమంలో నక్సలైట్లు ఇదే టెక్నాలజిని వాడడం విశేషం. అప్పట్లో పోలీసు లు నిత్యం ఘట్‌కేసర్ ఫ్లై ఓవర్ సహా కింది మార్గాన్ని తనిఖీలు చేబట్టినా ఫ్లై ఓవర్‌పై అమర్చిన మందు పాతరలను గుర్తించలేక పోయారంటే మావోయిస్టులు ఎంత పగడ్బందీగా వ్యవహరించారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు దంతేవాడలో సరిగ్గా ఇదే పద్ధతిని నక్సలైట్లు ఎంచుకుని ఐఈడీ బాంబును పేల్చి పోలీసులను చంపారు.

### సూత్రధారి జగదీష్ సోధిగా నిర్ధారణ

కాగా దందేవాడలో నక్సలైట్లపై ఫాక్స్ హోల్ టెక్నాలజితో ఐఈడీ బాంబు పేల్చి పోలీసుల ను హతమార్చిన ఘటనలో మావోయిస్టు కీలకనేత జగదీష్ సోధి కీలకంగా వ్యవహరించినట్లు భద్రతా బలగాలు అంచనాకు వచ్చాయి. రెండు నెలల ముందుగానే ఈ రహ దారి నిర్మాణంలో వుండగానే ఈ బాంబును అమర్చినట్లుగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ఇతనిపై ఐదు లక్షల రూపాయల రివార్డు వుండడం గమనార్హం. పేలుడు జరిగిన రెండు రోజుల తరువాత వీడియో కూడా వెలుగు చూడడంతో దీ నిపై పోలీసులు ఒక అంచనాకు వచ్చి విచారణ చేయగా ఫాక్స్ హోల్ టెక్నాలజి విషయం వెలుగు చూసింది.



సాలార్‌జంగ్ మ్యూజియంలో జరిగిన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు, మ్యూజియం డైరెక్టర్ ఎ.నాగేందర్‌రెడ్డి, మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీ తదితరులు

## బిజెపి హయాంలోనే అన్ని రంగాల్లోనూ దేశాభివృద్ధి

### మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు

**హైదరాబాద్ (చార్మినార్), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హయాంలోనే దేశం అన్ని రంగాలలోనూ ఎంతగానో అభివృద్ధి సాధించిందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కం రావు అన్నారు. చార్మినార్ నియోజకవర్గానికి చెందిన మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీ ఆధ్వర్యంలో ఆదివారం సాలార్ జంగ్ మ్యూజియంలోని ఆడిటోరియంలో జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 100 ఎపిసోడ్ మన్ కీ బాత్ కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం పలురకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నదని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్‌రావుకు ప్రధానమంత్రి 100 ఎపిసోడ్ మన్‌కీ బాత్ అవార్డును సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ ఎ.నాగేందర్‌రెడ్డి, మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్‌అలీ బాక్రీలు కలిసి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇ.సుధారాణి, డాక్టర్ నైనాజైశ్వాల్, డాక్టర్ అంజుమున్నీషా, హోప్‌టీమ్, జైన్‌రతన్ సురేందర్‌మాల్ లునియా, ముంతాజ్ తానీష్, మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షురాలు అల్కా మనోజ్, మీర్ ఖాజం అలీబాక్రీ, గుర్మీత్ తర్వార్‌సింగ్‌తోపాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలువురికి అవార్డులను ప్రదానం చేశారు.

## పాలమూరు ఎత్తిపోతలపై నేడు సచివాలయంలో సిఎం సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** పాలమూరు ఎత్తిపోతల పథకంపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమీక్ష నిర్వహించనున్నారు. కొత్త సచివాలయంలో మధ్యాహ్నం సమగ్ర సమీక్ష చేపట్టనున్నారు. కరివేన, ఉద్దండాపూర్ నుంచి వెళ్లే కాల్వలపై అధికారులతో చర్చించనున్నారు. నారాయణపూర్, కొడంగల్, వికారాబాద్ కాలువలపై నిర్మాణంపై ఆరా తీయనున్నరు. సమీక్షలో మంత్రులు,ఎమ్మెల్యేలతో పాటు ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

# మధ్యాహ్నం గం.1.29లకు అమృతకాలంలో సిఎం కెసిఆర్ తన సీట్లో ఆసీనులైన వేళ..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** సచివాలయ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన నిర్వర్తించిన సమయ వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం మధ్యాహ్నం గం.1.10 గంటలకు సిఎం కెసిఆర్ నూతన సచివాలయం ప్రధాన కార్యాలయ ప్రాంగణంలోకి మధ్యాహ్నం గం.1.16లకు చేరుకున్నారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యాగశాలకు గం.1.20లకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనం తీసుకుని సచివాలయ ప్రధాన ద్వారం వద్దకు చేరుకున్నారు.

గం.1.25 నిమిషాలకు నూతన సచివాలయ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని సిఎం కెసిఆర్ ఆవిష్కరించారు. అనంతరం నూతన సచివాలయ ప్రధాన ద్వారాన్ని మంత్రులు,అధికారుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తర్వాత నూతన సచివాలయంలో అడుగుపెట్టిన సిఎం కెసిఆర్ లిఫ్ట్ ద్వారా ఆరవ అంతస్తులో ఉన్న సిఎం ఛాంబర్‌కు చేరుకుని,వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరిగ్గా గం.1.29లకు అమృతకాలంలో సిఎం కెసిఆర్ తన చాంబర్‌లోని ఉచితాసనంలో ఆసీనులయ్యారు. అనంతరం ముఖ్యమైన ఆరు ఫైళ్లపైన సంతకం చేశారు.

### సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

నూతన సచివాలయంలో ఆసీనులైన సిఎం కెసిఆర్‌కు స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు,సిఎస్,డిజిపి,సిఎంఓ కార్యాలయ అధికారులు,ప్రిన్సిపల్ సెక్రటరీలు,ఇతర జెడ్పీ చైర్మన్లు, కార్పొరేషన్ చైర్మన్లు,మేయర్లు,మున్సిపల్ చైర్మన్లు వరుసగా సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సెక్రటేరియట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఉద్దేశించి సిఎం కెసిఆర్ ప్రసంగించారు. ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ప్రసంగించారు. అనంతరం సిఎం కెసిఆర్ తన సందేశాన్ని వినిపించారు. మధ్యాహ్నం 2.42 గంటలకు ప్రసంగాన్ని ప్రారంభించిన సిఎం కెసిఆర్ దాదాపు 25 నిమిషాలపాటు ప్రసంగం కొనసాగించారు. మధ్యాహ్నం 3.06 నిమిషాలకు సభ ముగిసింది. అనంతరం నేరుగా అక్కడే ఏర్పాటు చేసిన భోజనశాలకు చేరుకుని మంత్రులు తదితర ప్రజాప్రతినిదులతో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం సాయంత్రం 3.46 గంటలకు తిరిగి ప్రగతి భవన్‌కు చేరుకున్నారు.

## కొత్త సచివాలయంతో ఏమిటి ప్రయోజనం?

### రాబడి వచ్చే శాఖలపైనే ప్రభుత్వ దృష్టి: సిఎల్పీ నేత భట్టివిక్రమార్క



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** సీఎల్‌పీ నేత భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదివారం జనగామ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభమై పెంబర్తి శివారులోని కాకతీయ కళాతోరణం జిల్లా సరిహద్దు వరకు చేరుకుంది. దారి పొడవునా ప్రజలు పాదయాత్రకు బ్రహ్మరథం పట్టగా సీఎల్పీ నేత భట్టివిక్రమార్క మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్యతో కలిసి నేరుగా ప్రజలను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పెంబర్తి గ్రామ శివారులో తాటిముంజలు విక్రయించే బాలునాయక్ తన అభిమానాన్ని చాటుకున్నారు. పెంబర్తి గ్రామంలోని శంకర్ హోటల్ చేరుకున్న పాదయాత్రకు శంకర్ కనకలక్ష్మీ దంపతులు తమహోటళ్ వద్దకు తీసుకవెళ్లి చాయ్ తాగించి వారి అభిమానాన్ని చాటారు. అనంతరం పెంబర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, పారదర్శక పరిపాలన లేదని, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలు మినహా మిగతా శాఖలను గాలికి వదిలేశారని ఆరోపించారు. టీఆర్ఎస్ పాలనలో పోలీసులు వారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.

## సచివాలయంలో దళితబంధు సహా 6 ఫైళ్లపై తొలి సంతకం చేసిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** తెలంగాణ నూతన సచివాలయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదివారం మధ్యాహ్నం ప్రారంభించారు. కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా ఆరు ఫైళ్లపై సిఎం సంతకాలు చేశారు. మొదట దళితబంధు పథకం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫైల్‌పై సిఎం కెసిఆర్ తొలి సంతకం చేశారు. ఇప్పటికే పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్ నియోజకవర్గంలో పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం హుజురాబాద్ మినహా 118 నియోజకవర్గాల్లో అమలు చేయనున్నారు. నియోజకవర్గానికి 1100 లబ్దిదారుల చొప్పున పథకాన్ని అమలు చేయనుండగా ఈ ఫైలుపై సిఎం సంతకం చేశారు. పోడు భూముల పట్టాల పంపిణీకి సంబంధించిన ఫైలుపై సిఎం రెండో సంతకం చేశారు. మే నెల నుంచి జిల్లాలవారీగా పోడు పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. 1.35 లక్షల మంది లబ్ధిదారులకు దాదాపు 3.9 లక్షల ఎకరాలకు సంబంధించి పోడు పట్టాలు అందజేయనున్నారు. ఈ క్రమంలో సంబంధిత ఫైలు మీద సిఎం సంతకం చేశారు. సిఎంఆర్ఎఫ్ నిధులు లబ్దిదారులకు సంబంధించిన ఫైలుపై మూడో సంతకం చేశారు. గర్భిణులకు పౌష్టికాహారం కోసం అందించే కెసిఆర్ న్యూట్రీషన్ కిట్‌కు సంబంధించిన ఫైలు మీద సిఎం సంతకం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కెసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ ప్రభుత్వం పంపిణీ చేయనున్నది. 6.84లక్షల మంది గర్భిణులు లబ్ది చేకూరనున్నది. ఇందుకు ప్రభుత్వం రూ.277 కోట్లు వెచ్చించనున్నది. రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన ఫైలుపై సిఎం సంతకం చేశారు. 40 విభాగాల్లో 5544 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు లబ్ది జరుగనున్నది. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించిన ఫైలు మీద సిఎం సంతకం చేశారు.

## గ్రేటర్ పరిధిలోని నాలుగు జిల్లాల్లో 100 ఆలయాలకు ధూపదీప నైవేద్యం పథకం వర్తింపు

### ఫైల్‌పై సంతకం చేసిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని నాలుగు జిల్లాల్లోని 100 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తింపజేస్తూ దేశాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సంతకం చేశారు. ఆదివారం డా.బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నాల్గవ అంతస్తులోని తన చాంబర్‌లో మంత్రి తన సీట్లో ఆసీనులు అయ్యారు. ఈ సందర్భంగా రెండు ఫైళ్లపై సంతకం చేశారు. మొదటి గ్రేటర్ పరిధిలోని 100 దేవాలయాల్లోని నాలుగు జిల్లాల్లోని 100 ఆలయాలకు ధూపదీప నైవేద్య పథకం వర్తింపు చేస్తూ ఫైల్‌పై సంతకం చేస్తే మరొకటి భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాన దేవాలయాల్లోని మిల్లెట్ ప్రసాదాన్ని అందుబాటులో తెచ్చే ఫైల్‌పై సంతకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై, రాజధాని నడిబొడ్డున మరో అద్భుత దృశ్యాన్ని ఆవిష్కరించుకుంటున్న మధుర ఘట్టంలో తాను భాగస్వామ్యం కావడం గర్వకారణంగా ఉందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకను, పరిపాలనా సౌధాన్ని ఠీవీగా, రాజసం ఉట్టిపడేలా నిర్మించారని అభివర్ణించారు. ఈ నిర్మాణంలో భాగసావములు అయిన ప్రతి ఒక్కరిని అభినందించారు. అంతకుముందు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు మంత్రికి వేద మంత్రోత్సవాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## కర్ణాటక కాంగ్రెస్‌దే?

>> 8 శాతం నమోదు కానున్నట్లు అంచనా. కర్నాటకలో బిజెపి ప్రభుత్వం తీరుపై ప్రశ్నించగా 29 శాతం బాగున్నదని, 52 శాతం బాగా లేదని, 19 శాతం ఫర్వాలేదని(ఏవరేజ్ అని) అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రిగా ఎవరైతే బాగుంటుందని అడగ్గా..బసవరాజ్ బొమ్మైకి 31 శాతం, సిద్ధరామయ్యకు 41 శాతం, హెచ్‌డి కుమారస్వామికి 22 శాతం, డికె శివకుమార్‌కు 3 శాతం పోలయ్యాయి. మీ రాష్ట్రంలో ప్రధాన సమస్య ఏదని ప్రశ్నించినపుడు...నిరుద్యోగ సమస్య అని 30 శాతం, కనీస అవసరాలని 24 శాతం, విద్య అని 14 శాతం, అవినీతి అని 13 శాతం, శాంతిభద్రతలని 3 శాతం అభిప్రాయపడ్డారు. మే 10న కర్నాటకలో అన్ని స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగనున్నది.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేసి ఆర్భాటాలెందుకు?

### సచివాలయ నిర్మాణంలోనూ కమీషన్‌లే
### వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**కామేపల్లి, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రూ.16వందల కోట్లు ఖర్చు చేసి సచివాలయంను నిర్మించారని 9ఏండ్లలో 9సార్లు కూడా సచివాలయంకి కెసిఆర్ పోలేదని, ఇంత హంగు ఆర్భాటాలు ఎందుకని ప్రశ్నించారు. ఆదివారం కామేపల్లి మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో పర్యటించిన ఆమె ఇళ్లు లేని నిరుపేదలతో మాట్లాడారు. మీడియాతో మాట్లాడుతూ.. రూ.లక్ష 20 కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి రూ.70వేల కోట్లు తిన్నారని ఇప్పుడు సచివాలయం కట్టి అందులో కూడా కమీషన్లు తిన్నారని ధ్వజమెత్తారు.సంక్షేమ పథకాలు అమలుచేస్తే కేసీఆర్‌కి కమిషన్లు రావు,అందుకే మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలతో నష్టపోయిన పంట పొలాల పరిశీలనకు ఆదివారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలో షర్మిల పర్యటించారు. వడగండ్ల వానకు పూర్తిగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటను పరిశీలించే క్రమంలో పంట పొలా ల్లోకి వెళ్లాక అక్కడే విలేకర్లతో మాట్లాడుతున్నప్పుడు అస్వస్థతకు గురయ్యారు.

## సిఎస్‌ను అభినందించిన సిఎం కెసిఆర్

### ఆరో అంతస్తులో ఆసీనులైన సిఎస్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** డా.బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని ఆరవ అంతస్తులోని తన చాంబర్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తన సీట్లో ఆసీనులు అయ్యారు. ఆదివారం సచివాలయం ప్రారంభోత్సవం సందర్భంగా తన సీట్లో ఆసీనులయ్యారు. ఈ శుభ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ సిఎస్ చాంబర్‌కు వచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని పాఠశాలల్లో బాలికల భద్రతకై సైఫీటీ క్లబ్‌లను ఏర్పాటు చేసే ఫైల్‌పై సంతకం చేశారు. దీనికి ముందు తన చాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన చాంబర్‌లో ఉన్న సిఎస్‌ను సిఎం ముఖ్యకార్యదర్శి నర్సింగరావుతో పాటు పలువురు అధికారులు అభినందించారు.

## సచివాలయం ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్, నిబంధనలు పాటించలేదు: రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** తెలంగాణ నూతన సచివాలయం ప్రారంభోత్సవంపై పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లో స్పందించారు. 'నూతన సచివాలయం ప్రారంభోత్సవం అధికారిక కార్యక్రమం. కానీ... ఎక్కడ కూడా తెలంగాణ సిఎంఓ ప్రోటోకాల్, నిబంధనలను పాటించలేదు' అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే తెలంగాణ సచివాలయం,అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహ నిర్మాణంలో జరిగిన అవినీతి నిగ్గుదేల్చి దోషులను కఠినంగా శిక్షిస్తామని రేవంత్‌రెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## తెలంగాణ పునర్నిర్మాణంలోనూ అన్యాయమే

>> పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తే ఆదరించి గెలిపించిన పాలమూరు బిడ్డలను మోసం చేశాడని దుయ్యబట్టారు. వలస వచ్చిన చంద్రశేఖర్‌రావును మనం కడుపులో పెట్టుకుని గెలిపిస్తే 2010లో కృష్ణానదికి వరద వస్తే ఆనాడు హామీ ఇచ్చిండు బంజారా హిల్స్‌లో తన ఇల్లు అమ్మి అయినా నిర్వాసితులకు ఇండ్లు కట్టిస్తామన్నాడు..తెలంగాణ పునర్నిర్మాణంలో పాలమూరును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి నేడు ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. 150 మంది ఫ్యాకల్టీ ఉండాల్సిన పాలమూరు యూనివర్సిటీలో నేడు కేవలం 20మంది మాత్రమే అధ్యాపకులు ఉన్నారని, 130 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. పాలమూరు ఎంత నిర్లక్ష్యానికి గురైందో ప్రజలు ఆలోచించాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ -3 వల్లే తెలంగాణ ఏర్పడిందని, తాను ముఖ్యమంత్రి అయ్యానని చెబుతున్న సీఎం కేసీఆర్ మరీ అదే రాజ్యాంగం ప్రకారం 30లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాల్సిన బాధ్యత నీది కాదా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడ్డాక 2014లో రాష్ట్రంలో 1.07 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పిన కేసీఆర్, 2018లో వేసిన బిస్వాల్ కమిటీ సర్వే చేస్తే 1.80లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తేల్చిందన్నారు. ఇదే విషయమై డిసెంబర్ 12 2021లో నిరుద్యోగ జంగ్ సైరన్ మోగిస్తే 80వేల ఉద్యోగాలకు నోఫికేషన్ ఇచ్చి ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. 2018 ఎన్నికల్లో ఉద్యోగాలు రాని యువతకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి 51 నెలలు గడుస్తున్నా నేటికీ ఇవ్వలేదన్నారు. ఒక్కో నిరుద్యోగ యువతకు 1.60లక్షల రూపాయలు బాకీ ఉన్నాడని అవి ఇస్తేనే గ్రామల్లోకి ఓట్లు అడగడానికి రావాలన్నారు.

పదో తరగతి పరీక్షా ప్రశ్నాపత్రాలు లీకేజీ, ఇంటర్ పరీక్షా పత్రాలు సరిగా దిద్దక తప్పులు దొర్లడం వల్లే పాతిక మంది ఆత్మహత్య చేసకున్నారని, టీఎస్‌పీఎస్సీ పేపర్లను జిరాక్స్ తీసి అమ్ముకున్నారని ఆరోపించారు. పంచె కట్టినోళ్లంతా రాజశేఖర్‌రెడ్డి కాలేరని, వైఎస్ఆర్ మాదిరిగా నీళ్ల మంత్రి అని చెప్పుకుంటున్న నిరంజన్‌రెడ్డి వైఎస్ఆర్‌లా ఎప్పటికీ కాలేదని చురకులు అంటించారు.

# మరో చరిత్రకు శ్రీకారం

>> విపరీతమైనటువంటి దుర్మార్గమైనటువంటి కొందరు కురుచ వ్యక్తులు, మరుగుజ్జులు చిల్లర వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సచివాలయం తెలంగాణ పునర్నిర్మాణానికి నిలువెత్తు సాక్ష్యమని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధితో ప్రగతి పథంలో సాగుతున్న తెలంగాణయే పునర్‌నిర్మాణానికి నిదర్శమని స్పష్టం చేశారు. అద్భుత ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రూ.3,00,017లతో తలసరి ఆదాయం దేశంలో నంబర్ వన్‌లో ఉండటమే తెలంగాణ పునర్మిర్మాణమని పేర్కొన్నారు. పునర్మిర్మాణమంటే చెరువులన్నింటినీ పునరుద్ధరించి... ఎండకాలంలో కూడా మత్తెడులు దూకే చెరువులే పునర్మిర్మాణానికి భాష్యం అని తెలిపారు. చెక్‌డ్యామ్‌లు, మంజీరా, మానేరు, హల్దీ, గూడవెల్లి వగైరా ఉపనదుల మీద నిర్మించిన చెక్‌డ్యామ్‌లు ఏప్రిల్,మే నెలల్లో కూడా మత్తెడులు దుంకడమే కళ్లుండి చూడలేని కబోధులకు పునర్మిర్మాణానికి భాష్యం అని చెప్పారు.

అనాటి సమైక్యరాష్ట్రంలో గోదావరి నదిలో రాగి నాణెం వేద్దామంటే నీళ్లు ఎక్కడున్నాయో వెతుక్కొని బ్రిడ్జిమీద నడిచి ఎక్కడో ఉన్న చిన్నపాటి గుంతలో రామగుండం దగ్గర రూపాయి బిల్లులు వేసే దుస్థితి అని పేర్కొన్నారు. తెలంగాణ ఇంజనీర్లు చేసినటువంటి అద్భుతమైనటువంటి ఇంజనీరింగ్‌మ మార్వెల్ ఇన్ ది వరల్డ్... మల్టీ పర్పస్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కాళేశ్వరం ప్రాజెక్టు స్పెషల్ చీఫ్ సెక్రటరీ,ఇరిగేషన్ సెక్రటరీ రజత్‌కుమార్ ఇంజనీరింగ్ బృందం ఆధ్వర్యంలో ఈ రోజు శిఖరాయమానంగా ప్రపంచానికి తలమానీకంగా వెలిగిందని, ఇదీ పునర్మిర్మాణమని పేర్కొన్నారు. లక్షల ఎకరాల పంట చేలల్లో ఆ పొలాలు వెదజల్లుతున్న హరిత క్రాంతి ప్రభలే తెలంగాణ పునర్మిర్మాణమని పేర్కొన్నారు. ఈ రెండో యాసంగి పంటలో దేశంలో ఉన్న వరి పైరు 94లక్షల ఎకరాలు... అందులో 56లక్షల ఎకరాలు ఒక్క తెలంగాణలోనే ఈ రెండో పంటలో పంట పండుతున్నదని, ఆ పొల్లాల్లో కనిపిస్తున్న హరిత క్రాంతే తెలంగాణ పునర్మిర్మాణమని తెలిపారు. వలసలు వెళ్లిన పాలమూరు బిడ్డలు వెనక్కి రావడం పునర్మిణ్మాణమే అన్న కెసిఆర్, ఆచారణాత్మక విధానాలతో 33 జిల్లాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఐటీలో బెంగుళూరును దాటి తెలంగాణ దూసుకుపోతుందని, పదేళ్లలో ఒక చిన్న అల్లర్లు కూడా లేకుండా శాంతిభద్రతలు కాపాడామని పేర్కొన్నారు. యాదాద్రి.. భూలోక వైకుంఠంగా విరాజల్లుతోందని, యాదాద్రి పునర్నిర్మాణం తెలంగాణ పునర్నిర్మాణంలో భాగమే అన్నారు.

తెలంగాణ పునర్మిర్మాణమంటే... ఒక కాళేశ్వరం,పాలమూరు ఎత్తిపోతల, సీతారామ ప్రాజెక్టు అన్నారు,కరెంటు వెలుగులతో విరాజిల్లుతున్న తెలంగాణయే పునర్మిర్మాణమం, కంటి నిండా కునుకు తీస్తూ నిద్రబోతున్నవంటి మా తెలంగాణ రైతన్న దర్పణమే తెలంగాణ పునర్మిర్మాణమన్నారు. గ్రామాలు, పట్టణాలు ఎంత అద్భుతంగా అలరారుతున్నాయో ఎన్ని అవార్డులు గ్రామాలు సొంతం చేసుకుంటున్నాయో అందరికీ తెలిసిందేనన్నారు. దేశంలోనే ఆల్‌టైమ్ రికార్డుగా హరిత శోభను వెదజల్లుతూ పునర్జీవనం అవ్వడమే తెలంగాణ పునర్మిర్మాణమని తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ఏం వస్తయో.. ఆదిలాబాద్ గోండ్లుగూడేలలో కూడా అదే నీళ్లు అందిస్తున్న మిషన్ భగీరథ తెలంగాణ పునర్మిర్మాణమేననన్నారు. తెలంగాణ అవతరించిన తర్వాత కూడా పునర్మిర్మాణంలో అంకితభావంతో అడుగేసిన సందర్భంలో కొందరు అర్భకులు, తెలంగాణ భావాన్ని అర్థాన్ని, పునర్మిర్మాణకాంక్షను జీర్ణించుకోలేనటువంటి కారుకూతలు కూశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తలో అంతకు ముందు చాలా వాదవివాదాలు,వాదోపవాదాలు,అనేక చర్చలు పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ సాధించిన ప్రగతి శిఖరాయమానంగా,శోభాయమానంగా నిలబడి ఉన్నటువంటి మన పరిపాలనా భవనం, సచివాలయం ఇందులో ప్రతి ఒక్కరి కృషి ఇమిడి ఉందని తెలిపారు.

ఇక్కడ సెక్రటేరియట్ ఎంత అద్భుతంగా ఉందో, తెలంగాణ పల్లెలు కూడా అంతే అద్భుతంగా అలరారుతున్నాయన్నారు. తెలంగాణ ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో కృషి చేసి ఒక అద్భుతమైన తెలంగాణను రూపొందించుకున్నామన్నారు. సెక్రటేరియట్ వెలుగులకు ధీటైన తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దినటువంటి ప్రతి ప్రజాప్రతినిధికి,మంత్రులు,ఎమ్మెల్యేలు మొదలు కొని సర్పంచ్‌ల వరకు చీఫ్ సెక్రటరీ నుంచి అటెండర్లు,డ్రైవర్ల వరకూ అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అంబేద్కర్ అందించిన సందేశంతో, గాంధీజి మార్గంలో శాంతియుత పోరాట చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామన్నారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినటువంటి ఆర్టికల్ 2 ప్రకారమే తెలంగాణ వచ్చిందని, వారు సూచించిన సమతా సిద్ధాంతమే మనకు ఆచరణ యోగ్యమన్నారు. బాబా సాహెబ్ స్ఫూర్తిని అందుకున్నాం కాబట్టి వారి జయంతి సందర్భంగా ఆకాశమంత ఎత్తైన వారి విగ్రహాన్ని తెలంగాణయే కాదు, భారత జాతి కీర్తినే విశ్వవ్యాప్తం చేసుకునే విధంగా మనం ప్రతిష్టించుకున్నామన్నారు. బాబా సాహెబ్ ఆదర్శాలను ముందుకు తీసుకుళ్లాలని, సెక్రటేరియట్‌కు అనునిత్యం వచ్చే ముఖ్యమంత్రి,మంత్రులు,అధికారులందరికీ అనునిత్యం స్ఫురణకు రావాలని, వారి సందేశం మనసులో పెట్టుకొని పనిచేయాలన్నారు. అంకితభావంతో పనిచేయాలనే ఉద్దేశంతో ప్రధాన కార్యాలయమైన రాష్ట్ర సచివాలయానికి భారత దేశానికే ఒక సందేశం ఇచ్చే విధంగా గర్వకారణంగా ఆయన పేరు పెట్టుకున్నామన్నారు. బాబాసాహెబ్ అడుగుజాడలలలోనే భవిష్యత్తుకు కూడా బాటలు వేసుకుంటామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. చాలా పెద్ద పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడం మనందరి సాక్షిగా జరిగిన విషయం తెలిసిందేనని, సమైక్య పాలనలో చాలా విధ్వంసం జరిగిందని, ప్రజలు చాలా బాధలకు గురైనారని తెలిపారు. స్వరాష్ట్రం జరిగిన పోరాటంలో అనేక మలుపులలో తమ ప్రాణాలను అర్పించినటువంటి అమరులందరికీ కూడా తాను అంజలి ఘటిస్తున్నానని, జోహార్లు సమర్పిస్తున్నాని పేర్కొన్నారు. కొత్త సచివాలయ అర్కిటెక్టులు,నిర్మాణ సంస్థకు ధన్యవాదాలు, నిర్మాణంలో చెమట చిందించిన ప్రతి శ్రామికుడికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## నగరంలో భారీ వర్షం, కరెంట్ వైరు తగిలి కానిస్టేబుల్ మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈ వర్షంలో జూబ్లీహిల్స్‌లోని చెక్‌పోస్ట్ వద్ద కరెంట్ వైరు తెగిపడిపోయింది. ప్రమాదవశాత్తు ఈ వైరు తాకడంతో ఓ పోలీస్ కానిస్టేబుల్ మృతి చెందినట్లు సమాచారం. సుచిత్ర, జీడిమెట్ల, సూరారం, మాదాపూర్, గచ్చిబౌలి, రాయదుర్గం, కూకట్‌పల్లి, బోరబండ, మోతీనగర్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, అమీర్‌పేట, యూసఫ్‌గూడ, వంజాగుట్ట, సోమాజీగూడ, ఖైరతాబాద్, లక్డీకాపూల్, తార్నాక, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, అంబర్‌పేట, కాచిగూడ, గోల్నాక, నల్లకుంట, విద్యానగర్,దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, వనస్థలిపురం తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడి వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. పలు కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు.

వార్త

అర్హత లేనివారే
పొగడ్తలంటే అత్యాశపడతారు.

-ప్లూటార్క్

# తెగని వివాదం 'డోక్లాం'

భారత్, చైనా,భూటాన్ దేశాలమధ్య కీలకంగా ఉన్న డోక్లాం ఇపుడు మూడు దేశాలమధ్య కేంద్ర బిందువుగా మారింది. ఐదేళ్లక్రితం ఇదే ప్రాంతంలో భారత్, చైనా సైన్యం మధ్య 72 రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతలు, ప్రతిష్టంభన ఆపై ఇరుసేనలు వెనుదిరిగిన సంఘటన ఇప్పటికీ అంతర్జాతీయ చిత్రపటంపై కొనసాగుతూనే ఉంది. ఇపుడు ఆ ప్రాంతం స్వాధీనంకోసం భూటాన్‌తో ఉన్న సరిహద్దు ఒప్పందంపై పరిష్కారంచేసుకోవాలంటూ భూటాన్‌పై చైనా ఒత్తిడిని పెంచుతోంది. ఈ ఒత్తిడివల్ల ఇపుడు భూటాన్ భారత్‌ను ఒప్పించాల్సి వస్తోంది. అయితే అందుకు భారత్ అంగీకరించే అవకాశం ఎంతమాత్రంలేదు. ఎందుకంటే డోక్లాం ఉన్న ప్రాంతం ఈ మూడుదేశాలకు కీలకమైన ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతంనుంచి ఎవ్వరైనాసరే సిలిగురి కారిడార్ మీదుగా భారత్‌లోకి సులువుగా ప్రవేశించవచ్చు. ఇప్పటికే భారత్‌ను నలువైపులా దిగ్బంధం చేయాలన్న కుట్రలతో నిలువెల్లా కసరత్తులు చేస్తున్న డ్రాగన్ ఇపుడు డోక్లాం సరిహద్దు ప్రాంతంపైనే ఎక్కువ ఫోకస్‌పెట్టిందంటే అటు భూటాన్, ఇటు భారత్‌కు అంతర్గత భద్రత ముప్పు ఎదురవుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. ఇప్పటికే భూటాన్, భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్‌ప్రాంతాలు తమవేనని చెపుతున్న చైనా మేమే వాటికి స్వయంప్రతిపత్తిని కల్పించామని కల్లబొల్లి వాదనలు వినిపిస్తోంది. దక్షిణచైనా భూభాగంలోనిదే అరుణాచల్‌ప్రదేశ్ అంటూ అంతర్జాతీయ వేదికలపై వల్లె వేస్తోంది. అయినా కూడా భారత్ ఇస్తున్న ప్రతిఘటనలతో చైనా అవకాశం కోసం నక్కిఉంటోంది. ఇపుడు సరిహద్దు ఒప్పందం జరగాలంటే భూటాన్ భారత్‌ను ఒప్పించాల్సి ఉంటుంది. అత్యంత మిత్రదేశంగా కొనసాగుతున్న భూటాన్‌కు లక్షల మిలియన్ డాలర్ల ఆర్థిక సైనిక సాయం అందిస్తున్న భారత్ డోక్లాం సరిహద్దు చైనాకు వెళుతుందంటే ససేమిరా అంగీకరించదన్నది తెలిసిందే. అందుకోసమే ఇపుడు భూటాన్‌పైనే ఒత్తిడిపెంచి చాపకిందనీరులా డ్రాగన్ తన కుయుక్తులను ప్రయోగిస్తోంది. డోక్లాంకు సమీపంలోనే భారత్‌లోని ఈశాన్య ప్రాంతంలో కీలకమైన సిలిగురి కారిడార్ ఉంది. ఈ సరిహద్దును వదిలేస్తే భారత్‌కు అంతర్గతముప్పు ఎదురవుతుంది. భారత ప్రధాన భూభాగాన్ని ఈశాన్య రాష్ట్రాలతో కలిపేలా 22 కిలోమీటర్ల నిడివికలిగిన ఈ కారిడార్‌పైనే ఇపుడు డ్రాగన్ దృష్టి మళ్లించింది. అందుకోసమే ఇపుడు భూటాన్‌పై సరిహద్దు పరిష్కారంకోసం ఒత్తిడిని పెంచుతోంది. సరిహద్దుసమస్య అనేది మూడుదేశాల సమస్య అని, రెండు పెద్దదేశాలు కలిసివస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుందని ఇటీవలే భూటాన్‌ప్రధాని లోటే త్సేరింగ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. 50ఏళ్లనుంచి చైనా భూటాన్‌ల మధ్య ఈ చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. అంతేకాకుండా చైనా తమభూభాగంలోకి రాలేదంటూ వెనకేసుకు వచ్చిన భూటాన్‌ప్రధాని వ్యాఖ్యలు భారత్‌ను కలవరపెట్టాయి. చైనాకు దగ్గరవుతున్నట్లుగా ఆయన వ్యాఖ్యలున్నాయి. దీనితో డోక్లాం ట్రైజంక్షన్ పరంగా భూటాన్ తన వాదనలను బలంగా వినిపించడంలేదని భారత్‌లోని విదేశాంగ నిపుణులుసైతం పేర్కొంటున్నారు. గతంలో కూడా 1996లో చైనా భూటాన్‌ల మధ్య సరిహద్దు ఒప్పందం దాదాపుగా ఖరారయినట్లే భావించారు. డోక్లాం పరంగాభారత్ జోక్యంతో ఆ ఒప్పందం ఆనాడు నిలిచిపోయింది. భూటాన్ పరిసరాల్లో 3488 కిలోమీటర్ల సరిహద్దు ఉందని భారత్ చెపుతోంటే రెండువేల కిలోమీటర్ల సరిహద్దు ఉందని చైనా వాదిస్తోంది. ఇరుదేశాల సరిహద్దు లడ్డాక్ నుంచి మొదలై అరుణాచల్‌ప్రదేశ్‌వరకూ ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా తమ పరిధిలోని దక్షిణ టిబెట్ అని ఈప్రాంతంపూర్తిగా మాదేనంటూ చెపుతున్న చైనాతరచూ వాదనలకు సైతం దిగుతోంది. 1949లోనే భారత్ భూటాన్‌లు ప్రత్యేక ఒప్పందంపై సంతకాలుచేస్తూ భారత్ భద్రత అంశాలను కూడా వీటిలో చేర్చారు. 2007లో చేసిన సవరణ ఒప్పందం భూటాన్‌కు విదేశాంగవిధానం, సైనిక కొనుగోళ్లపరంగా స్వేచ్ఛను పొందుపరిచారు. భూటాన్ బలగాలకు భారత సైనికులు ఇప్పటికీ శిక్షణ ఇస్తూనే ఉంటారు. ఆదేశ ప్రధాన మిలిటరీ కేంద్రం డోక్లాంకు 20 కిలోమీటర్లదూరంలోని 'హా' పట్టణంలోనే ఉంది. డోక్లాంపై భారత్ చూసీచూడనట్లుంటే భూటాన్ చైనాతో ఒప్పందానికి సై అంటుంది అందువల్ల అలాంటి ఒప్పందానికి ఆస్కారమే లేదని భారత్ ఇప్పటికీ చేస్తున్న వాదనలను అలాగే కొనసాగిస్తే తప్ప మన అంతర్గత భద్రత మరింత పటిష్టం కాబోదని స్పష్టంఅవుతోంది. అందువల్ల డోక్లాం నిర్వహణ అనేది భూటాన్‌కే వదిలేస్తే చైనా పరం అయిపోతుందన్నది నగ్నసత్యం అందుకోసమే అక్కడ భారత్ తన బలగాలను మొహరించింది. ఆనాడు భూటాన్ సైనిక మద్దతు కోరడంవల్లనే డోక్లాం ట్రైజంక్షన్‌లో భారత్ సైనికులు తమ సాహసాన్ని ప్రదర్శించగలిగారు. తూర్పు లడక్‌లో కూడా ఇదేపరిస్థితిని చైనా తెచ్చినప్పటికీ శిక్షణ పొందిన మన వీర జవాన్ల సాహసంతో డ్రాగన్ మూకలు వెనుదిరగక తప్పలేదు. ఒపక్క తైవాన్ మరోపక్క అరుణాచల్‌ప్రదేశ్ ఇపుడు భూటాన్ ఇలా సరిహద్దులను చెరిపేసే ప్రక్రియకు చైనా అత్యంత ప్రాధాన్యతనిస్తుండటం పొరుగుననే ఉన్న భారత్‌లాంటి దేశాలకు ప్రమాదమే. నిత్యం ఇప్పటికీ సరిహద్దు వివాదాలతో రెండు దేశాలు పరస్పరం వాదులాడుకుంటున్న నేపథ్యంలో ఇపుడు డోక్లాం జంక్షన్ కోసమే సరిహద్దు వివాదంపై ఒప్పందానికిపట్టుబడుతున్న చైనా ఆ జంక్షన్ సాధించుకున్నదంటే అటు భూటాన్, ఇటు భారత్‌కు సైతంఎంతోముప్పు కలుగుతుందనడంలో ఎలాంటి సందేహంలేదు. అదేజరిగితే ఈశాన్యప్రాంతంలోని సిలిగురి కారిడార్‌కు మరింతగా భద్రతపెంచుకోవాలి. సైనిక బలగాలను మరింతగా మొహరించాలి. అరుణాచల్‌ప్రదేశ్ సరిహద్దుప్రాంతంలో భారత్‌మరింతగా బలగాలను మొహరించి అంతర్గతభద్రతను మరింతగా కట్టుదిట్టం చేసుకోవాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.



ఖాండేకర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### చెప్పడానికేనా నీతులు?

అవినీతి అంతం మా పంతం అంటూ 2014లో అధికారంలోకి వచ్చింది బిజెపి. అప్పటి నుంచి ఈ మాట చెబుతూ కాంగ్రెస్ పార్టీతో ఒక ఆటాడుకుంటూ వినోదిస్తోంది. దాన్నో అవినీతి పార్టీగా ముద్ర వేయడంలో విజయం సాధించింది. కాంగ్రెస్ పార్టీని బలహీనపరచి మరో విజయం సాధించింది. క్రమక్రమంగా వివిధరాష్ట్రాల్లో అధికారంలోఉన్న ప్రాంతీయ పార్టీలను కూడా బలహీనపరిచే ప్రయత్నాలను మొదలు పెట్టింది. వాటినే అవినీతి పార్టీలంటూ ప్రచారం చేస్తోంది. ఏదో ఒక సాకు చూపుతూ ప్రతిపక్ష ప్రభుత్వాలకు చెందిన మంత్రులను, ఎమ్మెల్యేలను,ఎంపిలనుఇబ్బందులకు గురిచేస్తోంది. అరెస్టులు చేయిస్తోంది. అయితే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి జోలికి మాత్రం వెళ్లడం లేదు. ఆయన్ని పల్లెత్తు మాట అనటంలేదు. అరవింద్ కేజ్రీవాల్‌లాగా ధిక్కార ధోరణిని ప్రవర్తించి ఉంటే జగన్ పని ఎప్పుడో అయిపోయి ఉండేది. ఆయనమరోసారి కటకటాల వెనక్కి వెళ్లవలసి వచ్చేది. అదానీ, అంబానీలే కాదు జనగన్ లాంటి కోటీశ్వరులెందరో మోడికి స్నేహితులు. ఇదే జగన్‌కు క్షేమం.

-మిథునం, హైదరాబాద్

### బస్సుల కొరతను తీర్చాలి

తెలంగాణ బార్డర్ గ్రామాలలో బస్సుల కొరత అధికంగా వేధిస్తున్నది. ఉమ్మడిగా ఉన్నప్పుడు తెలంగాణ బార్డర్ గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ బస్సులు ఎక్కువ సంఖ్యలో తిరిగేవి. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ బస్సులు బార్డర్ గ్రామాలలో తిప్పడంలేదు. ఇక తెలంగాణబస్సులు తిరుగుతున్నప్పటికీ అవి అరకొరగానే తిరుగుతున్నాయి. సాయంత్రం ఐదు దాటితే బస్సుల కొరకు చాలా సేపు పడిగాపులు కాయాల్సి వస్తుంది. బార్డర్‌గ్రామాలలో బస్సులకొరతను అధిమించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్‌అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ బంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాత కాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈ రహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### గంజాయి ముప్పు!

రాష్ట్రంలో గంజాయి రవాణా,వినియోగం గణనీయంగా పెరుగుతున్న వైనం ఆందోళన కలిగిస్తున్నది. ఈ గంజాయి అక్రమ రవాణా, అమ్మకాల్లో పలువురు అధికార పార్టీ నేతలు పట్టుబడుతున్న వార్తలు నిత్యం పత్రికల్లోవస్తున్నాయి. మరోవైపు ఇలా పట్టుబడిన గంజాయి,రవాణా వాహనాలు పోలీసు అధికారులు దుర్వినియోగం చేస్తున్న వైనాలు వెలుగుచూస్తున్నాయి. రాష్ట్రంలో తగినంత మంది పోలీసు సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బందిరాజకీయ ఒత్తిళ్లకు లొంగి పనిచేయడంతో అసాంఘిక, అక్రమ, చట్టవిరుద్ధ కార్యక్రమాలను అదుపు చేయడం, సాధ్యం కాదని స్పష్టమవుతుంది. ఉపాధి,ఉద్యోగ అవకాశాల్లేక యువత పెడదారి పట్టడం కూడా సమస్యను తీవ్రం చేస్తున్న వైనం పాలకులు గుర్తించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### సామాన్యులు బలి

ప్రభుత్వం పేరుతో కొన్ని రాజకీయ పార్టీలు వాటిని స్థాపించిన అధినేతలు సంక్షేమం పేరు చెప్పి శాశ్వత అధికారం కోసం ఎన్నికల్లో ఉచిత పథకాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ ఏర్పాటుకి తమ బెర్తును ముందే ఖాయం చేసుకుంటున్నారు. అమాయక జనానికి పచ్చనోట్లను ఎరగావేసి తమ సమీప ప్రత్యర్థిని ఓడించడానికి పరోక్షంగా రాజకీయ హత్యలకు పాల్పడుతున్నారు. ఒకవేళ ప్రజాబలంతో గెలిచిన అభ్యర్థులను అదే ప్రజాధనాన్ని ఎరగా వేసి, ఫిరాయింపుల పేరుతో తమ పార్టీలో కలుపుకుని ప్రజాస్వామ్యాన్ని, అసెంబ్లీ, పార్లమెంట్ వేదికగా ఖూనీ చేస్తూ ఎన్నికలను అపహాస్యం చేస్తున్నారు. సామాన్యులు పన్నులు కట్టే బానిసలుగా మాత్రమే మిగిలిపోతున్నారు. ఇప్పటి ఎమ్మెల్యేలు, ఎంపిలు తాము ప్రజాప్రతినిధులమని ఎప్పుడో మరచిపోయారు. అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘనలు. రాజకీయ ముసుగులో జరుగుతున్న ఆర్థిక ఉగ్రవాదం. ఇప్పటికైనా మేలుకోకపోతే శాశ్వతంగా కట్టుబానిసలుగా మిగిలిపోవాల్సిందే.

-బి.రెడ్డి, వెంపల్లి

### పెరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలు

ఇటీవల విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నారు అనితెలుస్తోంది. కొన్ని కళాశాలలు మార్కులు ఎక్కువ రావాలని విద్యార్థులను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. కొంతమంది అధ్యాపకులు విద్యార్థులను తమ తోటి విద్యార్థుల ముందే కొట్టి వారిలో నిరాశ కలిగిస్తున్నారు. ఇటువంటి కళాశాలల నుండి వేరే కళాశాలలకు మారడం మంచిది. అంతేగాని ఆత్మహత్య పరిష్కారం కాదు.

-ఎస్.కె.యాకుబ్ పాషా, ఖమ్మం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సర్కారు చదువులపై చిన్నచూపెందుకు?

*ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12శాతం నిధులు విద్యకు కేటాయించగా సాధించుకున్న స్వరాష్ట్రం లో అందుకు భిన్నంగా కేవలం ఆరుశాతం కంటే తక్కువ నిధు లను ఖర్చు చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర పూరిత చర్యలకు పాల్పడుతుంది. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యకు తగినంత నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోలేకపోతే పేద, మధ్యతరగతి బలహీనవర్గాల ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్ తరాలకు మేలైన శాస్త్ర,సాంకేతిక, ప్రజాస్వామిక, లౌకిక విలువలతో కూడిన ప్రభుత్వ విద్యను సాధించుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం అందరిపై ఉంది.*

కామగోని శ్రావణ్

ఆధునిక ప్రపంచం మొత్తం విద్యారంగంలో శాస్త్రా, సాంకేతికతను అందిపుచ్చుకొని ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో భారత విద్యావ్యవస్థపై మనం సమాలోచన చేయవలసిన సమయమిది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యవస్థపై తీసుకునే అనైతిక చర్యల వలన ప్రభుత్వ విద్యారంగ వ్యవస్థ ప్రమాణాలు రోజురోజుకూ దిగజారుతున్నాయనడంలో సందేహం లేదు. అమృత్ మహోత్సవాల్లతో విద్యకు ఒరిగిందేమీలేదు. 75 సంవత్సరాల మన స్వతంత్ర భారతదేశ అక్షరాస్యత రేటు కేవలం 77శాతం మాత్రమే. ప్రపంచ దేశాల అక్షరాస్యతతో మన భారతదేశ స్థానం 95వ ర్యాంకులో ఉన్నామంటే సంపూర్ణ అక్షరాస్యతను సాధించడంలో మనం ఎంత వెనుకబడి ఉన్నామో అర్థమవుతుంది. గతేడాది కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 75 సంవత్సరాల భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సంవత్సరకాలం పాటు ఆజాదీకా అమృత్ మహోత్సవాలు అలాగే హర్ ఘర్ తిరంగా పేరుతో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కానీ ఈ 75 సంవత్సరాల భారత స్వతంత్ర్యంలో మన విద్యావ్యవస్థలో సాధించిన విజయాలు పురోగతి గూర్చి ఒకసారి మనకు మనం అంతర్మథనం చేసుకోవాలి. విద్యావ్యవస్థ ఏమేర మార్పు చెందింది, ఎంతవరకు శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకుంది అనే విషయంపై లోతుగా చర్చించాలి. 2014 ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ భారత విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తామని మెఖాలే విద్యావిధానానికి బదులుగా నూతన అధ్యయనాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. కానీ అందుకు పూర్తి విరుద్ధంగా యూనివర్సిటీలలో భూతవైద్యం, సంస్కృతం, పురాణాల వంటి కోర్సులను ప్రవేశపెట్టడం, యుజీసీని నిర్వీర్యం చేస్తూ ఆర్‌జెఎన్‌ఎఫ్ ఫెలోషిప్లను రద్దు చేయడం, కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో అధ్యాపక పోస్టులు వేల సంఖ్యలో ఖాళీగా ఉన్నాయి. అవి పార్లమెంట్ సాక్షిగా ప్రభుత్వ గణాంకాలతో చెప్పింది. కానీ ఖాళీలను భర్తీ చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. మరోపక్క పాఠ్యాంశాలలో భారత స్వతంత్ర అమరవీరుల చరిత్రను తొలగించడం, స్వాతంత్ర పోరాటంతో సంబంధం లేని వార్లను స్వాతంత్ర్య పోరాట యోధులుగా కీర్తిస్తూ పాఠ్యాంశాలలో చేర్చడం జరుగుతుంది. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో ఒక నూతన విద్యావిధానాన్ని రూపొందించి దీనిపై ఎలాంటి చర్చకు తావులేకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో ఏకపక్షంగా వ్యవహరించి ఆమోదించుకుంది. ఈ నూతన జాతీయ విద్యావిధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆయా రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కనీసం ఎన్‌ఈపిపై సరైన మార్గదర్శకాలు విడుదల చేయకుండా నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలుపరచాలని



కేంద్రం ముక్తకంఠంతో నొక్కి చెప్పడంపై ఆయా రాష్ట్రాలు నూతన జాతీయ విద్యావిధానాన్ని అమలుపరచడంలో తర్జనభర్జన పడుతున్నాయి. కర్ణాటక షోషల్ స్టడీస్‌లో భగత్‌సింగ్‌కు సంబంధించిన పాఠ్యాంశాలను తీసివేయడం, సిబిఎస్‌ఈ పదవ తరగతి పాఠ్య ప్రణాళికలో డార్విన్ జీవ పరిణామం సిద్ధాంతాన్ని తొలగించడం భవిష్యత్తులో ఇంకా ఎలాంటి చర్యలకు పాల్పడుతారోనని మేధావులు విద్యావేత్తలు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల విద్యావ్యవస్థ నుండే విద్యార్థులు మెదళ్లలో మతతత్వపు విషబీజాలు ఎక్కించే ప్రయత్నాలు చాపకింద నీరులా ముమ్మరంగా జరుగుతున్నాయి. 65 సంవత్సరాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కల నెరవేరి స్వరాష్ట్రంలో మా బతుకులు బాగుపడతాయని అనుకున్న ప్రజల ఆకాంక్ష కలగానే మిగిలిపోయింది. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి తెరాస అధినేత ప్రస్తుత సిఎం కెసిఆర్ తెలంగాణ వస్తే కార్పొరేట్ విద్యావ్యవస్థను మూసివేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కేజి నుండి పిజి ఉచిత నిర్బంధ విద్యను అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కెసిఆర్ దాదాపు 17 వేలపై చిలుకు ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు ఇవ్వకుండా వాటిని నిర్వీర్యం చేస్తూ మరోపక్క ప్రైవేట్ యూనివర్సిటీలకు ఎర్రతివాచీలను పరుస్తున్నారు. రాష్ట్రంలోని యూనవర్సిటీలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా వాటికి సరైన నిధులు కేటాయించకపోవడం వలన విద్యావ్యవస్థ, విద్యాప్రమాణాలు రోజురోజుకు దిగజారిపోతున్నాయి. రాష్ట్రంలో ప్రభుత్వ విద్య సమస్యల పుట్టగాఉన్నా మరోపక్క ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల్లో ఆకాశాన్ని తాకే ఫీజులు ఉండడంతో పేద, మధ్య బలహీనవర్గాలు చదువుకు దూరం అయ్యే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో సగానికిపైగా రెసిడెన్షియల్ పాఠశాలలు అరకొర వసతులతో కూడిన అద్దెభవనాలలో నడుస్తున్నాయి. వాటికి పూర్తిస్థాయి భవనాలు ఎప్పటికీ అందుబాటులోకి వస్తాయో కూడా తెలియని పరిస్థితి ప్రస్తుతం ఉంది. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి జిడిపిలో ఆరుశాతం నిధులు కేటాయించాల్సి ఉన్నా కేవలం 0.38 శాతం నిధులనే కేటాయించి కేంద్రప్రభుత్వం చేతులు దులిపేసుకుంది. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్రాలు తమబడ్జెట్లో 30శాతం నిధులు విద్యకు ఖర్చు చేయాల్సి ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 12శాతం నిధులు విద్యకు కేటాయించగా సాధించుకున్న స్వరాష్ట్రంలో అందుకు భిన్నంగా కేవలం ఆరుశాతం కంటే తక్కువ నిధులను ఖర్చు చేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని నాశనం చేసే కుట్రపూరిత చర్యలకు పాల్పడుతుంది. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యకు తగినంత నిధులు కేటాయించకపోతే ప్రభుత్వ విద్యావ్యవస్థను కాపాడుకోలేకపోతే పేద, మధ్యతరగతి బలహీనవర్గాల ప్రజలు విద్యకు దూరమయ్యే అవకాశాలు లేకపోలేదు. భవిష్యత్ తరాలకు మేలైన శాస్త్ర,సాంకేతిక, ప్రజాస్వామిక, లౌకిక విలువలతో కూడిన ప్రభుత్వ విద్యను సాధించుకునే విధంగా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రస్తుతం అందరిపై ఉంది. ●

# జిన్‌పింగ్ నోట శాంతి వచనాలు!

కనుమ ఎల్లారెడ్డి

నవ్వు కుందురంటే ఇదే. రష్యా ఉక్రెయిన్ యుద్ధ పరిష్కారానికి చైనా ముందుకు రావడం ఆహ్వానించదగ్గదే. అయితే హఠాత్తుగా శాంతియుత ధోరణిలో జిన్‌పింగ్ మాట్లాడడం సమంజసంగా లేదు. శాంతి చర్చలు జరగాలని, ఇరు పక్షాలకు అంగీకారమయ్యే విధానాలతోనే ఇది ముగింపు దశకు చేరుకోగలదని భారత్ ఎప్పుడో ఉటంకించింది. తగుదునమ్మా అంటూ చైనా ఇప్పుడు శాంతి అనే మాట పలకడం నివ్వెరపరుస్తోంది. ఒకపక్క భారత్ సరిహద్దులో, మరోపక్క అరుణాచల్‌ప్రదేశ్‌లో సమస్యలు సృష్టించి అక్కడ గ్రామాలకు పేర్లు మారుస్తూ పలు సమస్యలు సృష్టించింది. దీనికి భారత్ ధీటుగా స్పందించే సరికి వెనక్కు తగ్గింది. ఇప్పుడేమో మేము ఎప్పుడూ శాంతిపక్షమే అని అనడం దేనికి సంకేతమో తెలియడం లేదు. శాంతి చర్చలకు చైనా కట్టుబడి ఉంటుందని చెప్పడం నమ్మశక్యంగా లేదు. నీకు అంత చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం జరుగుతున్న యుద్ధాన్ని నిలుపుదల చేసి చైనా ఎప్పుడూ యుద్ధానికి వ్యతిరేకం అనే మాట నిలుపుకోవాలి. విశ్వంలోని పలు దేశాలు రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలని గగ్గోలు పెడుతున్నాయి. భారత్ ప్రప్రథమంలోనే ఇది యుద్ధాల యుగం కాదని శాంతితో మనం ముందుకుపోవాలని భారత్ ప్రధాని నరేంద్రమోడీ చెప్పడం గమనించదగ్గ విషయం. ఇటీవలే జిన్‌పింగ్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో టెలిఫోన్‌లో సంభాషిస్తూ సంక్షోభానికి రాజకీయ పరిష్కారం చూపాలని అణు వస్త్రాలపై అందరూ సమన్వయం పాటించాలని కోరారు. చైనాతో ఉక్రెయిన్‌కు సంబంధాలు నెలకొన్న పరిణామాలపై ఇరువురు తమతమ అభిప్రాయాలు పంచుకున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మానవాళిని భయపెడుతోందని దాని నివారణకు చైనా తన ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధిని ఉక్రెయిన్ ఇతర దేశాలలో పర్యటించడానికి పంపుతున్నట్లు చెప్పారు. రెండు దేశాల మధ్య నుంచి సహకారం, సంబంధాలు, దౌత్య విధానాలు కొనసాగుతున్నాయన్నారు. 31ఏళ్ల ద్వైపాక్షిక సంబంధాలు, భాగస్వామ్యం అనేది అభివృద్ధికి నిదర్శమని మామధ్య సంబంధాలు ఎప్పుడూ నిరాశజనకంగా లేవు. రెండు దేశాలు పరస్పర సహకారానికి




కృషి చేస్తాయని జెలెన్‌స్కీ చేసిన వ్యాఖ్యలను జిన్‌పింగ్ ప్రశంసించారు. సార్వభౌమాధికారం అనేది ఒక దేశపు హక్కు. ప్రాదేశిక సమగ్రత, ఒకరి అంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం కూడాతప్పు. అటువంటిది ఇక జరగదని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. మేము ఉక్రెయిన్‌తో సంబంధాలు మెరుగుపరుచుకుంటామని చైనా చెప్పడం గమనార్హం. అయితే చైనాను ఇప్పుడు నమ్మేస్థితిలో ఉక్రెయిన్ లేదు. ఒకపక్క రష్యాతో స్నేహం నెరుపుతూనే ప్రత్యర్థి దేశం సార్వభౌమాధికారం, సమగ్రత అనే అంశాలు తెరపైకి తెచ్చి శాంతిపక్షమే మనం ఉండాలి అని చెప్పడం ఉక్రెయిన్ పట్ల అయినా ఎటువంటి ఆలోచన కలిగి ఉందో అర్థం అవుతోంది. ఈ వ్యాఖ్యలన్నీ రష్యాకు ఎప్పుడో తెలుసు. ఐక్యరాజ్యసమితిలో భద్రతామండలిలో ఇద్దరు దేశాలు శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నందువల్ల రష్యా కూడా శాంతి మార్గమే అని ఎప్పుడో చెప్పింది. కాని ఉక్రెయిన్ మాత్రం నాటోలో చేరడం పెద్ద తప్పు అని చాలా రోజులకు ఉక్రెయిన్ తెలుసుకోగలిగింది. ఈ విషయం ముందుగానే చైనా,ఉక్రెయిన్‌కు చెప్పిఉంటే బాగుండేది. నాటోలో చేరకు, అది నీ భవిష్యత్తుకు దెబ్బ అని ఎందుకు చెప్పలేకపోయింది? ఇప్పుడేమో చర్చలు, సంప్రదింపులతోనే ఉక్రెయిన్ సంక్షోభానికి పరిష్కారమని శాంతివచనాలు పలకడం ఆశ్చర్యమనిపిస్తోంది. ఉక్రెయిన్, చైనాకు సంబంధాలు ఉన్నా అవి అంతా లోలోపలే. వాస్తవానికి చైనా,రష్యాపక్షమే. అమెరికాను ఎదుర్కోవాలంటే రష్యాతో జతకట్టాలి అనే మిషతోనే చైనా, రష్యాను దగ్గరకు చేర్చుకుంటుంది. గతంలో రెండు దేశాల మధ్య సంబంధాలు అంతగా లేవు. అగ్రదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేశాలన్నీ చైనాకు మిత్రపక్షమే. వాస్తవంగా విశ్వంలో ఎన్నో సంఘటనలు జరుగుతున్నాయి. సూడాన్‌లో తిరుగుబాటు, ఆఫ్రికాలోని కొన్ని దేశాలలో ఆకలి, కరవు మొదలైన సమస్యలున్నాయి. వీటి నివారణ కోసం చైనా ఎందుకు కృషి చేయలేదు. సూడాన్‌లో చైనీయులు కూడా ఉన్నట్లు భోగట్ట. భారత్ అడుగుముందుకు వేసి ఆపరేషన్ కావేరి పేరుతో సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులను రక్షిస్తోంది. ఏదిఏమైనా చైనా, ఉక్రెయిన్‌తో శాంతిచర్చలు జరగాలి అనుకోవడం కేవలంభ్రమ. ఇప్పుడు పరిస్థితి మించిపోయింది. తాడో,పేడో అన్నట్లుగా రెండు దేశాలున్నాయి. ఒకవేళ యుద్ధం ఆగాలంటే అమెరికానే చొరవ తీసుకుని ఉక్రెయిన్‌తో ఏమైనా సంభాషిస్తే కాస్త ఫలితం ఉంటుంది. కాని అగ్రరాజ్యం ఆ పనిచేస్తుందా అనేది ఎవరికీ అంతుబట్టని విషయం. ●

# శ్రామిక శక్తి దోపిడీని నియంత్రించాలి

కోట దామోదర్

దేశ శ్రేయస్సు కోసం ఎండనకా, వాననకా, కాలాలకు అతీతంగా అహర్నిశలు శ్రమిస్తున్న శ్రామికులు ఈ దేశ ప్రగతికి మూలాలు. శ్రామిక శక్తిని మించిన ఆస్తి లేదు. కార్మికుల స్వేదం చిందించకపోతే ఏ దేశం ప్రగతిశీల మార్గంలో నడవబోదనడంలో అతిశయోక్తి లేదు. గుండు పిన్ను నుంచి విమానం వరకు ప్రతి వస్తువు తయారీకి శ్రామికుల శ్రమ ఎంతో అవసరం. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరు కార్మికులే. శ్రమనే నమ్మేకుని పనిచేసే ప్రతి ఒక్కరుశ్రామికులే. దేశ భవిష్యత్తు నిర్మాణంలో కార్మికుల శ్రమ వెలకట్టలేనిది. 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా అమెరికా, ఐరోపాలో అనేక పెద్ద పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఈ పరిశ్రమల్లో పనిచేయడానికి అసంఖ్యాక కార్మికులు అవసరం. దీంతో ఉత్పత్తిరంగంలో పెట్టుబడిదారులు, కార్మికులు అనే రెండు వర్గాలు ఏర్పడ్డాయి. పెట్టుబడిదారులు అధిక లాభాల కోసం కార్మికుల శ్రమను విచక్షణారహితంగా దోపిడీ చేయడం ప్రారంభించారు. కార్మికులతో రోజుకు కనీసం 16 గంటల నుంచి 20 గంటల వరకు పనిచేయించేవారు. 1806లో అమెరికాలోని పిలడెల్ఫియా నగరంలో ప్రేరణ పొందిన కార్మికులు మెకానిక్స్ యూనియన్ పేరుతో మొదటి ట్రేడ్ యూనియన్ స్థాపించారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని ట్రేడ్ యూనియన్లను గుర్తించాలని కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, తగినంత విశ్రాంతి నివ్వాలని కోరుతూ కార్మిక వర్గం విప్లవశంఖం పూరించింది. ఆ పోరాట జ్వాలలు అన్ని దేశాల ప్రాంతాలకు వ్యాపించాయి. 1886 మే1న అమెరికాలో చికాగోలో 8 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ 18గంటల పని వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించారు. ఆ ఉద్యమంలో ఎందరో కార్మికులు మరణించి తమ హక్కులు సాధించుకున్నారు. దేశ ప్రగతిని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా దేశ ప్రజలకు అవసరమైన ప్రతి వస్తువును ఉత్పత్తి చేస్తూ వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. నేటికీ శ్రామికశక్తి అసంఘటిత రంగంలోనే ఉండడం మరింత బాధాకరం. కార్మికుల చట్టాల్లో ఎన్నోమార్పులు వస్తున్నా వారి వేతనాలు, జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రావడం లేదు. చట్టాలు అమలవుతున్నా, ఆచరణలో మాత్రం వెనుకడుగు వేస్తున్నాయి. తత్ఫలితంగా కార్మికుల శ్రమకి తగ్గవేతనం ఇవ్వకుండా, పనిలో రక్షణలు లేకుండా, సమ్మె హక్కులు లేకుండా కనీసం వారు ఆరోగ్యంగా ఉండటానికి కనీసం భద్రత కల్పించకుండా వారిచేత వెట్టిచాకిరి చేయించుకున్నారు. బ్రిటిష్ పాలనలోని అమానవీయ కార్మిక విధానాలను, బానిస చట్టాలను స్వాతంత్ర్యానంతరం అనేక మంది కార్మికులు పోరాడి కార్మిక సంక్షేమమే ధ్యేయంగా 44 కార్మిక చట్టాలను రూపొందించుకున్నారు. ఈ 44 కార్మిక చట్టాల వల్ల కొంతమేరకు కార్మికులకు లాభం చేకూరిందన్న విషయం మనందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం మాత్రం 44 చట్టాలు రద్దు చేస్తూ కొత్తగా నాలుగులేబర్ కోడ్‌లు రూపొందించింది. ఈనాలుగు చట్టాల వల్ల కార్మికులు తమ హక్కులను కోల్పోయే అవకాశముందని, జీతాలలో వ్యత్యాసముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను దెబ్బతీస్తుందని కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి కేంద్రం ఒకప్పుడున్న 14 రోజుల గడువును 60 రోజులకు పొడిగించింది. సమ్మెకు




వ్యతిరేకంగా న్యాయస్థానానికి వెళ్లేందుకు యజమానులకు అవకాశం కల్పించారు. దీంతో న్యాయస్థానంలో కేసు ఉన్నంత వరకు కార్మికులు సమ్మెకు దిగలేని పరిస్థితి ఏర్పడుతుంది. అంతేకాకుండా ఇంతకుముందు 10మంది కంటే ఎక్కువమంది ఉద్యోగులు పనిచేస్తున్న సంస్థలను పరిశ్రమలుగా పరిగణించేవారు. ఇప్పుడు ఆసంఖ్యను 20కి పెంచగా చిన్నపరిశ్రమల కార్మికులు చట్టబద్ధమైన ఆరోగ్యం,భద్రత, సంక్షేమ పథకాల నుండి మినహాయించబడే ప్రమాదం ఉంది. పాతచట్టం ప్రకారం యాజమాన్యం యూనియన్లను గుర్తించే నిబంధన లేదు. ఏ యూనియన్‌అయినా కార్మికుల డిమాండ్లపై యాజమాన్యంతో చర్చలు జరిపే అవకాశం ఉండేది. కొత్త నిబంధనల ప్రకారం పరిశ్రమల్లో 51 శాతం లేదా అంతకంటే ఎక్కువమంది కార్మికులు ఉన్నట్లయితేనే యూనియన్‌గా పరిగణించబడుతుంది. వేతనాల కోడ్ నిబంధనల ప్రకారం ఉద్యోగుల వేతన విధానంలో పలు మార్పులు సంతరించుకున్నాయి. తత్ఫలితంగా కార్మికుడి టేక్‌హోమ్ పే తగ్గుతుందనికార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల కోడ్ చట్టంప్రకారం ఉద్యోగి ప్రాథమిక జీతంకంపెనీ ఖర్చులో 50శాతం కంటే తక్కువ ఉండ కూడదు. ప్రస్తుతం చాలా కంపెనీలు బేసిక్ వేతనాన్ని తగ్గించి పై నుంచి ఎక్కువ అలవెన్సులు ఇస్తూ కంపెనీపై భారాన్ని తగ్గించు కుంటున్నాయి. దీంతో ఉద్యోగికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది. బేసిక్ వేతనం తగ్గడంవల్ల కార్మికుడి రిటైర్మెంట్ తరువాత జీవన ఉపాధికి చెల్లించబడే గ్రాట్యుటీ, పిఎఫ్, పెన్షన్‌లు భారీగాతగ్గే అవకాశముంది. ఈ వేతనాల కోడ్ వల్ల కార్మికుడికి తీవ్ర నష్టమే తప్ప లాభం లేదు. ఎందరో త్యాగాల ఫలితంగా కొట్లాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి స్వస్తి చెప్తూ యాజమాన్యం కోరితే 10 నుంచి 12 గంటల పాటు పనిచేయాలని, అందుకు ఎలాంటి ఓటీ (ఓవర్ టైమ్) వేతనాలను చెల్లించాల్సిన అవసరం లేదని చట్టం పేర్కొన్నది. ప్రైవేట్ రంగంలో 40ఏళ్లు పనిచేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛను 2500లోపే. అది కూడా ముప్పైవేల జీతంతో పదవీ విరమణ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చే పింఛను. ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసర నిత్యావసర వస్తువుల రేట్లు పెరగడం వల్ల మనిషి జీవన వ్యయం పెరిగింది. పెన్షన్ మాత్రం పెరగడం లేదు. 2500తో రిటైర్డ్ కార్మికులు ఏవిధంగా జీవనం కొనసాగించాలి. దేశంలోని ప్రజాప్రతినిధులు వారిజీతాలు, పెన్షన్స్ పెంచుకుంటున్నారు తప్ప కార్మికులకు ఎలాంటిన్యాయం చేయలేకపోతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ప్రైవేట్ రంగంలోని కార్మికులకు సరైన పింఛను, కనీస వేతన పథకాన్నిఅమల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కరోనా మహమ్మారి ప్రభావం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, మానవాళిని విపత్తులోకి నెట్టింది. కరోనా కారణంగా ఇప్పటికీ కోలుకొని పరిశ్రమలున్నాయనే చెప్పొచ్చు. కరోనా ప్రభావం వల్ల నష్టాలలో ఉన్నపరిశ్రమలు కార్మికులకు యేటా జీతాలు పెంచలేమని కొన్ని పరిశ్రమలు వెల్లడించాయి. అయితే కొన్ని లాభదాయక పరిశ్రమలు కూడా కరోనా ప్రభావం సాకుతో జీతాలు పెంచలేమని చెబుతూ కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. కరోనా ప్రభావంతో పరిశ్రమలు కాకుండా కార్మికులు ఎక్కువగా నష్టపోయారన్నది నమ్మలేని నిజం. పారిశ్రామిక రంగాల్లో పనిచేసే కార్మికులకు ఆరోగ్య సమస్యలతోపాటు ఆర్థిక సమస్యలు ఎక్కువగా ఉంటాయి. తమకు వచ్చే జీతం తక్కువగా ఉండడంతో పిల్లలను చదివించేందుకు కుటుంబ పోషణకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అనుకోకుండా అనారోగ్య సమస్యలు ఎదురైతే కుటుంబ సభ్యులకు ఈఎస్ఐ దిక్కు. వేరే మార్గం లేదు. ఉద్యోగం ఉన్నంతకాలం ఇఎస్ఐపైనే ఆధారపడుతున్నారు. ఇక రిటైర్మెంట్ తర్వాత కార్మికుడి పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించలేం. గ్రాట్యూటీ, పిఎఫ్, పెన్షన్ అన్నీ తక్కువ. కార్మికుడు ఎలా బతకగలడు. కావున ప్రభుత్వం కార్మికుల గురించి ఆలోచించి పదవీ విరమణ తర్వాత కూడా కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది. ●

# కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ కర్ణాటక జెడిఎస్

## కుమారస్వామి నియోజకవర్గంలో ప్రధాని మోడీ ర్యాలీ



**చెన్నపట్టణ(కర్ణాటక), ఏప్రిల్ 30:** కర్ణాటకలో జెడిఎస్ కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ లాంటిదని, ఈ ప్రాంతీయ పార్టీలు ఒక్కకుటుంబానికి మాత్రమే పరిమితం అవుతాయని విమర్శలతో ధ్వజమెత్తారు. మే 10వ తేదీ జరిగే ఎన్నికలకు గాను ప్రధానిమోడీ విస్తృత ప్రచారం నిర్వహిస్తూ పలు చోట్ల ఎన్నికల ర్యాలీల్లో ఓటర్లను ఆకట్టుకునే విధంగా ప్రసంగాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే జెడిఎస్ అధినేత కుమారస్వామి స్వస్థలం చెన్నపట్టణలో జరిగిన ర్యాలీలో మాట్లాడుతూ కర్ణాటకలోని జెడిఎస్ కాంగ్రెస్ పార్టీకి బిటీమ్ అని ఆయన ఆరోపించారు. బిజెపి అభ్యర్థి సిపి యోగేశ్వరకు మద్దతుగా ప్రచారం చేసిన ప్రధాని జెడిఎస్‌పై విరుచుకుపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డి కుమారస్వామి ఈ నియోజకవర్గంలో గట్టిపోటీ ఇస్తుండటంతో జెడిఎస్ లక్ష్యంగా విమర్శలు వెల్లువెత్తించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ జెడిఎస్‌ను బిజెపి బిటీమ్ అని పేర్కొన్నారు. ఈ సారి ఏకంగా ప్రధాని మోడీ జెడిఎస్‌ను కాంగ్రెస్ బిటీమ్‌గా అభివర్ణించడం చూస్తుంటే రాజకీయాలు ఎలా మారుతున్నాయో అవగతం అవోతంది. పాత మైసూరుప్రాంతంలో జెడిఎస్‌కు మంచి పట్టు ఉండటంతో సాధ్యమైనన్ని స్థానాలను బిజెపి గెలుచుకునేందుకు మోడీ ఈప్రాంతంపై ఫోకస్ పెంచారు. కాంగ్రెస్, జెడిఎస్ పార్టీలకు కర్ణాటక ఎటిఎంలా మారిందని, బిజెపికి దేశ అభివృద్ధికి గ్రోత్ ఇంజన్ వంటిది కర్ణాటక అని మోడీ అన్నారు. జెడిఎస్ ఇప్పటికే 15నుంచి 20 స్థానాలు గెలిచి కింగ్‌మేకర్‌గా మారతామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ఒక్క కుటుంబం స్వార్థరాజకీయాలు రాష్ట్రప్రజలను సమస్యల పాలు చేస్తున్నాయని మోడీ విమర్శించారు. జెడిఎస్‌కు వేసే ప్రతి ఓటు కాంగ్రెస్‌కే వెళతుందని, కర్ణాటకలో సుదీర్ఘకాలం అస్థిర ప్రభుత్వాల తీరుతెన్నులను మనం ఎన్నో చూసామని ఈపార్టీలన్నీ రాష్ట్రాని లూటీచేసేందుకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీ పథకాలు ఒక అబద్ధాల పుస్తకం వంటిదని ఇతర రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుచేయలేకపోయిందని, ఇటీవలే గెలిచిన హిమాచల్‌ప్రదేశ్‌లోకూడా ఇదేపరిస్థితిలో ఉందని ఆయన ఎద్దేవాచేసారు. గ్రామీణ మహిళలు ఇప్పటికీ నెలకు 2500 పింఛన్‌కోసం ఎదురుచూస్తున్నారని, గ్యారంటీలు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ వారంటీ పూర్తయిందని, ఆపార్టీకి ఇక కాలం చెల్లిందని పేర్కొన్నారు. పిఎం కిసాన్‌నిధి, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యస్కీం వంటివి గ్రామీణ నిరుపేద లకు ఎంతో మేలుచేసాయన్నారు. ఈ ప్రాంతంలోని పట్టురైతులకు పదివేల రూపాయల ఆర్థికసాయం అందిస్తామని, బొమ్మలను ఎగుమతిచేయడంతోపాటు సిల్క్ దిగుమతులను తగ్గిస్తామని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ చెన్నపట్టణ బొమ్మల ఎగుమతులను ధ్వంసంచేసిందని, దిగుమతులనుప్రోత్సహించి నష్టం కలిగించిందని ఆరోపించారు. ఇపుడు వారంతా బొమ్మలను ఎగుమతులు చేయగలుగుతున్నారని, 70శాతం మేర ఎగుమతులు జరుగుతుంటే మిగిలిన మొత్తం దిగుమతులవుతున్నాయన్నారు. విపక్ష పార్టీలు తనను విషసర్పం అని చేసిన వ్యాఖ్యలపై మాట్లాడుతూ అవును తానునిజంగా సర్పాన్నేనని, శివుని మెడలో ఉన్న సర్పం లాంటి వాడినని, అయితే తనకు ప్రజలంతా మహాశివులు వంటి వారని పేర్కొన్నారు.

## అవివాహిత మహిళలకు పిల్లల్ని కనే వెసులుబాటు దేశవ్యాప్తంగా అమలు చేసే యోచనలో చైనా



**బీజింగ్, ఏప్రిల్ 30:** ఇప్పటివరకూ ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా పేరుగాంచిన చైనా..ఇటీవలే భారత్ ఆ స్థానానికి ఎగబాకడంతో రెండో స్థానంలోకి నెట్టబడింది. జనాభాను తగ్గించుకునేందుకు గతంలో ఒక జంటకు ఒక్కరిని కనేందుకే అనుమతి ఇచ్చిన చైనా ఇటీవల దానిని సడలించి తిరిగి జనాభాను పెం చుకునేందుకు సిద్ధమైంది. అయినా, అక్కడి యువత త్వరగా పెళ్లిళ్ల చేసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. దాంతో, జనాభా క్రమక్రమంగా క్షీణిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఇటీవల మరో ప్రణాళికకు సిద్ధమవుతోంది. పెళ్లికాకున్నా లేదా ఒంటరి మహిళలైనా సరే పిల్లల్ని కనేందుకు అనుమతించాలని యోచిస్తోంది. అందులో భాగంగా ఇటీవల భర్త నుంచి విడాకులు పొంది ఒంటరిగా ఉంటున్న ఓ మహిళకు ఐవిఎఫ్ పద్ధతిలో పిల్లల్ని కనేందుకు అనుమతిచ్చింది. సిచువాన్ ప్రావిన్స్ రాజధాని చెంగ్డూకు చెందిన చెన్ లువోజిన్(33) అనే మహిళకు ఆ అవకాశం కల్పించింది. ఆమె ఇప్పుడు 10 వారాల గర్భవతి. తనకు కల్పించిన అవకాశాన్ని విధానపరంగా అమలులోకి తెస్తే..ఐవిఎఫ్ పద్ధతిన పిల్లల్ని కనేందుకు ఎంతోమంది మహిళలు సిద్ధంగా ఉన్నారని ఆమె తెలిపారు. చైనాలోని కమ్యూనిస్ట్ ప్రభుత్వం విధానపరంగా నిర్ణయం తీసుకొని దేశవ్యాప్తంగా అమలు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒంటరి మహిళలు పిల్లల్ని కనేందుకు చట్టపరంగా అనుమతి ఇస్తే..వివాహిత మహిళలకు కల్పించే పలు సబ్సిడీలను వారికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. వివాహిత మహిళా ఉద్యోగులకు ఇస్తున్న ప్రసూతి సెలవులుసహా ఇంకా ఇతర సబ్సిడీలను పిల్లల్ని కనే ఒంటరి మహిళలకు కూడా కల్పించాల్సి ఉంటుంది.



## షిర్డీ బంద్‌పై వెనక్కి తగ్గిన స్థానికులు

### పూజలు సహా అన్నీ యధాతథం

**షిర్డీ, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన షిర్డీలో మే 1నుంచి బంద్ నిర్వహించాలన్న నిర్ణయాన్ని స్థానికులు వెనక్కి తీసుకున్నారు. ఆ రాష్ట్ర రెవెన్యూమంత్రి రాధాకృష్ణ విఖేపాటిల్ హామీతో గ్రామస్థులు బంద్ ఆలోచనను విరమించుకున్నారు. స్థానికుల ఆకాంక్షల అనుగుణంగా ప్రభుత్వం తరఫున ఈ విషయంలో హైకోర్టులో అఫిడవిట్ సమర్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. షిర్డీలోని సాయిబాబా ఆలయంలో కేంద్ర బలగాలు సిఐఎస్ఎఫ్‌తో భద్రత కల్పించే ప్రతిపాదనను స్థానికులు వ్యతిరేకిస్తున్నారు. అందుకు నిరసనగా స్థానికులు మే 1 నుంచి నిరవధిక బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. తాజాగా మంత్రి హామీతో ఆ ఆలోచన విరమించుకున్నారు. ఆలయంలో పూజా కార్యక్రమాలు యథాతథంగా జరుగుతాయని, భక్తులు సాయినాథున్ని దర్శించవచ్చునని అధికారులు ఇప్పటికే ప్రకటించారు. ఉగ్రవాదుల నుంచి ఆలయానికి ముప్పు పొంచి ఉన్నదన్న నిఘావర్గాల సూచనమేరకు భద్రతను రెట్టింపు చేశారు. ప్రస్తుతం ఆలయ ప్రాంత భద్రతను మహారాష్ట్ర పోలీసులు చూస్తున్నారు. ఆలయ ప్రవేశద్వారం వద్ద మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు ఇప్పటికే అమలవుతున్నాయి. భద్రత అవసరమనుకుంటే రాష్ట్ర పోలీసుల సంఖ్యనే మరింత పెంచడానికి తమకు అభ్యంతరం లేదని స్థానికులు చెబుతున్నారు.

## రెండంతస్తులభవనం కూలి నలుగురు మృతి,15 మందికి తీవ్ర గాయాలు



**థాణె, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలోని థాణె సమీపంలోని భివాండి పట్టణంలో రెండంతస్తులభవనం కూలి నలుగురు చనిపోయారు. థాణెజిల్లాలోని బివాండిలో జరిగిన ఈఘోర ప్రమాదంలో సుమారు 15మందికిపైగా ఇప్పటికీ శిథిలాల కింద చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. థాణే మున్సిపాలిటీకి చెందిన ఆర్డిఎంసెల్ చీఫ్ అవినాశ్ సావంత్‌మాట్లాడుతూ 12 మంది తీవ్రంగా గాయపడ్డారని, పేకమేడలా ఈ కట్టడం ఒక్కసారిగా కూలిపోయిందని, శనివారం మధ్యాహ్నం 1.45 గంటలకు ఈసంఘటన జరిగిందని ఆయన తెలిపారు. వర్ధమాన్ ప్రాంతంలోని వర్ధమాన్ కాంపౌండ్‌లో ఉన్న ఈభవనం ఒక్కసారిగా కూలిపోవడానికి గల కారణాలను దర్యాప్తుచేయాలనికోరారు. భవనం కిందిభాగంలోను, మొదటి అంతస్తులోను గోదాములున్నాయని, మరో రెండు అంతస్తుల్లో నాలుగు కుటుంబాలు ఎగువ అంతస్తులో ఉన్నాయని అన్నారు. కొందరు వర్కర్లు కూడా దిగువ అంతస్తులో ఉన్నట్లు తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలుకూడా రంగంలోకి దిగి శిథిలాలకింద చిక్కుకున్నవారిని వెలికి తీస్తున్నట్లు సావంత్ తెలిపారు. అదివారం నాటికి ఒక మృతదేహం వెలికితీసారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించామని చెప్పారు. ఒక కంటైనర్‌తోపాటు రెండు టెంపోలు కూడా లోడింగ్ అన్‌లోడింగ్‌కోసం గోదాముకు వచ్చాయని ఇవికూడా కూలినభవనం కిందే నలిగిపోయినట్లు తెలిపారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మాట్లాడుతూ దురదృష్టకర సంఘటన అన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతానికి ఆయన స్వయంగా వెళ్లి తీవ్రంగా గాయపడిన బాధితులను పరామర్శించారు. పది ఫైర్ ఇంజన్లు, ట్రక్కులు, శిథిలాలు తరలించే యంత్రాలను ఆప్రాంతానికి హుటాహుటిన పంపించి రక్షణ చర్యలుచేపట్టినట్లు తెలిపారు. ఐపిసి లోని నిర్దేశిత సెక్షన్లకింద కేసునమోదుచేసినట్లు భవన యజమానిపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే భవన యజమాని ఇంద్రపాల్ పాటిల్‌ను మాత్రం ఇప్పటి వరకూ అరెస్టు చేయలేదని ప్రశ్నించలేదని చెప్పారు. కాగా మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు చొప్పున పరిహారం అంద చేస్తున్నట్లు సిఎం షిండే తెలిపారు.

## మహారాష్ట్రను వణికిస్తున్న 'కొడవలి గ్యాంగ్'

### 4 నెలల్లో 100 హింసాత్మక ఘటనలు



**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్ర ప్రజలిపుడు కొడవలి గ్యాంగ్ పేరు చెబితే వణికిపోతున్నారు. పుణె పరిసర ప్రాంతాల్లో ఈ ముఠా గత నాలుగు నెలల్లో 100 దాడుల వరకూ చేసింది. తాజాగా శుక్ర, శని వారం అర్ధరాత్రి 1.15 సమయంలో పింప్రీ, చించ్‌వాడ్ నగరంలోని ఓ24 గంటల మందుల దుకాణంలోకి ప్రవేశించిన ఈ ముఠా అందులోని సిబ్బందిపై కొడవళ్ల కత్తులతో దాడి చేసింది. అనంతరం దుకాణంలో విధ్వంసం సృష్టించింది. వీరి దాడిలో సిబ్బందిలోని ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ముఠాలో ఆరుగురు సభ్యులున్నట్లు బాధితులు తెలిపారు. వారంతా ముఖాలకు ముసుగులు ధరించారని బాధితులు పేర్కొన్నారు. తాజాదాడిలో ఈ ముఠా రూ.4000మేర బాధితుల నుంచి లాక్కున్నట్లు చెబుతున్నారు. ఈ దాడికి సంబంధించిన వీడియో ఫుటేజ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనకు ముందు కామ్‌గార్‌నగర్ ప్రాంతంలో ఈ ముఠా పలు వాహనాలను ధ్వంసం చేసిందని పోలీసులు తెలిపారు. తాజా ఘటనకు సంబంధించి పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠా కొయ్‌తా(కొడవలి)తో దాడులు చేస్తుండటంతో కొయ్‌తా గ్యాంగ్‌గా మరాఠీలు పిలుస్తున్నారు. ఈ ముఠాపట్ల గతంలోనే ఆ రాష్ట్ర ప్రజల నుంచి ఆందో ళన వ్యక్తమైంది. ఈ యేడాది జనవరిలో కొడవలి ముఠాపై మహారాష్ట్ర అసెంబ్లీలో చర్చకూడా జరిగింది. ఈ ముఠాపై కఠినచర్యలు తీసుకుంటామని ఆ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హామీ ఇచ్చారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5865, మృతులు 16

### దేశంలో మొత్తం బాధితులు 4,49,45,389

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5865 కేసులు నమోదయ్యాయి. మృతి 16మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,45,389కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది. మొత్తంబాధితుల్లో ఇప్పటి 4,43,64,841మంది కోలుకోగా 49,015మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,533చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,65,466కి చేరగా, 80,12,873మంది వరకు కోలుకున్నారు. 1,48,514మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,93,429కి చేరింది. అందులో 68,09,803 మంది కోలుకున్నారు. 71,815మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,86,300కి చేరింది. అందులో 40,44,545 మంది కోలుకున్నారు. 40,348మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,08,321కి చేరింది. అందులో 35,67,325మంది కోలుకున్నారు. 38,068 మంది మరణించారు.

# రెజ్లర్ల ఆందోళనకు రాబర్ట్ వాద్రామద్దతు

### వారి హక్కులు సాధించేంతవరకూ మా మద్దతు: భీమ్ ఆర్మీచీఫ్ చంద్రశేఖర్ ఆజాద్






**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** భారత రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ లైంగికవేధింపులపై చర్యలు తీసుకోవాలని ఆయన్ను అరెస్టుచేయాలని డిమాండ్‌చేస్తూ నిర్వహిస్తున్న జంతర్ మంతర్ నిరసన ప్రదర్శనల్లోని క్రీడాకారులకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా భర్త రాబర్ట్ వాద్రా, భీమ్ ఆర్మీ ఛైర్మన్ చంద్రశేఖర్ ఆజాద్‌లు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తమ హక్కులకోసం పోరాడే బాధితులకు లక్షలాదిమంది మద్దతుగా వస్తారని, క్రీడాకారులకు న్యాయం జరగాలనే తాము కోరుతు న్నామని ఇదేమీ ప్రాంతాలవారీ ఉద్యమం కాదని, కులాల కుమ్ములాట కాదని, ఒక మతానికి సంబందించినది కాదని, కేవలం న్యాయం కోసం జరుగుతున్న పోరాటం మాత్రమేనని చంద్రశేఖర్ ఆజాద్‌పేర్కొన్నారు. వారి ఆందోళనకు సంపూర్ణ మద్దతిస్తున్నామని, వారికి న్యాయం జరిగేంతవరకూ వెన్నంటి ఉంటామన్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ మేమంతా వారికిఅండగా ఉన్నామని, వారు కోరిన సంపూర్ణ మద్దతు సహాయ సహకా రాలన్నీ వారికి అందచేస్తామని వాద్రా తెలిపారు. ఈనెల 23వ తేదీనుంచి ప్రముఖ రెజ్లర్లు భజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్, రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించిన వినేష్ ఫొగట్ తదితరులు జంతర్‌మంతర్‌వద్ద నిరసన దీక్షను కొనసాగిస్తున్నసంగతి తెలిసిందే. రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆఆయన్ను అరెస్టుచేసేంతవరకూ నిరసన విరమిం చేదిలేదని వారు పట్టు బడుతున్నారు. ఢిల్లీ పోలీసులు 28వ తేదీ రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు వెల్లడించారు. రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసామని, అయితే బాధిత రెజ్లర్లకు న్యాయం జరిగేంత వరకూ తమ పోరాటం ఆగదని అన్నారు. ఆయన్ను పదవినుంచి తొలగించాలని రెజ్లింగ్ సమాఖ్యకు తిరిగి ఎన్నికలు నిర్వహించాలని పట్టుబట్టారు. ఢిల్లీపోలీసులు ఈసందర్భంగా మాట్లాడుతూ నిరసన నిర్వహిస్తున్న ఏడుగురు మహిళా బాధిత రెజ్లర్లకు తాము భద్రతను పెంచామని, వారిలో ఒక మైనర్ యువతి కూడా ఉందని వారి సాక్ష్యాలను కూడా త్వరలోనే నమోదు చేస్తామని వెల్లడించారు.

## నాపై సుప్రీంకు అందించిన నివేదిక కాపీలు ఇవ్వాల్సిందే

### హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కోల్‌కతా జస్టిస్ ఆదేశం



**కోల్‌కత్తా, ఏప్రిల్ 30:** పశ్చిమబెంగాల్‌లో పాఠశాల ఉద్యోగులనియామకాల కుంభకోణానికి సంబంధించిన కేసు విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ జారీచేసిన ఆదేశాలు ఇపుడు న్యాయవ్యవస్థను కుదిపేస్తున్నాయి. తనపై సుప్రీంకోర్టు చీఫ్‌జస్టిస్‌కు సమర్పించిన నివేదిక కాపీతో పాటు తాను స్థానిక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ తర్జుమా కాపీలు రెండింటినీ రాత్రి 12 గంటల్లోపు తనముందు ఉంచాలని జారీచేసిన ఆదేశాలు ప్రకంపనలు సృష్టించాయి. అంతేకాకుండా తాను వీటికోసం తన ఛాంబర్‌లో 12.15 నిమిషాలవరకూ వేచి ఉంటానని స్పష్టంచేసారు. కోల్‌కత్తా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఇచ్చిన అఫిడవిట్‌తోపాటు కోల్‌కత్తా హైకోర్టు తాత్కాలిక చీఫ్‌జస్టిస్‌కు ఆదేశాలిస్తూ స్కూల్ జాబ్స్ కుంభకోణం కేసు విచారణను మరొక బెంచి న్యాయమూర్తికి బదలీచేయాలని జారీచేసిన ఉత్తర్వుల కాపీని కూడా తనకు అందచేయాలని కోరారు. సుప్రీంకోర్టు అంతకుముందు కోల్‌కత్తా హైకోర్టు తాత్కా లిక చీఫ్‌జస్టిస్‌కు ఆదేశాలుఇస్తూ ఈ కేసును మరొక బెంచ్‌కు కేటాయించాలని, జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూను పరిశీలించిన తర్వాత వెంటనే ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలియజేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులముందుంచిన కాపీల ఒరిజినల్ రెండు సెట్లు తనకు అంద చేయాలని కోరారు. టిఎంసి సీనియర్ నాయకుడు అభిషేక్ బెనర్జీ దాఖలుచేసిన పిటిషన్‌ను విచారిస్తున్న సుప్రీం ధర్మాసనం కోల్‌కత్తా హైకోర్టు రిజిస్ట్రార్‌జనరల్, అందచేసిన నివేదికను పరిశీలించామని, అందువల్ల ఈకేసును మరొక బెంచ్‌కు బదలీచేయాలని ఆదేశించారు. సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలతో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలు జారీచేసింది. అంతకుముందు కోల్‌కత్తా న్యాయమూర్తి అభిజిత్ గంగోపాధ్యాయ్ స్థానిక న్యూస్‌ఛానల్లకు ఇంటర్వ్యూ ఇచ్చిన వైనంపై వివరణాత్మక నివేదికను కోరింది. విచారణచేస్తున్న స్కూల్‌జాబ్స్ కుంభకోణం కేసుకు సంబంధించి ఇంటర్వ్యూ ఇచ్చిన వైనం ఇపుడు విమర్శలకు దారితీసింది. దీనికితోడు టిఎంసి నేత అభిషేక్ బెనర్జీ స్వయంగా సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో ఈకేసు విచారణను మరొక బెంచ్‌కు బదలీచేయాలని సుప్రీం ఆదేశించింది. అలాగే తాజాగా కోల్‌కత్తా న్యాయమూర్తి అభిషేక్ జారీచేసిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఉత్తర్వులు కూడా జారీచేయడం కొసమెరుపు. నివేదిక కాపీలు, అఫిడవిట్ కాపీలు అందించాలని సెక్రటరీ జనరల్‌ను ఆదేశిస్తూ న్యాయమూర్తి అభిజిత్ జారీచేసిన ఆదేశాలపై వెంటనే సుప్రీం స్టే మంజూరు చేసింది.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

### *68.71 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు*


### *68.63 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు*

**జెనీవా, ఏప్రిల్ 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఉన్న కేసులకు తోడు కొత్తకేసులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. కరోనా ఉపవేరియంట్ ఒమిక్రాన్ దానినుంచి ఉద్భవించిన మరిన్ని ఉపవేరియంట్లు ఈ ఆందోళనకు కారణం అవుతున్నాయి. ప్రపంచదేశాల్లో ఆదివారం నాటికి 68.71 కోట్లమందికి వైరస్ సోకి వారిఓల 68.63 లక్షలమందిచనిపోయారు. మరో 39,364 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.88 కోట్లకుపైగా ఉనానయి. వారిలో 20.51 లక్షలమందిచనిపోయారు. మరో 6419 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.19 కోట్లకుపైగా ఉంటే మరో 26.03 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియాదేశాల్లో మొత్తం 21.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,627 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.44కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.85 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,147 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,281 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 1.28 కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,789 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాల పరంగాచూస్తే మొత్తం 1.42 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 27,243 మంది చనిపోయారు. రికవరీలు 1.40కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,544 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ఆదేశాలు హెల్త్‌బులిటెన్లు ప్రకటించాయి.

## 'మహా' మార్కెట్ కమిటీ ఎన్నికల్లో చతికిలపడ్డ బిఆర్ఎస్

### సత్తా చాటిన కాంగ్రెస్ కూటమి

**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్‌కు చేదు అనుభవం ఎదురైంది. తెలంగాణ సరిహద్దున ఉన్న నాందేడ్ జిల్లాలోని భోకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను పోటీకి నిలపగా ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయారు. భోకర్ మార్కెట్ కమిటీలోని



18మంది డైరెక్టర్ల కోసం ఎన్నికలు నిర్వహించగా. 13 స్థానాల్లో కాంగ్రెస్, 2 స్థానాల్లో ఎన్‌సిపి, 3స్థానాల్లో బిజెపి మద్దతుదారులు గెలిచారు. 18స్థానాలకు బిఆర్ఎస్ తమ అభ్యర్థులను నిలపగా ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణలో అమలు చేస్తున్న రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేస్తామని బిఆర్ఎస్ ప్రచారం సాగించింది.

మహారాష్ట్రలో మొత్తం 147 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్‌సిపి కూటమి (మహా వికాస్ అఘాడీ) మెజార్టీ కమిటీలను కైవసం చేసుకుంది. మహా వికాస్ కూటమి 81 కమిటీల్ని గెలుచుకోగా, బిజెపి, శివసేన(ఏక్‌నాథ్ షిండే) కూటమి 42 కమిటీల్లో, ఇతరులు 24 కమిటీల్లో మెజార్టీ స్థానాలు గెలుచుకున్నారు.

# రాజీనామాకు సిద్ధమే!

### కాంగ్రెస్‌పార్టీకి కీలుబొమ్మలయిన రెజ్లర్లు: సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:** దీక్షలు నిర్వహిస్తున్న రెజ్లర్లు ఇపుడు ప్రతిపక్షాలకు ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీకి కీలుబొమ్మలుగా మారిపోయారని రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ పేర్కొన్నారు. క్రీడాకారుల నిరసన రాజకీయరంగులోకి వెళ్లిందని, నా రాజీనామా కాదని రాజకీయ లబ్ధికోసమే జరుగుతోందని బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తెలిపారు. సమాజ్‌వాది చీఫ్ అఖిలేష్ యాదవ్ ఈ నిరసనలకు దూరంగా ఉండటం ప్రశంసించదగిన అంశమని ఆయన అన్నారు. వాస్తవా లపైనే ఆయన నిలిచారని భూషణ్ వెల్లడించారు. అధ్యక్షపదవికి రాజీనామాచేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని, రాజీనామా తర్వాత రెజ్లర్లు ఇంటికివెళ్లి హాయిగా నిద్రపోయినా తనకు ఇబ్బందిలేదని సింగ్ సెటైర్లువేసాడు. ఇదికేవలం రాజకీయ కుట్ర అని అన్నారు. ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమేనని బ్రిజ్ భూషణ్ వెల్లడించారు. రాజీనామా పెద్ద విషయం కాదని, వీటిలో ఎవరి హస్తం ఉందో ఈరోజే కనిపించిందన్నారు. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపులు, మహిళా రెజ్లర్లపై వివక్ష చూపుతున్నారన్న ఆరోపణలున్నాయి.

## గుజరాత్ సిఎం సభలో కునుకు: ఉన్నతాధికారిపై సస్పెన్షన్ వేటు



**గాంధీనగర్, ఏప్రిల్ 30:** ముఖ్యమంత్రి పాల్గొన్న కార్యక్రమంలో కునుకు తీసినందుకు ఓ అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. గుజరాత్‌లోని భుజ్‌లో ఇది చోటుచేసుకుంది. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపంవల్ల బాధితులైనవారికి ప్రభుత్వం ఇళ్లు నిర్మించింది. భుజ్‌లో అందుకు సంబంధించిన పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆ సందర్భంగా ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో సిఎం పటేల్ ప్రసంగిస్తుండగా సభాస్థలిలో ముందు వరుసలో కూర్చున్న ఓ అధికారి కునుకు తీస్తున్న దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఆయన్ని భుజ్ మున్సిపాలిటీ చీఫ్ ఆఫీసర్ జిగర్‌పటేల్‌గా గుర్తించారు. ఇది జరిగిన గంటల వ్యవధిలోనే గుజరాత్ పట్టణాభివృద్ధి విభాగం ఆయన్ని విధుల నుంచి సస్పెండ్ చేసింది. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి నందున నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## హెచ్1బి వీసాల లాటరీ రిజిస్ట్రేషన్లలో మోసాలు

### ఒకే వ్యక్తి పేరుతో ఎక్కువ దరఖాస్తులు గుర్తించామన్న అమెరికా వీసాల జారీ సంస్థ

**వాషింగ్టన్, ఏప్రిల్ 30:** హెచ్1బి వీసాదారుల ఎంపిక కోసం ఉపయోగించే కంప్యూటరైజ్డ్ లాటరీ సిస్టమ్‌లో మోసాలు జరుగుతున్నట్లు అమెరికా గుర్తించింది. కొన్ని కంపెనీలు తమ విదేశీ ఉద్యోగులకు వీసాలు దక్కే అవకాశాలను పెంచుకునేందుకు ఈ లాటరీ వ్యవస్థను మోసగిస్తున్నట్లు తేలింది. దాంతో, హెచ్ 1బి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆధునీకరించేందుకు అమెరికా ఫెడరల్ ఏజెన్సీ సిద్ధమైంది. ప్రతియేటా కొన్ని లక్షలమంది ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటుండగా..కంప్యూటరైజ్డ్ లాటరీ ద్వారా ఎంపిక చేసి అర్హులైనవారికి వీసాలు జారీ చేస్తుంటారు. అయితే, ఈ లాటరీ ప్రక్రియలో కొన్ని కంపెనీలు మోసాలకు పాల్పడుతున్నాయని అమెరికా పౌరసత్వ వలస సేవల సంస్థ(యుఎస్‌సిఐఎస్) గుర్తించింది. దీనిపై దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు ఈ సంస్థ ప్రకటించింది.

## ఎన్‌సిపి నాయకునికే మహారాష్ట్ర సిఎం పీఠం

### *పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్*



**ముంబయి, ఏప్రిల్ 30:** మహారాష్ట్రలో ఇక తదుపరి ముఖ్యమంత్రి ఎన్‌సిపి నాయ కుడే అవుతారని ఎన్‌సిపి రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్ పేర్కొన్నారు. మహా రాష్ట్రలోని ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం పడిపోతుందన్న ఊహాగానాల నేపథ్యంలో పాటిల్‌చేసిన వ్యాఖ్యలు ఇపుడు కీలకం అయ్యాయి. తిరుగుబాటుచేసిన 16 మంది ఎమ్మెల్యేల అర్హతపై సుప్రీం ధర్మాసనం నిర్ణయం వెలువడితే సీఎం ఏక్‌నాథ్‌షిండే భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతున్నదన్న వార్తలు వస్తున్నాయి. అత్యున్నత న్యాయస్థానం తీర్పువెలువడనున్న నేపథ్యంలో మహారాష్ట్ర ప్రభుత్వంపై జోరుగా అంచనాలు పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలోనే మహారాష్ట్రలో ఇక రానున్న ముఖ్యమంత్రి ఎన్‌సిపి నాయకుడే అవుతారని చెపుతున్నారు. దీనికి తోడు ఇటీవలే మహారాష్ట్రలో షిండే వర్గంలోని పలువురు తర్జనభర్జన పడుతున్నారు, బిజెపి పరపతి కూడా క్షీణిస్తున్నందున మరాఠ్వాడా ప్రాంత నేత అయిన తమకు లాభిస్తుందని వారు చెపుతున్నారు. ఇందులోభాగంగానే అజిత్ పవార్‌ను చేరదీసే చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే ఇదంతా వట్టిదేనని చెపుతున్నా బిజెపి మాత్రం తన వంతు వ్యూహాలను అమలుచేస్తోంది. తమపై తిరుగుబాటుచేసిన 16మంది ఎమ్మెల్యేలపై అనర్హతవేటు పడితే షిండే వర్గం తిరుగుబాటు తర్వాతిబిజెపికి ఆదరణ తగ్గుతున్నట్లు గుర్తించింది. దీనికితోడు షిండే వర్గం గుర్తు బాణం, అసలు స్థాపించినవారెవరన్న పిటిషన్‌పై సుప్రీం తీర్పు వెలువరించనుంది. అలాగే ఇప్పుడు కీలక అనర్హత వేటుకు సంబంధించిన పిటిషన్ విచారణ ముగిసి తీర్పు పెండింగ్‌లో ఉంది. ఈ తీర్పువెలువడితే షిండే సీఎంపదవికి గండిపడుతుందన్న ఊహాగానాలు కూడా ఉన్నాయి. ఈనేపథ్యంలోనే మహారాష్ట్ర ఎన్‌సిపి అధ్యక్షుడు జయంత్‌పాటిల్ అజిత్‌పవార్‌కు ముఖ్యమంత్రిపదవి ఖాయం అన్న సంకేతాలిస్తూ వ్యాఖ్యలు చేసారు. పరోక్షంగానైనా ఎన్‌సిపి నాయకుడే సిఎం అవుతారని చెప్పడం వెనుక అజిత్‌పవార్‌పైనే బిజెపి ఆసక్తి చూపిస్తోందన్న ప్రచారం మాత్రం బలంగా వినిపిస్తోంది.

# అంగరంగ వైభవంగా నూతన సచివాలయం ప్రారంభం



## ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్‌రోడ్లపై ఆంక్షలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన సచివాలయం ఆదివారం భారీపోలీసు బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా సిఎం కెసిఆర్ చేతులమీదుగా ఆదివారం మధ్యాహ్నం ప్రారంభమయింది. అంతకుముందు నూతన సచివాలయంలో సుదర్శన హోమం, చండియాగం నిర్వహించారు. వేదపండితులు శాస్త్రాల ప్రకారం ఈ యాగాలు నిర్వహించారు. కాగా నూతన సచివాలయం ప్రారంభం కోసం ఆదివారం ఉదయం నుంచి సచివాలయం బయట, లోపల సందడిగా మారింది. ప్రారంభోత్సవానికి వచ్చిన వివిఐపిలు, విఐపిలు, ఇతర ప్రముఖులతో సచివాలయ ప్రాంగణం రద్దీగా కనిపించింది. ఆహుతులను ఆయా విభాగాల అధికారులు లాంఛనంగా ఆహ్వానించగా పోలీసులు పార్కింగ్ ఏర్పాట్లను, బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. సచివాలయం తూర్పు ముఖాన ట్యాంక్‌బండ్ వైపున మహా ద్వారాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. ఈ మార్గం గుండానే సిఎం కెసిఆర్ మధ్యాహ్నం 1.20 గంట లకు విచ్చేశారు. నూతన సచివాలయానికి ఉత్తరం వైపుతో పాటు మరికొన్ని వైపుల మార్గాలు వున్నా తూర్పు భాగంలోనే మహాద్వారాన్ని వాస్తు ప్రకారం నిర్మించడంతో ఈ ద్వారం గుండానే లోపలికి వెళ్లేందుకు అందరు ఇష్టపడ్డారు. సిఎం కన్నా ముందే మంత్రులు, ఎంఎల్ఎలు, అన్ని విభాగాల అధికారులు నూతన సచివాలయంలో కలియతిగిరి తమతమ ఛాంబర్లను పరిశీలించి చిన్నపాటి మార్పులు, చేర్పులు చేసుకున్నారు. సోమవారం నుంచి మంత్రులతోపాటు సచివాలయంలోని అన్ని విభాగాల అధికారులు నూతన సచివాలయం నుంచే విధులు నిర్వ హించనున్నారు. ఇప్పటివరకు బిఆర్‌కె భవన్‌లో కొనసాగిన సచివాలయంలోని అన్ని సర్కారీ విభాగాలు సోమవారం నుంచి నూతన సచివాలయం నుంచి పనిచేయనున్నాయి.

కాగా నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా పోలీసు శాఖ భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి ఒది బందోబస్తు ఏర్పాట్లను వారం రోజుల ముందు నుంచే డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్ సహా ఇతర ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. బందోబస్తు కోసం టిఎస్ఎస్‌పి బలగాలను రంగంలో దించడం తెలిసిందే. దీంతో పాటు సిటీ పోలీసు విభాగం నుంచి సాయుధ బలగం, ట్రాఫిక్ సిబ్బందిని కేటాయించారు. మొత్తం మీద నూతన సచివాలయం భద్రత కోసం సుమారు 900 మంది పోలీసులను మోహరించారు. మరోవైపు నూతన సచివాలయంలో సిఎం కెసిఆర్ తన ఛాంబర్‌లో కూర్చోగానే మంత్రులతో పాటు డిజిపి అంజనీ కుమార్, సిటీ కొత్వాల్ ఆనంద్ పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. మరోవైపు నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్‌మార్గ్, నెక్లెస్ రోడ్ మార్గాలలో ఆదివారం ఉదయం నుంచి ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఈ మూడు మా ర్గాలలో భారీగా పోలీసులను మోహరించి వాహనాలను నియంత్రించారు. ముఖ్యంగా ఎన్టీఆర్ మార్గ్, నెక్లెస్ రోడ్డు మార్గాన్ని పూర్తిగా మూ సివేసి ఎలాంటి వాహనాలను రాకుండా చూ శారు, ఎన్టీఆర్ మార్గ్‌లో వున్న ఎన్టీఆర్ ఘాట్, ఎన్టీఆర్ గార్డెన్స్, లుంబినీ పార్క్‌లను ఆదివారం నాడు మూసివేశారు. అ యితే ఆదివారం సెలవు దినం కావడం, ఎన్టీఆర్ ఘాట్, లుంబినీ పార్క్‌ల వద్దకు చాలామంది రాగా ఇవి మూసి వుండడంతో నిరాశతో వెనుదిరిగారు.

### వాహనాల మళ్లింపుతో ట్యాంక్‌బండ్‌పై పెరిగిన ట్రాఫిక్ రద్దీ

ఇదిలావుండగా నూతన సచివాలయం ప్రారంభం సందర్భంగా ఆదివారం ట్యాంక్‌బండ్ సహా పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించి బస్సులు సహా ఇతర వాహనాలను ఇతర మార్గాల గుండా మళ్లించడంతో ట్యాంక్‌బండ్‌పై కొన్ని గంటలపాటు ట్రాఫిక్ రద్దీ పెరిగింది. అఫ్జల్‌గంజ్ నుంచి ట్యాంక్‌బండ్‌వైపు వచ్చిన బస్సులు తెలుగుతల్లి ఫ్లైఓవర్, కట్టమైసమ్మ మీదుగా మళ్లించగా ఖైరతాబాద్, ఓల్డ్ సైఫాబాద్, రవీంద్రభారతి, మింట్‌కాంపౌండ్, తెలుగు తల్లి, నెక్లెస్ రోటరీ, నల్లగుట్ట, కట్టమైసమ్మ, ట్యాంక్‌బండ్, లిబర్టి జంక్షన్ల వద్ద పోలీసులు సూచించినట్లుగానే కొన్ని గంటలపాటు ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా వుండింది.

# రూ.76.66 కోట్ల సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలో పశువుల మేతకు సంబంధించి పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేయనున్నట్లు వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఇందుకుగాను 76.66 కోట్ల రూపాయల మేర సబ్సిడీ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ మేరకు సచివాలయంలోని మంత్రి కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో సేంద్రీయ సాగు, నేల ఆరోగ్యం కాపాడేందుకుగాను ప్రతీ ఏటా మాదిరిగానే వానాలకాలంలో రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే చెక్ డ్యాంలు, చెరువుల, కుంటలు, కాలువల ద్వారా ఇప్పటికే లక్ష ఎకరాలకు పైగా సాగు నీరు అందించడం జరిగిందన్నారు. ఏటా రెండు, మూడు పంటలతో రైతులు, కూలీలకు చేతినిండా పని ఉంటోందని చెప్పారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 40

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 30:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. ఆదివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 40 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,643పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3568 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,97,524మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,201 మంది కోలుకోగా (99.47శాతం) ఆదివారం 51 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 331కు చేరింది. ఆదివారం జిహెచ్ఎంసి పరిధిలో 24 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# కొత్త మండలాలకు ఐకెపి భవనాలు

### ఎఫ్-1, 29వ గదిలో ఆసీనులైన మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** కొత్త మండలాలకు ఐకెపి భవన నిర్మాణాల అనుమతి, కస్టమర్ హై సెంటర్‌లకు సంబంధించిన ఫైళ్ల పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతకం చేశారు. ఆదివారం డా.బి. ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నూతన భవనంలో సిఎం కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఎఫ్-1, 29వ గదిలో తన చాంబర్‌లో కుటుంబసభ్యులతో పూజలు చేసిన అనంరతం తన సీటులో ఆసీనులు అయ్యారు. అనంతరం కొత్త మండలాలకు సంబంధించి ఐకెపి భవన నిర్మాణాల అనుమతుల ఇచ్చే ఫైలు, కస్టమర్ హైర్ సెంటర్ ఫైళ్లపై సంతకాలు చేశారు. ఒక్కొ సెంటర్‌కు రూ.25లక్షలతో ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ దేశంలోనే గొప్ప కట్టడంగా సచివాలయం రూపుదిద్దు కుందన్నారు. భిన్న సంస్కృతుల సమ్మేళనంగా తెలంగాణ సచివాలయం ఉందన్నారు. రెండువేల మంది పనిచేసే విధంగా సచివాలయం ఉందన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇక అంగన్‌వాడీ కేంద్రాల్లో పాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలోని అంగన్వాడీ కేంద్రాల్లో పాలు సరఫరా కానుంది. ఈ మేరకు సచివాలయ కొత్త భవనం ప్రారంభోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఇప్పటికే బాలామృతం ఇస్తున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ దానితో పాటు, 1 నుండి 3 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లల వరకూ 200 మిల్లీ లీటర్ల వరకూ పాలు ఇవ్వనున్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పలువురు నేతలు

### పార్టీలోకి ఆహ్వానించిన రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి జుబ్లిహిల్స్ నివాసంలో పార్టీలో చేరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని గండిపేట మండలానికి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# టిఎన్జీఓ నూతన అధ్యక్షునిగా రాజేందర్

### ఏకగ్రీవంగా కార్యవర్గం ఎన్నిక

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవో) నూతన అధ్యక్షునిగా ఎం రాజేందర్ ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కొత్త కార్యవర్గం మూడేండ్ల పాటు కొనసాగుతుంది. ఈ మేరకు హైదరాబాద్ నాంపల్లిలోని టిఎన్జీవో భవన్‌లో కొత్త కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా, అన్ని పదవులు ఏకగ్రీవం అయ్యాయి. ఎన్నికల అధికారిగా జి వెంకటేశం, సహాయ ఎన్నికల అధికారిగా శశికాంత్ వ్యవహరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కేంద్ర సంఘం సభ్యులు మొత్తం 105 మంది ఈ ఎన్నికల్లో పాల్గొన్నారు. పస్తుతం ఈ సంఘానికి రాజేందర్ అధ్యక్షునిగా ఉండగా, రెండో సారి మరల ఎన్నుకున్నారు. ఇక సంఘం జనరల్ సెక్రటరీగా ఎం జగదీశ్వర్ పేరును ప్రతిపాదించగా, ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకూ జనరల్ సెక్రటరీగా ప్రతాప్ బాధ్యతలు నిర్వర్తించగా, ఈ సారి ఆపదవికి జగదీశ్వర్‌ను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గంలో అసోసియేట్ అధ్యక్షులుగా కె వెంకటేశ్వర్లు, ఎం సత్యన్నారాయణగౌడ్, ట్రెజరర్‌గా ఆర్ శ్రీనివాసరావులతోపాటు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

### ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో

# అకస్మాత్తుగా కురుస్తున్న రాళ్లవర్షం

### విరిగిపడుతున్న చెట్లు, విద్యుత్ స్తంభాలు
### కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోతున్న వరి ధాన్యం
### ఆవేదన చెందుతున్న రైతులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో గత నాలుగైదు రోజుల నుంచి ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో అకస్మాత్తుగా రాళ్ల వర్షం కురుస్తుం డడంతో రైతులు, ప్రజలు తీవ్ర అందోళన చెందుతున్నారు. ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుండడంతో చెట్లు, విద్యుత్ స్తంబాలు విరిగిపడడంతో పాటు వరి, మామిడి, కూరగాయల తోటలకు తీరని నష్టం వాటిల్లుతుంది. అదివారం ఒక్కసారి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో అకస్మాత్తుగా గాలిదూమరం, ఉరుములు, మెరుపులతో రాళ్ల వర్షం కురువడంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పంటలకు తీరని నష్టం వాటిల్లింది. చిన్నకోడూరు టూ ఇల్లంతకుంట రోడ్డుపై హరిత హారంలో భాగంగా నాటిన చెట్లు గాలి దూమారానికి విరిగిపడడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. చెట్లు కరెంటు తీగలపై విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. గంటల తరబడి విరిగిన చెట్లు రోడ్డుపై ఉండడంతో ప్రయాణీకులు పడరాని పాట్లు పడ్డారు. దీనికి తోడు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. అలాగే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఇది ఇలా ఉండగా అకాల రాళ్ల వర్షాలతో చేతికందిన వరి పంట, మామిడి, కూరగాయల తోటలు నేల రాలడంతో రైతులు అందోళన చెందు తున్నారు.



చిన్నకోడూరు-ఇల్లంతకుంట రోడ్డుపై విరిగిపడిన హారితహారం చెట్టు

#### తడుస్తున్న వరి ధాన్యం ఆవేదనలో రైతులు

వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి తీసుకవచ్చిన వరి ధాన్యం గత కొద్ది రోజుల నుంచి అకస్మాత్తుగా కురుస్తున్న అకాల వర్షాలతో తడిసిపోతుండడంతో రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పిన్ కవర్లు లేక రైతులు వర్షం పడినప్పుడు ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాలతో కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన వరి ధాన్యం తడిసిపోతుండడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

# రైతులు, నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమం తీవ్రతరం చేద్దాం

### తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రా.కోదండరాం

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** అకాల వర్షాలతో రైతులకు ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో నస్టపరిహారం అందే విధంగా తెలంగాణ జన సమితి పోరాటం చేయాలని, అదేవిధంగా టిఎస్‌పిఎస్‌పి కారణంగా విద్యార్థులు తీవ్ర నష్టపోయారని వారికి భరోసా ఇస్తూ ప్రభుత్వంపై పోరాటం చేయాలని తెలంగాణ జనసమితి అధ్యక్షులు ప్రొ.కోదండరాం పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు ఉద్యమ రాజకీయ కార్యాచరణపై వివరించారు. జూన్ మొదటి వారంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్లీనరీ సూర్యాపేటలో నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. రాష్ట్ర కమిటీ ప్లీనరీ నిర్వహణ, తీర్మానాలు రూపొందించేందుకు నాలుగు కమిటీలువేయడం జరిగింది. ప్లీనరీలో సంస్థాగత ఎన్నికల నిర్వహణకు ప్రధాన ఎన్నికల అధికారిగా ఎన్.సత్యనారాయణను నియమించారు. మే 5వ తేది నుంచి 28వ తేదిలోగా అన్ని జిల్లాల ప్లీనరీలు నిర్వహించాలి. పంట నష్టం వలన రైతులు తీవ్ర అప్పుల పాలువుతున్నారని, ప్రభుత్వం వెంటనే పంట పాడైన ప్రతి ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం చెల్లించకపోతే రైతులు వ్యవసాయం చేయలేరని, జిల్లా యూనిట్లు, నియోజకవర్గ యూనిట్లు, గ్రామాలు తిరిగి సమస్యను అర్థం చేసుకోవడమే కాదు, సమస్యలపై తహశీల్దార్/కలెక్టర్‌లకు వినతి పత్రం ఇవ్వాలన్నారు. ప్రతి జిల్లాలో/ నియోజకవర్గంలో కనీసం రెండు గ్రామాలలో నష్టపోయిన రైతుల నుంచి తహశీల్దార్లకు వినతిపత్రాలు అందివ్వడం. రీజినల్ రింగ్ రోడ్డుపై సమగ్ర అధ్యయనం చేయడం. రాష్ట్రస్థాయి భూ నిర్వాసితుల సదస్సు హైదరాబాద్‌లో నిర్వహించాలన్నారు.

### సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిల నియామకంలో

# బిసిలకు సమాన వాటా కల్పించాలి

- న్యాయవాదులకు రూ.20 వేల స్టైపెండ్ ఇవ్వాలి
- బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి ఆర్.కృష్ణయ్య



కార్యక్రమంలో పాల్గొన్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, జస్టిస్ నంద తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు, హైకోర్టులో న్యాయమూర్తుల నియామకంలో బీసీలకు సమాన వాటా కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ విషయంలో కేంద్రంలో అధికా రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రత్యేకచర్యలు తీసుకోవాలని, బీసీల రిజర్వేషన్‌ల ప్రకారం ప్రస్తుతం న్యాయమూర్తులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందర య్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్రస్థాయి బీసీ న్యాయవ్యాదుల సదస్సు బీసీ న్యాయ వాదుల సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌యాదవ్ అధ్యక్షతన జరి గిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై ప్రసంగించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం డీన్‌ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్, బీసీ సంక్షేమ సంఘం జాతీయకన్వీనర్ గుజ్జ కృష్ణ, సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల కృష్ణ, ఉపాధ్యక్షుడు జక్కుల వంశీ కృష్ణ, బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ చైర్మన్ విజయప్రశాంత్, సౌత్ ఇండియా అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు నాగేందర్, సామల రవీందర్, ప్రభుత్వ ప్లీడర్ భార్గవ్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ శైలజ, సీనియర్ న్యాయవాది సత్యనారాయణ, సాయికృష్ణ, జిల్లపల్లి అంజి, నరేశ్, భూపేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు. న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైందని, న్యాయం, ధర్మం కోసం పోరాటం చేస్తున్న న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. న్యాయవాదులకు ప్రతి నెల రూ.20వేల స్టైపెండ్ ఇవ్వాలని, ప్రభుత్వం ఒక్కో అడ్వకేట్‌కు 250 గజాల ఇళ్ళ స్థలాన్ని కేటాయించాలని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న స్టేషన్ బెయిల్‌ను రద్దు చేసి జుడిషరీ బెయిల్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా న్యాయవాదుల రక్షణ తప్పనిసరి అయిందని వివిధ రకాల పరిస్థితుల్లో కోర్టులల్లో న్యాయ వాదులు వాదనాలు వినిపిస్తున్న సమయంలో వారిపై దాడులు ఇతరత్రా ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, ఇందుకుగాను చట్టసభల్లో రక్షణ చట్టం ఒకటి తీసుకురావాల్సిన అత్య వసరమని అభిప్రాయపడ్డారు. నేడున్న పరిస్థితుల్లో రాజకీయాలలో విలువలు పడి పోతున్నా యని అన్నారు. గతంలో న్యాయవాదులు కూడా రాజకీయాల్లో రాణించే సంప్రదాయం కొనసాగేదని, ఒకటి నుంచి ఎనిమిదవ పార్లమెంట్ ఎన్నికల సందర్భగా దాదాపు 70శాతం వరకు న్యాయవాదులు చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిగి ఉండేదని, నేడున్న పరిస్థితుల్లో లేదని, ఇదే సంప్రదయాన్ని కొనసాగిస్తూ ప్రస్తుతం న్యాయవాదులు ఆ దిశలో ముం దుకు సాగాలని అన్నారు. రాజకీయాలలో కూడా న్యాయవాదులు రాణించాలని అన్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 46 ప్రకారం వెనుకబడిన తరగతులకు ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 52శాతం బీసలకు వాటా ప్రకారం వారికి అన్నిరంగాల్లో అవకాశాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టికల్ 340 ప్రకారం ఒబిసిలకు సంక్షేమ విషయంలో పెద్దపీట వేయాలని, ఆర్టికల్ 366(24) ప్రకారం ఎస్సీలకు, ఆర్టికల్ 366(25) ప్రకారం ఎస్టీలకు విద్య, ఆరోగ్య విషయంలో అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.



నందితరావు, రామ్మోహన్‌రావులకు అవార్డును ప్రదానం చేస్తున్న మంత్రి హరీశ్‌రావు తదితరులు

# గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషి శ్లాఘనీయం

### ఆర్థిక, వైద్య ఆరోగ్య మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అన్నికులాలు, పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సదుపాయాలు, పథకాల అమలు ద్వారా విద్యాభున్నతికి ప్రభుత్వం అహర్నిశలు విశేష కృషిచేస్తుందని, కేవలం ప్రభుత్వమే కాకుండా వివిధ ప్రైవేటు సంస్థలు కూడా విద్యాభివృద్ధికి కృషిచేయడం హర్షదాయకమని, అన్నింటికంటే మించి రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆర్‌డిఎఫ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల విద్యాభివృద్ధికి కృషిచేయడం శ్లాఘనీయమని, అలాంటి మహోన్నత వ్యక్తులు నందితరావు, రామ్మోహన్‌రావులకు ఆదివారం రాత్రి రెడ్‌హిల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ ఫెడరేషన్ హౌజ్‌లో యుద్ధవీర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీస్‌రావు నందితరావు, రామ్మోహన్‌రావులను ఘనంగా సత్కరించి 30వ యుద్ధవీర్ ఫౌండేషన్ మెమోరియల్ అవార్డు ప్రదానం చేసి ఎంతగానో అభినందించారు.

తమ పూర్వీకులు ఇంటినే పాఠశాలగా మార్చి విద్యను అందిస్తే నందితరావు, రామ్మోహన్‌రావులు తమ సంపాదనలో 25శాతం విద్యకోసం ఖర్చు చేస్తూ ఆర్‌డిఎఫ్ ఫౌండేషన్ ద్వారా విద్యను పంచుతూ గ్రామీణప్రాంత ప్రజల సమానత్వం కోసం అనితరసాధ్య కృషిచేయడం అభినందనీయమని వారి సేవలను హరీష్‌రావు కొనియాడారు. ఇలాంటి అత్యుత్తమ సేవలందిస్తున్న సంస్థలకు, ప్రముఖులకు ఎల్లవేళలా తమవంతు సహాయ సహకారాలుంటాయని భరోసానిచ్చారు.

# కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు తుది రాతపరీక్షకు 98.01 శాతం హాజరు

### నిర్ణీత గడువులోగా కీ విడుదల చేస్తాం: నియామక మండలి

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీసు శాఖలో సివిల్ సహా ఇతర విభాగాల్లో కానిస్టేబుల్ తత్సమాన పోస్టుల భర్తీకి ఆదివారం జరిగిన తుది రాత పరీ క్షలకు 98.01 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఉదయం జరిగిన సివిల్, సాయుధ బలగం తదితర విభాగాల పోస్టుల భర్తీకి లక్షా తొమ్మిది వేల 663 మందికి గానూ లక్షా ఎనిమది వేల 55 మంది హాజరయ్యారు. ఈ పోస్టులకు 98.53 శాతం హాజరు నమోదయ్యింది. కాగా మధ్యాహ్నం జరిగిన ఐటి, కమ్యూనికేషన్స్ విభాగం పోస్టుల భర్తీకి 6,801 పోస్టులకుగానూ 6,088 మంది హాజరయ్యారు. ఈ పోస్టులకు 89.52 శాతం హాజరు నమోదయ్యింది. మొత్తం మీద కానిస్టేబుల్ తత్సమా న పోస్టుల భర్తీకి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పరీక్షలు నిర్వహించగా ఇందుకోసం జిల్లా పోలీసు విభాగాలు భారీగా ఏర్పాట్లు చేశాయి. మొత్తం లక్షా 16 వేల 464 మందికిగానూ లక్షా 14 వేల 143 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని పోలీసు నియామక మండలి ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపింది. కాగా ఈ పరీక్షలకు సంబంధించిన కీ నిర్ణీత గడువులోగానే విడుదల చేస్తామని నియామక మండలి తెలిపింది.

# నష్టాల్లో టిఎస్ మార్క్‌ఫెడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ వ్యవసాయ ఉత్పత్తులను సేకరించే రాష్ట్ర మార్క్‌ఫెడ్ నష్టాల్లో కూరుకుపోయింది. ప్రతీ ఏటా మార్క్‌ఫెడ్ మొక్కజొన్న, కంది, పెసర, మినుము, శనగలు, పొద్దు తిరుగుడు, జొన్నలు తదితర వాటిని మద్దతు ధరకు కొనుగోలు చేస్తోంది. అయితే ఈ పంట ఉత్పత్తుల సేకరణలో వస్తున్న నష్టాలను ప్రభుత్వం సర్దుబాటు చేయకపోవడంతో తొమ్మిదేళ్లలో ఈ భారీ మొత్తానికి చేరకున్నట్లు మార్క్‌ఫెడ్ అధికారవర్గాలు వెల్లడించాయి. ఇప్పటి వరకూ ఆయా పంటల సేకరణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్‌కు 2,100 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేసిన మార్క్‌ఫెడ్ రెండేళ్ల నుండి దాన్ని నిలిపివేసింది. అలాగే 2022-23 వానాకాలంలో కంది, జొన్నలు, పెసర, మినుము,శనగలు తదితర పంట ఉత్పత్తులను సేకరణ చేయలేదు. ప్రస్తుత యాసంగిలో కేంద్రం అనుమతించిన మేరకు 45 వేల టన్నుల శనగల సేకరణ చేయాలనే లక్ష్యంతో ఉంది.



సంగీత విద్వాంసులు డివి.మోహనకృష్ణను సత్కరిస్తున్న ఈటల రాజేందర్, దీపికారెడ్డి, చిత్రంలో చెన్నారావు తదితరులు

# ప్రస్తుత పరిస్థితితో ప్రశాంతతను కోల్పోతున్న మనిషి

### హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** నేడున్న పరిస్థితితో మనిషి ప్రశాంతతను కోల్పోతున్నాడని, ఇటువంటి పరిస్థితిలో సంగీతం మంచి సాధనంగా ఉపకరపిస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ఆదివారం రాత్రి జాతీయ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు, కళారత్న డివి.మోహనకృష్ణ శిష్యబృందం చే' ఘనరాగ పంచరత్నాలు',' సంగీతకచేరి' కార్యక్రమం సంఘం జాతీయ అధ్యక్షుడు ఎల్‌వి.చెన్నారావు ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సద్గురు శ్రీ త్యాగరాజస్వామి వారి జయంతి మహోత్సవం సందర్భంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఈటెల రాజేందర్ మాట్లాడుతూ సెల్‌ఫోన్ ఇతర వాటితో నేడు ప్రాచీన కళలు, సంప్రదాయాలు, శాస్త్రీయ సంగీతాలు కనుమరుగవుతున్న తరుణంగా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ప్రస్తుతం మానవ సంబంధాలు కూడా లేని పరిస్థితిలో ఉన్నామని, మంచి సంగీతం మానసిక ప్రశాంతతను అందిస్తుందని అన్నారు. మళ్లీ ప్రాచీన కళలు, సంప్రదాయాలు సజీవం కావాలంటే ఇటువంటి కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సంగీత నాటక అకాడమి చైర్మన్ దీపికారెడ్డి మాట్లాడుతూ నాటక అకాడమి ద్వారా ప్రాచీన కళలను, సంప్రదాయాలను పరిరక్షించడానికి తమవంతు కృషి చేస్తున్నామని అన్నారు. తాను అకాడమిచైర్మన్‌గా బాధ్యతలను స్వీకరించిన అనంతరం సుస్వర రాగోత్సవ్, హైదరాబాద్ సిస్టర్స్, హైదరాబబాద్ బ్రదర్స్‌తో కలిసి సంగీత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. డివి.మోహన్‌కృష్ణ గొప్ప సంగీత విద్వాంసుల ద్వారా కార్యక్రమాలను నిర్వహించడం ఎంతో గొప్ప విశేషమని అన్నారు.



## అశ్వవాహనంపై పెళ్లిమండపానికి శ్రీనివాసుడు

### రెండోరోజు వేడుకగా పద్మావతి పరిణయం

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలకొండపై నారాయణగిరి ఉద్యానవనంలో శాస్త్రోక్తంగా సాంప్రదాయంగా జరుగుతున్న పద్మావతిపరిణయోత్సవాల్లో రెండవరోజు ఆదివారం సాయంత్రం ఏడుకొండలవాడు అశ్వవాహనంపై కల్యాణవేదికకు చేరుకున్నారు. సాయంత్రం అమ్మవార్లు బంగారు తిరుచ్చిపై, స్వామివారు అశ్వవాహనంపై ఛత్రచామర మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా నారాయణగిరిఉద్యానవనంలోని కల్యాణమండపానికి వేంచేశారు. ఇక్కడ ఆలయ అధికారులు, అర్చకులు వేదోక్తంగా స్వామివారికి,అమ్మవార్లకు నూతన వస్త్రాలను ధరింపజేశారు. పూలమాలలు మార్చుకుని పూలబంతులను వేసుకున్నారు. చివరగా ప్రసాద వితరణ చేశారు. ఊంజల్‌మండపంలో ఉభయదేవేరులతో మలయప్ప వయ్యారంగా ఊగి భక్తులను కటాక్షించారు. ఈ వేడుకల్లో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. వైశాఖమాసంలో ఏకాదశి ఘడియలకు ముగిసేలా మూడు రోజులు వైభవంగా పద్మావతి పరిణయం జరిపించడం ఆనవాయితీ. అనంతరం రాత్రి అక్కడ నుంచి తిరిగి స్వామివారు ఆలయానికి చేరుకున్నారు.

## పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో విద్యార్థి ఆత్మహత్య



ఉదయ్‌కుమార్ గౌడ్(ఫైల్)

**కోడుమూరు,ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** కోడుమూరు పట్టణంలోని కెవిఆర్ జూనియర్ కళాశాలకు చెందిన ఇ.ఉదయ్‌కుమార్ గౌడ్ (17) ఆదివారం తెల్లవారు జామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల ప్రక టించిన ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఉదయ్‌కుమార్ ఫైయిల్ అయ్యాడు. ఇంటర్‌లో సిఇసి గ్రూపు చదువుతున్నాడు. మొదటి, ద్వితీయ శ్రేణిల్లో చదువుతున్నా పరీక్షల్లో వరుసగా ఉత్తీర్ణత సాధించ లేక పోయ్యాడు. దీంతో పరీక్షల్లో రాణించలేదని తీవ్ర మనస్తాపానికి లోనయ్యాడు. దీనిని అవమానంగా బావించిన ఆ విద్యార్థి నేటి తెల్లవారు జామున ఇంట్లో ఎవరిలేని సమయంలో ఉదయ్‌కుమార్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న విద్యార్థి తల్లిదం డ్రులు అనీల్‌గౌడ్,సువర్ణమ్మలు ఇంట్లో ఫ్యాన్‌కు వెలాడుతున్న ఉదయ్‌ని చూసి నిర్ఘాం తులయ్యారు. అలాగే వారు ఉంటున్న ఇరుగుపొరుగుతో పాటు ఉదయ్ తోటి స్నేహి తులు అంతా వెంటనే అక్కడికి వచ్చి నిన్నటి వరకు అందరితో పలకిరించిన ఉదయ్ ఉదయమే శవమై కనిపించడంతో తీవ్రంగా విలపించారు. పరీక్షల్లో పాస్ కాక పోయిన అదే పరీక్షలను మళ్లీ కట్టుకొని పరీక్షలు రాయమని చెప్పామని తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కోడుమూరు పోలీసులువెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం శవం పోస్టు మార్టం నిమ్మిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వేగవంతంగా తిరుపతి రైల్వేస్టేషన్ అప్‌గ్రేడేషన్ పనులు



**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం, యాత్రాస్థలం తిరుపతినగరంలో అంతర్జాతీయ స్థాయిలో రైల్వేస్టేషన్‌గా రూపాంతరం చెందడం, స్మార్ట్‌సిటీగా అడుగులు పడటంతో అదే స్థాయిలో తిరుపతి రైల్వేస్టేషన్‌ను 300 కోట్ల రూపాయల అంచనాతో అప్‌గ్రేడేషన్ పనులు చురుగ్గా సాగుతున్నాయి. వేగంగా జరుగుతున్న ఈ విస్తరణ పనులు 2025 ఫిబ్రవరినాటికి పూర్తిచేయాలని లక్ష్యంతో ప్రాజెక్టును నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తిరుపతి యాత్రా స్థలం ప్రాధాన్యత, ప్రత్యేకత అవసరాల దృష్ట్యా రోజుకు 50వేలమంది వరకు యాత్రికులు 70 వరకు వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి నడిచే రైళ్ళలో చేరుకుంటున్నారు. రైళ్ళ సంఖ్య పెరగడం, ప్రయాణీకులైన యాత్రికుల సంఖ్య రెట్టింపవడంతో తిరుపతి రైల్వేస్టేషన్ విస్తరణ, సకల సదుపాయాలు, యాత్రికులకు సౌకర్యాలు కల్పించే దిశగా కేంద్రప్రభుత్వం దృష్టి సారించింది. ప్రత్యేకంగా 300 కోట్ల రూపాయలు నిధులు మంజూరుచేసింది.

ఇప్పటికే తిరుపతినగర నడిబొడ్డున ఉన్న రైల్వేస్టేషన్ ప్రాంగణానికి దక్షిణంవైపుగా కొత్తస్టేషన్ భవనాలు రానున్నాయి. జియోలాజికల్ సర్వే పూర్తిచేయడం, క్యాంప్ ఆఫీసు ఏర్పాటు ,కాంక్రీట్ ల్యాబ్ ,స్టోరేజీ షెడ్లు, రాబోయే స్టేషన్ భవనాల కోసం పునాదుల పనులు పూర్తయ్యాయి. వందశాతం బేస్మెంట్ పనులుపూర్తయ్యి, మిగిలిన పనులు వేగంగా సాగుతున్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి రెండవ అంతస్తు వరకు పిల్లర్ల నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయి.రోజుకు 24లక్షల లీటర్లసామర్థ్యంతో మురుగునీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణం పనులు 30శాతం పూర్తిచేశారు. ఈ పనుల నిర్మాణంలో మరింత నాణ్యత, అప్రమత్తత పాటించేలా తిరుపతిరైల్వే స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ ప్రత్యేక చోరవ తీసుకున్నారు. దక్షిణమధ్యరైల్వేజనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌జైన్ కూడా ఈపనులను ఇటీవలే పర్యవేక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. తిరుపతి ప్రపం చ ప్రఖ్యాతిగాంచిన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతుండటంతో మోడల్ రైల్వేస్టేషన్‌గా అప్‌గ్రేడేషన్ పనులు నిర్ణీత గడువులోపు పూర్తిచేస్తామని సత్యనారాయణ తెలిపారు.

## నడికుడి - శ్రీకాళహస్తి రైలు మార్గానికి 86.95 కోట్లు నిధులు

### విజయవాడ డివిజన్‌లో భారీగా ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలు

### 63.92 కోట్లతో గుంటూరు, తెనాలితో సహా 8 బ్రిడ్జిలు నిర్మాణం

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:** నడికుడి – శ్రీకాళహస్తి కొత్త బ్రాడ్‌గేజ్ లైన్ పనుల్లో భాగంగా స్టేషన్ భవనాల నిర్మాణానికి 86.95 కోట్ల నిధులు కేటాయిస్తూ దక్షిణమధ్య రైల్వే నిర్ణయించింది. ఈ రైలుమార్గంలో పనులు చేపట్టేందుకు టెండర్లను కూడా ఆహ్వానించింది. దేగలకొండ క్రాసింగ్‌స్టేషన్, దర్శి క్రాసింగ్ స్టేషన్, రాజంపల్లె, మల్లవరం, పొదిలి, గౌతువారిపల్లె, గార్లపేట, కనిగిరి క్రాసింగ్‌స్టేషన్‌లలో పనులు చేపట్టేందుకు 86.95 కోట్లతో తాజాగా టెండర్లు పిలిచారు. ఈ నిధులతోనే ఫ్లాట్‌ఫాం, పెన్సింగ్‌వాల్, సబ్‌వే, కాంపౌండ్‌వాల్ పనులను కూడా చేపడతారు. అలాగే అమృత్‌భారత్ ప్రాజెక్టు కింద 63.92 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలను విజయవాడ డివిజన్‌లో నిర్మించాలని నిర్ణయించారు. అలాగే అనకాపల్లె, నడదవోలు, తాడేపల్లెగూడెం, తెనాలి, సింగరాయకొండ, గుంతకల్ డివిజన్‌లో కడప, గుంటూరు డివిజన్‌లో రేపల్లె, దొనకొండల్లో 63.92 కోట్ల వ్యయంతో ఫుట్ ఓవర్‌బ్రిడ్జిలను నిర్మిస్తారు. ఈ పనులకు కూడా తాజాగా దక్షిణమధ్య రైల్వే టెండర్లు పలిలిచింది. అమృత్‌భారత్ ప్రాజెక్టు, రైల్వే అభివృద్ధి పనులకు వరంగా మారింది.

# ప్రజలను జాగృతం చేసిన 'మన్‌కీ బాత్'

### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



ఆదివారం మన్‌కీబాత్ ప్రత్యేక ప్రదర్శనకు వచ్చిన అతిథులను ఉద్దేశించి మాట్లాడుతున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,ఏప్రిల్30,ప్రభాతవార్తప్రతినిధి:**సామాన్యులను అనేక అవసరంశాలపై ప్రధాని నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా నేరుగా మాట్లాడి, చైతన్యపరిచారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. మన్‌కీబాత ప్రధానిని ప్రజలకు దగ్గరకు చేసిన ఒక మంచి కార్యక్రమన్నారు. ప్రజల మనోభావాలను విశ్లేషించుకునేందుకు ప్రధాని ఈ కార్యక్రమాన్ని మహత్తరంగా నిర్వహించారన్నారు. ఆదివారం రాజ్‌దర్బర్ హాల్‌లో ప్రధాని 100వ మన్‌కీబాత్ ప్రత్యేక ప్రదర్శన జరిగింది. పరిమిత సంఖ్యలో ఎంపిక చేసిన అతిధులు ఈ కార్యక్రమానికి ఆహ్వానించబడ్డారు. ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మన్‌కీబాత్ ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించడంలో ప్రధాని నరేంద్రమోడీ సఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా జరుగుతుందన్నారు. దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్న వివిధ సవాళ్ళను ఎలా అధిగమించాలో ప్రధాని వివరిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ప్రధాని నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమం చాలా మందికి వ్యాక్సి నేషన్ విషయంలో అవగాహన కలిగించిందన్నారు. ప్రజలకు ఏ విషయాలపై అవగాహన,జాగృతం అవసరమో అవే అంశాలపై ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడటం సంతోషించదగిన విషయం అన్నారు. తాను సైతం తన ఆలోచనలకు మన్‌కీబాత్ ద్వారా మరింత పదును పెట్టగలిగానన్నారు. ఈ కార్యక్రమం 100 ఎపిసోడ్‌లు పూర్తి చేసుకోవడం సంతోషమన్నారు.

# స్వచ్ఛ తిరుమలలో అందరూ శ్రమదానం!

## చీపుర్లు పట్టి, చెత్తబుట్టలు ఎత్తి కార్మికులుగా ఉద్యోగులు

**తిరుమల,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** ఎప్పుడూ హడావిడిగా తిరుగుతూ...కార్లలో ప్రయాణిస్తూ,ఏసి గదుల్లో ఉంటూ భక్తులకు సేవలందించడంలో క్రిందిస్థాయి సిబ్బంది చేత పనిచేయించుకునే అధికారులు,ఉద్యోగులు అందుకు భిన్నంగా ఆదివారం ఉదయం 7గంటల సమయంలో చేతుల్లో చీపుర్లు పట్టారు. మరో చేతిలో



చెత్తబుట్టలు ఎత్తుకుని కార్మికులుగా అవతారమెత్తారు. ఇంకేముంది తిరుమలకొండపై పూర్తిగా పద్మావతి విచారణ కార్యాలయాలు, ఎంబిసి గదుల కేటాయింపు ప్రాంతాలు,కాటేజీలు పరిసరాలు, వెంకన్న ఆలయం పరిసరాలు, సిఆర్ఒ ,రాంభగీచా ప్రాంతాలు, పిఎసిల వద్ద రోడ్లు, కాటేజీల గదుల వద్ద చెత్తాచెదారం ఊడుస్తూ కనిపించారు. సామాన్యభక్తులు బసచేసే గదులను శుభ్రం చేశారు. ఈ శ్రమదానంలో ఏకంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం,సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, డిప్యూటీ ఇఒలు, సూపరింటెండెంట్‌లు, ఉద్యోగ సంఘాల నాయకులు,ఉద్యోగులు ఒకరేమిటి అధికారుల నుంచి అటెండర్‌ల వరకు దాదాపు ఐదువేలమంది చీపుర్లుచేతబట్టారు. తిరుమలఅంతటా శుభ్రం చేశారు. మురికికాలువలను శుభ్రం చేసి, ఇరుక్కుపోయిన చెత్తను,చెదారాలను తొలగించారు. ఇదంతా తిరుమలలో పారిశుధ్యకార్మికులుగా పనిచేసిన సులభ్‌కాంట్రాక్టుకు చెందిన 3వేలమంది ఏకంగా నిరవధిక సమ్మెచేయడంతో శ్రీవారి భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పరిశుభ్రంగా ఉండేలా చేశారు. శ్రీవారి భక్తులే ఉద్యోగులకు భగవంతులుగా భావించే టిటిడి అధికారులు, ఉద్యోగులు తిరుమలలో అన్ని ప్రాంతాలను, స్థానికులుండే బాలాజీనగర్ వీధులను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ భాగస్వాములై సొంత ఇంటి పనిలా కార్యోన్ముఖులయ్యారు. అంతేగాక తిరుమలలో పారిశుధ్య నిర్వహణ కోసం ఇప్పటికే ఐదు ఏజెన్సీలకు వర్కుఆర్డర్ ఇచ్చామని, వీరు వివిధ జిల్లాలు,రాష్ట్రాల నుండి కార్మికులను సమీకరించి తీసుకు వస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. వీరికి కనీస వేతనాలు, అన్ని సౌకర్యాలు కల్పించడంతోబాటు శ్రీవారి దర్శనం, సబ్సిడీపై లడ్డూప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుం టు న్నామన్నారు. ప్రస్తుతం భక్తులకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా టిటిడి అధికారులు, ఉద్యోగులు, శ్రీవారిసేవకులు పారిశుధ్య పనుల్లో పాల్గొంటున్నామని చెప్పారు. కష్ట సమయంలో టిటిడి యాజమాన్యానికి సహకరించిన ఉద్యోగులకు, మీడియా మిత్రులకు, మీడియా యాజమాన్యాలకు, శ్రీవారి సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా తిరుమలలో పారిశుధ్యం నిర్వహణకు కార్మికులుగా మారి శ్రమదానం చేసిన అధికారులు, ఉద్యోగుల విషయం ఇప్పుడు రాష్ట్రంలోనేగాక ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ఒక మేల్కొలుపుగా మారింది. టిటిడిలో అధికారులు, సిబ్బంది, ఉద్యోగుల సేవలను వేలాదిమంది భక్తులు అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో రాజీలేదు :సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 30, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎలాంటి పరిస్థితులున్నా వాటితో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజలకు మేలుచేసేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అహరహం శ్రమిస్తున్నారని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఆర్టీసి కాలనీలో ఎంపి నిధులు రూ.70 లక్షలతో చేపడుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్ర భవన నిర్మాణానికి ఆదివారం ఉదయభాను శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి క్రమంలో చిల్లకల్లు రోడ్డులో దాదాపు రూ.3 కోట్ల టిటిడి నిధులతో కళ్యాణ మండపం నిర్మిస్తున్నామని, అలాగే కోదాడ రోడ్‌లో 74 సెంట్లజిల్లాపరిషత్ స్థలంలో షాదీఖానా ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోవుండగా నిర్లక్ష్యం చేసిన ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ప్రాధాన్యతా క్రమంలో నిర్మాణాత్మకంగా చేపడుతున్నామని అన్నారు.

**పద్మశాలీల కమ్యూనిటీ భవననానికి స్థలం కేటాయిస్తాం:** జగ్గయ్యపేట పట్టణంలో పెద్ద సంఖ్యలోవున్న పద్మశాలీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలను అందిస్తుందని, వారు కోరిన విధంగా కమ్యూనిటి భవనానికి 25 సెంట్ల స్థలాన్ని ఏర్పాటుచేస్తామని ప్రభుత్వవిప్ ఉదయభాను వాగ్దానంచేశారు. ఆదివారం సంఘ నాయకులు ఉదయభానును కలుసుకుని వినతిపత్రం సమర్పించి శ్మశాన స్థలంలో అవసరాలను గుర్తించి వాటి నిర్మాణానికి రూ.35 లక్షల నిధులు మంజూరుచేయించాలని కోరారు. స్పందించిన ఉదయభాను తక్షణమే రూ.20 లక్షల నిధులు మున్సిపాల్టీ ద్వారా కేటాయిస్తామని, అందకు అవసరమైన అంచనాలను రూపొందించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు సూచించారు. కమ్యూనిటీ భవన ఏర్పాటుకు చిల్లకల్లు మార్గంలో స్థలం ఏర్పాటుచేసేందుకు కృషి చేస్తానన్నారు. ఉదయభాను సానుకూల స్పందనపై సంఘ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



ఎంఎల్‌ఏ సామినేని ఉదయభానుకు వినతి పత్రం అందజేస్తున్న జగ్గయ్యపేట పద్మశాలీ సంఘు నాయకులు

కాగా ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, పద్మశాలీ సంఘ అధ్యక్షులు వెలిమేటి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి భారత జగన్, సంఘ ప్రతినిధులు నక్కా రాములు, మేకా వెం కటేశ్వర్లు, చెరుపల్లి నాగరాజు, గోసిక శ్రీనివాసరావు, కర్నాటి రాజేశ్వరి, బొడ్డు వెం కటలక్ష్మి, అల్లి రవిచంద్, మెటికల శ్రీనివాసులు, అల్లి లక్ష్మీకిషోర్, యలదండి శ్రీనివాసరావు, సంగెపు రాజశేఖర్, కుప్పడపు సురేష్, పొట్టాబత్తిన రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్ రాయల్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీ

## ఆరు వికెట్ల తేడాతో రాజస్థాన్ ఓటమి

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 43వ మ్యాచ్ అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. రాజస్థాన్ రాయల్స్‌తో ముంబయి ఇండియన్స్ తలపడిన మ్యాచ్ ఆద్యంతంరక్తికట్టించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన రాజస్థాన్ రాయల్స్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 212 పరుగులు భారీ స్కోరు నమోదుచేసింది. రాయల్స్ యంగ్ ఓపెనర్ యశస్విజైస్వాల్ 62 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. 124 పరుగులుచేసి మూడో యువ బ్యాటర్‌గా నిలిచాడు. మొత్తం 16 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లు సాధించి ఐపిఎల్ చరిత్రలోనే అత్యంత పిన్నవయస్కుడిగా నిలిచాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేపట్టిన రాజస్థాన్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 212పరుగులుచేసింది. కాగా లక్ష్యఛేదనలో ముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి ఫ్యాన్స్ ఉత్కంఠ మధ్య మ్యాచ్‌ను గెలిచింది. నిర్ణీత 20 ఓవర్లలో మూడు బంతులు మిగిలి ఉండగానే ముంబయి ఇండియన్స్ విజయం సాధించింది. ఇక రాజస్థాన్ టీమ్‌లో జైస్వాల్ తప్ప మిగిలినవారు ఎవ్వరూ కూడా కనీసం చెప్పుకోదగిన స్కోరునమోదుచేయలేకోయారు. ముంబయి ఇండియన్స్ బౌలర్లలో అర్షద్‌ఖాన్ మూడు వికెట్లుతీస్తే పియూష్ చావ్లా రెండు జోఫ్రా ఆర్చర్ రిలే మెరాడిత్‌లు చెరొక వికెట్‌తీసారు. ఐపిఎల్ 2023సీజన్‌లో ఇప్పటికే కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బ్యాటర్ వెంకటేశ్ అయ్యర్ 104, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ హ్యారీబ్రూక్ 100 సెంచరీలుసాధించారు. ఇపుడు అదేకోవలోకి యశస్విజైశ్వాల్‌చేరాడు. రాయల్స్ కెప్టెన్ సంజుశాంసన్ ముందు బ్యాటింగ్ ఎంచుకున్నాడు. దాంతో జైశ్వాల్‌తో కలిసి ఇన్నింగ్‌న ప్రారంభించిన జోస్‌బట్లర్ 18 పరుగులు మాత్రమేచేసాడు. తర్వాత వచ్చిన కెప్టెన్ సంజుశాంసన్ 14, దేవదత్ పడిక్కల్ రెండు, జేసన్ హోల్డర్ 11 సిమ్రాన్ హెట్మెయిర్ ఎనిమిది, ధ్రువ్‌జురేల్ రెండు వరుసగా తక్కువ స్కోర్లకే క్రీజును వీడివెళ్లారు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా చివరివరకూ పట్టుదలతోక్రీజులో నిలిచిన జైస్వాల్‌మరింత దూకుడుగా ఆడి జోఫ్రా ఆర్చర్‌కి బ్యాక్‌టుబ్యాక్ సిక్సర్లు బాదాడు. సహచరులనుంచి లభించిన కొద్దిపాటిసాయంతోనే రాజస్థాన్‌కు అత్యంత మెరుగైన స్కోరును అందించాడు. జైస్వాల్ ఈమ్యాచ్‌లో అత్యంత పిన్నవయసులోనే సెంచరీచేసిన నాలుగోప్లేయర్‌గా నిలిచాడు. 21 ఏళ్ల 123రోజుల జైశ్వాల్ కంటే ముందు మనీశ్‌పాండే టాప్‌లో ఉన్నాడు. మనీశ్ 19 ఏళ్లవయసులోనే శతకం బాదాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడకుండానే సెంచరీ బాదేసిన ఐదో ప్లేయర్‌గా కూడా జైస్వాల్ నిలతిచాడు. అలాగే ముంబయి పై రాజస్థాన్ టీమ్‌చేసిన అత్యధిక స్కోరు ఇదేకావడం గమనార్హం.



# కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యం!

### ఎన్నికల పరిశీలకుడిగా పిసిసి కోఛైర్మన్ చిట్టిబాబు



**తిరుపతి,ఏప్రిల్ 30ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆ రాష్ట్రప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి, అభ్యర్థులను గెలిపిస్తారని ఆంధ్రప్రదేశ్ పిసిసి ఎస్సీ సెల్ విభాగం కో ఛైర్మన్ గౌడపేరు చిట్టిబాబు ఆకాంక్షించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు. కర్నాటక ప్రజలకు మాయమాటలు చెబుతున్న బిజెపికి ఘోరపరాజయం తప్పదని అన్నారు. తిరుపతికి చెందిన పిసిసి ఎస్సీ సెల్ కో ఛైర్మన్ చిట్టిబాబును కర్నాటక ఎన్నికలకు దేవనహళ్ళి ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడిగా నియమిస్తూ ఏఐసిసి ఎస్సీ విభాగం ఛైర్మన్ రాజేష్ లిలోతియా ఉత్తర్వులు ఇచ్చారు. బిజెపి కేంద్రంలో, కర్నాటలో అధికారం చేపట్టిన తరువాత పేదల సంక్షేమాన్ని,ముఖ్యంగా దళితులను విస్మరించిందని ఆరోపించారు. కేవలం బడా కార్పోరేటర్లకు అండగా నిలిచి వారికి అనుకూలంగా నిర్ణ యాలు తీసుకుంటూ అధికార దుర్వినియోగానికి పాల్పడిందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ, అభిమానం చూసి తట్టుకోలేక పార్టీ జాతీయనాయకుడు రాహుల్‌గాంధీపై కక్షసాధింపు చర్యలకు ఉపక్ర మించిందని వాపోయారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్‌డీజిల్ ధరలు పెంచి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. దీనిపర్యవసానంగా కర్నాటక ఎన్నికల్లో బిజెపి ఓటమిని మూటగట్టు కోనుందని చిట్టిబాబు జోస్యం చెప్పారు. దేవనహళ్ళిలో అన్ని వర్గాల ప్రజలను కలుకునిపనిచేసి కాంగ్రెస్ గెలుపు సునాయాసమయ్యేలా విస్తృత ప్రచారం చేస్తామని అన్నారు. పిసిసి ఎస్సీ విభాగం ఛైర్మన్ సాకేశంకర్, మాజీ ఛైర్మన్ కొరివి వినయ్‌కుమార్ సహకారంతో కర్నాటక ఎన్నికల్లో తెలుగు ఓటర్లను కాంగ్రెస్ ఆకట్టుకుంటుందన్నారు.



షేక్ కరిముల్లాను సత్కరిస్తున్న నిర్వాకులు

## ప్రేమతత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం కావాలి

### ఆంధ్రప్రదేశ్ ముస్లిం రచయితల సంఘం వ్యవస్థాపకుడు, కవి షేక్ కరిముల్లా

**గుంటూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు సాహిత్యంలో ఎన్నో రకాల వాదాలున్నప్పటికీ అంతిమంగా కవుల లక్ష్యం మనిషితనం, మానవత్వమేనని సుప్రసిద్ధకవి, ఆంధ్రప్రదేశ్ ముస్లీం రచయితల సంఘం వ్యవస్థాపకుడు షేక్ కరిముల్లా అన్నారు.నవ్యాంధ్ర రచయితల సంఘం, డాక్టర్ పట్టాభి కళా పీఠం ఆధ్వర్యంలో ఆదివారం బ్రాడీపేట సర్వీసు హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో శ్రీశ్రీ జయంతి -మేడే సందర్భంగా 'కవిమిత్రుల కలయిక-కవి సమ్మేళనం' కార్యక్రమం జరిగింది.. ముఖ్యఅతిథిగా కరిముల్లా మాట్లాడారు. ప్రేమను ,ప్రేమతత్వాన్ని మించి గ్రంథం కానీ మత గ్రంథం కానీ లేదన్నారు. ఎదుటి వ్యక్తి యొక్క మనసుని ముక్కలు చేయటం ప్రేమతత్వం కాదన్నారు. నేడు సాహిత్యరంగంలో ప్రేమతత్వం కంటే ఇగోయిజమే ప్రధానపాత్ర పోషిస్తోందన్నారు. ముక్కలవుతున్న సమాజాన్ని కలిపి కుట్టాల్సిన సాహిత్యరంగమే దురదృష్టవశాత్తూ కులాలుగా మతాలుగా చిలికిపోతున్న విపత్కర పరిస్థితులను చూడాల్సి వస్తోందన్నారు.. కవులు, రచయితలు కులాల దగ్గర మతాల దగ్గర ఆగిపోకూడదని అన్నారు. సర్వమానవ సౌభ్రాతృత్వమే సాహిత్యం అంతిమ లక్ష్యం కావాలన్నారు. శ్రీశ్రీ కలలుగన్న సామ్యవాదం అదేనన్నారు.. సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు మాట్లాడుతూ, తెలుగు భాష అంతరించిపోతున్న తరుణంలో కవులు, రచయితలు భాషకోసం ఉద్యమాలు చేయాల్సి ఉందన్నారు.. సాహిత్యకార్యక్రమాలకు విద్యార్థులు రాలేకపోతున్నారని అన్నారు. కాబట్టి రచయితల సంఘాలు విద్యార్థుల దగ్గరకే కార్యక్రమాలను తీసుకెళ్లాలన్నారు.. శ్రీశ్రీ బంధువు, రచయిత,కవి డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ, శ్రీశ్రీ అనే రెండక్షరాలు సమసమాజ నిర్మాణానికి ఎక్కుపెట్టిన రెండు బాణాలు అన్నారు. సమాజాన్ని నిరంతరం కాపలా కాసేరక్షణ కవచాలని అన్నారు. కార్యక్రమంలో కాలంసాక్షిగా' షేక్ అబ్దుల్ హకీమ్ రాసిన అబాబీలు నూతన కవితా ప్రక్రియ పుస్తకాన్ని సుప్రసిద్ధ కవయిత్రి షేక్ బషీరున్నీసాబేగం సమీక్షించారు.. తొలుత బండికల్లు జమదగ్ని స్వాగతం పలికిన సభకు నవ్యాంధ్ర రచయిత సంఘం గుంటూరుజిల్లాశాఖ అధ్యక్షుడు డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. సీనియర్ జర్నలిస్టు బండారు సురేష్ శ్రీశ్రీ రాసిన' కవితా ఓ కవితా' పూర్తి కవితను చూడకుండా చదివి సభికుల్ని ఆశ్చర్యపరిచారు. అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో షేక్ బషీరున్నీసాబేగం, తాటికోల పద్మావతి, పింగళి భాగ్యలక్ష్మి, విజయ్ గోలి, అనిల్ దార్వేముల, బషీర్, ఖాదర్ బాషా, అబ్దుల్ హకీం జానీ తదితర కవులు శ్రీశ్రీగురించి, శ్రీశ్రీ సాహిత్యం గురించి కవితలు విన్పించారు. అనంతరం ముఖ్యఅతిథి షేక్ కరిముల్లాను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## ఆదిరెడ్డి కుటుంబానికి టిడిపి అండగా నిలుస్తుంది

### కాకినాడ జిల్లా పార్లమెంటు టిడిపిఅధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, హరీష్ బాలయోగి

**రాజమహేంద్రవరం బ్యూరో, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:** ఆదిరెడ్డి అప్పారావు, వాసు కుటుంబానికి అన్ని విధాలా తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని కాకినాడ జిల్లా పార్లమెంటు టిడిపీ అధ్యక్షులు జ్యోతుల నవీంకుమార్, అమలాపురం పార్లమెంటు టిడిపి ఇంచార్జి హరీష్ బాలయోగి అన్నారు. ఆదిరెడ్డి భవానిని పరామర్శించి అధైర్యపడవద్దని అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం సిఐడీ కార్యాలయం వద్దకు చేరుకుని పరిస్థితిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నేతలు ఆదిరెడ్డి అప్పారావు, వాసులది అందరికీ తెలిసిన చిట్‌ఫండ్ వ్యాపారమేనని రాజమండ్రిలో బలమైన నాయకుడుగా ఆదిరెడ్డి కుటుంబం నిలుస్తుండటంతో చూసి ఓర్వలేక అక్రమ అరెస్టులు చేసారని విమర్శించారు. అరెస్టులతో ప్రజాభిమానాన్ని విడదీయలేరని దుయ్యబట్టారు. సీఎం జగన్ అభివృద్ధిని ప్రక్కన పెట్టి ప్రతిపక్ష నేతల అరెస్టులతోనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని డైరక్షన్ అంతా సజ్జలతోనే నడుస్తోందని జగన్ రెడ్డికి హోంమంత్రికి పాలనతో సంబంధం లేదని అంతా సజ్జలమయం అన్నారు. చంద్రబాబు, లోకేష్ సభలకు వస్తున్న జనాన్ని చూసి ఓర్వలేకే అక్రమ అరెస్టులతో భయపెట్టాలని జగన్‌రెడ్డి ఆలోచన అని ఆరోపించారు. నవీన్ వెంట కాకినాడ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కోర్పు సాయితేజ, తదితరులు ఉన్నారు.



# మహేష్ 28 మూవీ తాజా అప్‌డేట్



టాలీవుడ్ స్టార్‌హీరో మహేష్‌బాబు హీరోగాయంగ్ అండ్ లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల, స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే హీరోయిన్లుగా ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే.. మహేష్ కెరీర్‌లో ఇది 28వ చిత్రం.కాగా దర్శకుడు త్రివిక్రమ్ , మహేష్‌ల నుంచి హ్యాట్రిక్ మూవీ కావటంతో భారీ అంచనాలు నెలకొన్నాయి.. రీసెంట్‌గా యంగ్ నిర్మాణ నాగవ ంశీ కూడ సాలిడ్ అప్‌డేట్ అందించటంతో ఈచిత్రానికి సంబంధించి నెక్ట్స్ అప్‌డేట్‌పై అంచనాలు నెలకొన్నాయి.... మే లో రానున్న టీజర్‌పై అయితే ఇపుడు మరోక్రేజీ బజ్ నడుస్తోంది.. మేకర్స్ ఈ వీడియో ట్రీట్‌నుసుమారు 40 సెకన్ల పాటు కట్ చేశారని తెలిసింది.. త్రివిక్రమ్ మార్క్ నుంచి ఇప్పటి వరకు వచ్చిన ఏ టీజర్, గ్లింప్స్ కూడ డిజప్పాయింట్ చేయలేదు.. అదేరేంజ్‌లో ఈ వీడియోకూడ ఉంటుందని తెలిసింది..

# అక్కినేని అమల స్పందన



యువ నటుడు అఖిల్ అక్కినేని నటించిన తాజా స్పైయాక్షన్ థ్రిల్లింగ్ మూవీ ఏజెంట్.. సాక్షివైద్య హీరోయిన్‌గా నటించింది... ఈ మూవీని స్టైలిష్ సినిమాల దర్శకుడు సురేందర్‌రెడ్డి తెరకెక్కించగా, సురేందర్2 సినిమాస్‌తో కలిసి ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర పాన్‌ఇండియా స్థాయిలో నిర్మించారు.. మొదటి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర ్పరచిన ఏజెంట్ మూవీ భారీస్థాయిలోప్రేక్షకులముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. విడులైన మొదటి షో నుంచి మిక్స్డ్ టాక్ అందుకుంది.. ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ కూడ ఈ మూవీపై ఒకింత ట్రోల్స్ సోషల్ మీడియాలో నడస్తుండటంతో వీటిపై అక్కినేని అమల తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా స్పందించారు. ' ఏజెంట్ సినిమా చూశాను.. సినిమాను ఎంతో ఎంజాయ్ చేశాను.. నిజానికి సినిమాలో లోపాలు ఉన్నప్పటికీ ఓపెన్ మైండ్‌తోకనుక చూస్తే తప్పకుండా మీరు ఆశ్చర్యపోతారు.. నేను చూసిన సినిమా థియేటర్ మహిళా ప్రేక్షకులతో నిండిపోయింది..యువతులు, మహిళలు, వృద్ధులు తమ కుటుంబంతో వచ్చి సినిమాను చూస్తున్నారని పేర్కొన్నారు.

## 'మిస్ శెట్టి... మిస్టర్ పోలిశెట్టి' టీజర్

మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్స్ కాంబినేషన్‌లోవచ్చేసినిమాలపై ప్రేక్షకుల్లోవిపరీతమైన ఆసక్తి ఉంటుంది.. బాహుబలి మూవీతో ప్రపంచ వ్యాప్తంగా క్రేజ్ సంపాదించుకున్న స్వీటీ బ్యూటీ అనుష్కశెట్టి తక్కువ సినిమాలతోనే ఎక్కువ గుర్తింపుతెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి కాంబినేషన్‌లో



వస్తున్న మిస్ శెట్టి మిస్టర్‌పోలిశెట్టి చిత్రంపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. యువీ క్రియేషన్స్ బ్యానర్‌లో రూపొందిన ఈచిత్రానికి పి. మహేష్‌కుమార్ దర్శకుడు.. రీసెంట్‌గా విడుదల చేసినీ మూవీ టైటిల్, ఫస్ట్‌లుక్‌పోస్టర్.. ఫస్ట్ లిరికల్ సాంగ్‌కు మంచి స్పందన వచ్చింది.. లేటెస్ట్‌గా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి మూవీ టీజర్‌ను శ్రీనిధి కాలేజ్ ఇంజనీరింగ్ విద్యార్థుల మధ్య విడుదల చేశారు.. ఈ మూవీ ఒక చెఫ్ , ఒక స్టాండప్ కమెడియన్ మధ్య సాగే కథగా అల్‌రెడీ చెప్పారు. టీజర్‌లో దాన్ని మరింత ఎంటర్‌టైనింగ్‌గా చూపించారు.. రవిళి పాత్రలో నటించిన అనుష్క ప్రొఫెషల్ చెఫ్. పెళ్లి అటే ఇష్టం ఉండదు.. ఆ విషయంలో ఫ్యామిలీ సపోర్ట్ కూడ ఉంటుంది.. ఇటు పేరెంట్‌కు ఇష్టం లేకపోయినా స్టాండప్ కమెడియన్‌గా స్టాండప్ కమెడియన్‌గా రాణించాలని ప్రయత్నించే మరో కుర్రాడు.. ఈ ఇద్దరకీ అనుకోకుండా పరిచయమై ఆ పరిచయం స్నేహంగా మారుతుంది..మరి ఆ స్నేహం ఏ తీరాలకు చేరిది అనేది తెలియాలంటే సినిమాను చూడాల్సిందే అంటున్నారు. మొత్తంగా టీజర్ చాలా ఇంప్రెసివ్ గా ఉందన్నారు.. ఓ కొత్త అనుభూతి మాత్రం ఈటీజర్‌తో కలుగుతుందని అంటున్నారు.

## ఆశీర్వదించిన ప్రేక్షకులకు థాంక్స్: సాయిధరమ్‌తేజ్

సుప్రీమ్ హీరో సాయి ధరమ్‌తేజ్ హీరోగా నటించిన మిస్టికల్ థ్రిల్లర్ విరూపాక్ష.. సంయుక్తా మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. కార్తీక్ దండు దర్శకత్వంవహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై బాపినీడు.బి సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందించారు.. ఏప్రిల్ 21న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బ్లాక్‌బస్టర్ అందుకుంది.. ఈసందర్భంగా యూనిట్ ఆదివారం థాంక్స్‌మీట్ నిర్వహించింది.. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, థాంక్స్ అని చెప్పటంలో తెలియని ఆనందం ఉందన్నారు.. మా సక్సెసలోపార్టిసిపేట్ చేసిన దిల్‌రాజుగారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో ప్రతి ఆర్టిస్టు, టెక్నీషియను ఆడియెన్స్ మెచ్చుకుంటున్నారని అన్నారు. అజనీష్ సంగీతం, శ్యామ్ దత్ ఫొటోగ్రఫీ సమా ప్రతి ఒక్క క్రాఫ్ట్‌ను



అప్రిసియేట్ చేస్తున్నారని తెలిపారు. మా సినిమాను సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. డిస్ట్రిబ్యూటర్లు ప్రవీణ్, తులసీ, తేజ, దిల్‌రాజు గార్లకు స్పెషల్ థాంక్స్ అన్నారు. ప్రతి విషయంలో నాకు అండగా నిలబడుతున్న సతీష్ కొప్పిరెడ్డి, సతీష్ బొట్టగారు అండగా నిలబడ్డారని అన్నారు.. నా పర్సనల్ డ్రైవర్ నాగికి థాంక్స్ అన్నారు. సినిమా చేసే సమయంలో నాకు మాట సరిగ్గా రాలేదని, ఆ సమయంలో నాకు సహనటీనటులందరూ ఎంతగానో హెల్ప్ చేశారన్నారు. మా అమ్మగారికి, డైరెక్టర్ కార్తీక్ అమ్మగారికి థాంక్స్ అన్నారు. ఈసినిమాను మే 5న హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నామని, అలాగే మే12న కన్నడలో రిలీజ్ చేస్తున్నామన్నారు. ఆందరూ ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నామని పేర్కొనాన్రు. చిత్ర నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, ఈసినిమాను నమ్మి మేం సినిమా చేస్తే మాలాగే సినిమాను నమ్మి డిస్ట్రిబ్యూటర్లు అందరూ డిస్ట్రిబ్యూట్ చేశారని అన్నారు. ఇంత పెద్ద సక్సెస్‌చేసిన మా టీంకు ఆడియెన్స్‌కు థాంక్స్ అన్నారు. చిత్ర సమర్పకుడు బాపినీడు. బి, చిత్ర దర్శకుడు కార్తీక్ చందు, దిల్‌రాజు, హీరోయిన్ సంయుక్తా మీనన్, పలువురు డిస్ట్రిబ్యూటర్లు వెస్ట్ గోదావరి–ప్రవీణ్, గుంటూరు–వివింఆర్, కర్ణాటక–ఆదత్యరెడ్డి, ఓవర్‌సీస్– తేజ, ఇంకా కృష్ణ, సాయిబాబాతోపాటు నటీనటులు, సాంకేతిక నిపుణులు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకట్ హీరోగా క్రైమ్‌థ్రిల్లర్ ప్రారంభం

మైత్రీ ఆర్ట్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కుతున్న సినిమా ఆదివారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. రాజ్ తాళ్లూరి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రం పూజాకార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా నటుడు ఆలీ, నిర్మాత రామ్‌తాళ్లూరి, దర్శకుడు వైవిఎస్ చౌదరి , వేణు ఉడుగుల, శివ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. ఈచిత్రం




ప్రారంభోత్సవంలో సుచిరిండియా కిరణ్ క్లాప్ ఇవ్వగా, దర్శకుడు వేణు ఉడుగుల కెమెరా స్విచ్చాన్ చేశారు.. తొలి సన్నివేశానికి వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహించారు.. క్రైమ్ కామెడీ థ్రిలర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబో తోంది.. ఈసినిమాలో హీరో వెంకట్, రవిందర్‌రెడ్డి, ఆదిత్య, మహేష్ చిట్ట, వెంకట్, వేద్విక, చాందిని రావ్, శుభశ్రీ నటిస్తున్నారు.. త్వరలో టైటిల్ , ఫస్ట్‌లుక్‌ను యూనిట్‌ను రివీల్ చేయనుంది.. ఈసందర్భంగా దర్శకుడు రాజ్ తాళ్లూరి మాట్లాడారు.. మంచి కాన్సెప్టుతో అందరికీ నచ్చే సినిమాతో మీ ముం దుకు వస్తున్నానని అన్నారు. ఈనెల 10 నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుందని అన్నారు. నిర్మాతలు ప్రవీణ్ రెడ్డిగారు వాసుదేవగార్ల సహకారం మరువలేనిదన్నారు.. నిర్మాత ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ, దర్శకుడు రామ్‌తాళ్లూరి మంచి స్క్రిప్టు చెప్పారని, ఈ కథ నచ్చి వెంటనే సినిమా చేద్దామని అన్నానన్నారు.. ప్రేక్షకులుఎపుడూ మంచి సినిమాలను ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. అందరికీ నచ్చే సినిమాతో మీ ముందుకు వస్తున్నామన్నారు.



## ఇన్‌స్టాలో రికార్డు

టాలీవుడ్ స్టార్ హీరోయిన్లలో రష్మిక మందన్న కూడ ఒకరు.. ప్రస్తుతం వరుసగా తెలుగుతోపాటు ఇతర భాషల్లో మంచి అవకాశాలతో దూసుకెళ్తోంది... ప్రస్తుతం తెలుగుతోల రెయిన్‌బో అనే లేడీ సెంట్రిక్ మూవీతోపాటు అల్లు అర్జున్‌తో పుష్ప ది రూల్ మూవీ చేస్తున్నారు.. మొదటి నుంచిఅన్ని సోషల్‌మీడియా మాధ్యమాల్లో కూడ అకౌంట్స్ కలిగి ఉన్న రష్మిక తరచూ తన సినీ, వ్యక్తిగత విషయాలను అభిమానులు, ప్రేక్షకులతో షేర్ చేసుకుంటూ ఉంటుందనే సంగతి విదితమే.. విషయానికొస్తే.. తాజాగా రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో మొత్తంగా 38 మిలియన్ ఫాలోవర్స్‌ను దక్కించుకుని రికార్డు నమోదుచేసింది.. ఇండియాలోని అత్యధిక ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్ కలిగిన హీరోయిన్లలో ఒకరిగా రికార్డు సొంతం చేసుకుంది.. దీంతో ఆమెను అభిమానులు, ప్రేక్షకులు ప్రత్యేక శుభాబినందనలు తెలియజేస్తున్నారు.

## హైస్కూల్‌లో ఇబ్బందులు పడ్డా...

బాలీవుడ్‌లో స్టార్‌హీరోయిన్‌గా ఎదిగిన ప్రియాంక చోప్రా ఆ తర్వాత హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌ల్లో నటించి మంచిపాపులారిటీని సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే..ఇపుడామె గ్లోబర్ స్టార్‌గా ఉంది కూడ.. ప్రస్తుతం పాన్‌వరల్డ్ గుర్తింపుకూడ ఉంది.. హాలీవుడ సిరీస్‌ల ద్వారాస్టార్ ఇమేజ్ సొంతంచేసుకున్న ఈ బ్యూటీ పూర్తిగా అమెరికాలో సెటిలైంది.. సింగర్ నిక్ జోనస్‌ను వివాహం చేసుకుని అక్కడే ఉంటోంది.. కాగా అక్కడ ఇటీవల ఓ వెబ్‌సిరీస్ ప్రమోషన్‌లో భాంగా ఒక ఇంటర్వ్యూలో తన చిన్ననాటి



జ్ఞాపకాలను పంచుకుంది.. ఒకపుడు చదువుకునేందకు వెళ్లి సమయంలో అక్కడ చాలా కష్టాలు ఎదుర్కొన్నట్టు వెల్లడించింది.. హైస్కూల్ విద్యకోసం అమెరికా వెళ్లాను. వెళ్లిన కొత్తలో తాను చాలా ఇబ్బందులుపడ్డాను.. ముఖ్యంగా అక్కడివారితోఎలా మెలగాలో తెలియక ఒంటరితనం ఎదుర్కొన్నాను... అక్కడ ఎవరూ పరిచయం అవ్వకపోవటంతోరకరకాలుగా భయాలుండేవి.. క్యాంటీన్ వెళ్లి ఫుడ్ ఎలా తీసుకోవాలో తెలిసేదికాదు.. దాంతో వెండింగ్ మిషన్‌లో స్నాక్స్‌ను తీసుకుని వాటిని బాత్‌రూమ్‌లో కూర్చొని తినేసి ఆ తర్వాత క్లాస్‌కు వెళ్లేదాన్ని.. చాలా రోజులపాటు నాకు వేరే వారితోపరిచయం అవ్వకపోవటంతో ఒంటరిగానే ఉండేదాన్ని.. నాలుగు వారాల తర్వాత ప్రతివిషయాన్ని జాగ్రత్తగా పరిశీలించి ఆ తర్వాత స్కూల్‌లో పరిచయం చేసుకోవటం మొదలు పెట్టాను.. అంటూ చెప్పుకొచ్చింది.. ఇంకా చెబుతూ,, కొందరు స్నేహితులు లేట్ నైట్ పార్టీ అని, పబ్‌లంటూ వెళ్లేవారు. వారితో పాటు నన్ను పిలిచినా కూడ మా ఫ్యామిలీలో అలాంటివి ఒప్పుకోరు అంటూ.. వాటిని తప్పించుకునేదాన్ని..అంటూ పిసి తెలిపింది..

# పూణేలో సీతమ్మ అమ్మవారికి కృతిసనన్ పూజలు

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా రామాయణం ఆధారంగా ప్రస్తుతం ఓం రౌత్ తెరకెక్కించిన గ్రాండియర్ మైథలాజికల్ మూవీ 'ఆదిపురుష్'... ఈ మూవీలో రాఘవగా ప్రభాస్ నటిస్తున్నారు.. సీతగా కృతిసనన్ నటిస్తోంది.. అలాగే లంకేశ్‌గా బాలీవుడ్ హీరో సైఫ్ ఆలీఖాన్ నటిస్తున్నారు.. ఇటీవల రిలీజ్ అయిన ఆదిపురుష్‌టీజర్, రెండు బిగ్ సాంగ్స్ అందరినీ ఆకట్టుకోగా,, అవి సినిమాపై భారీ అంచనాలు పెంచేశాయి... తాజాగా సీతా నవమి పురస్కరించుకుని ఇందులో సీతగా



నటించిన కృతిసనన్, ప్రత్యేకంగా పూణే లోని సీతమ్మతల్లి ఆలయాన్ని సందర్శించి ఆశీస్సులు అందుకుంది. .తమ మూవీ యూనిట్ మొత్తం కూడ ఆదిపురుష్ కోసం ఎంతో కష్టపడిందని, తప్పకుండా జూన్16న గ్రాండ్ లెవల్లో పలు భాషల్లో రిలీజ్ కానున్న ఈమూవీ అందరినీ ఆకట్టు కుంటుందని ఆమె పేర్కొంది. ఈచిత్రాన్ని రిట్రో ఫైల్స్, టిసిరీస్ సినిమాస్ సంస్థలు ప్రతిష్టా త్మకంగా నిర్మిస్తున్నాయి.

## ఆ రేంజ్‌లో 'నరకాసుర' ఉంటుంది...

సుముఖ క్రియేషన్స్, ఐడియల్ ఫిలిం మేకర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నరకాసుర.. పలాస ఫేమ్ రక్షిత్ హీరోగా నటించిన ఈ మూవీ టీజర్ ను శనివారం టీజర్ ద్వారా లాంచ్ చేయటం జరిగింది.. ఈసంద్భంగా కొనియోగ్రాఫర్ విజయ్ యాక్షన డైరెక్టర్ రాబిన్ సుబ్బు మాట్లాడుతూ, ఇక్కడికి వచ్చిన ముఖ్యఅతిథులందరికీ సమస్కారమన్నారు. రక్షిత్‌తో పలాస మూవీ చేశానని, ఆ మూవీ లాగానే ఈసినిమా కూడ చాలా పెద్దవిజయం సాధిస్తుందని అనుకుంటున్నామన్నారు. మాకు



ఈ అవకాశం కల్గించిన సెబాస్టియన్ గారికి థాంక్స్ అన్నారు.. కార్యక్రమంలో శ్రీనిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ, హీరో ంక్షిత తండ్ర పాత్రధారి ప్రసాద్ మాట్లాడారు.. మేకింగ్ టైమ్‌లో అందరం బాగా కష్టపడ్డారని, ఈమూవీలోపార్ట్ అయిన ప్రతి ఒక్కిరికీ పేరుపేరు.నా ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమంలో ప్రసాద్,హీరోయిన్ సంగీర్కన మరో హీరోయిన్ అపర్ణ తిదతరులుమాట్లాడారు. ఇంకా నటుడు చరణ్‌రాజ,నటుడు శ్రీమాన్, దర్శకుడ సెబాస్టియన్., హీరో రక్షిత్ ముఖ్యఅతిథిగా వైవిఎస్ చౌదరి, అతిథి సెంథిల్‌కుమార్, దామోదర ప్రసాద్ మాట్లాడారు.. తెలుగుతోపాటు హిందీ, తమిల, మలయాళ, కన్నడ భాషల్లో త్వరలోవిడుదల కాబోతోంది.

# 'కల్యాణమస్తు' ట్రైలర్ రిలీజ్

శేఖర్ అయాన్ వర్మ, వైభవిరావ్ హీరోహీరోయిన్లుగా ఓసాయి దర్శకత్వంలో చేస్తున్న సినిమా కళ్యాణమస్తు.. ఇదివరకే ఈ లవ్ అండ్‌యాక్షన్ చిత్రం నుంచి వచ్చిన ప్రతి కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రం నుంచి ఇదివరకే వేసవికాలం అనేపాటను విడుదల చేశారు.అలరాజు లిరిక్స అందించారుఎ.. ఈ పాటను యాజిన్, నజీర్ అదితి బావరాజు ఆలపించారు.. ప్రస్తుతం తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ నటుడు శివబాలాజీ లాంచ్ చేశారు.. అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రెజెంట్ చేశారు.. ట్రైలర్ మొదటి నుంచి



చివరి వరకు ఆసక్తికరంగా ఉంది.. అద్భుతమైన విజువల్స్‌తో క్యూట్ లవ్ స్టోరీతో కమర్షియల్ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి... ఓ సాయి దర్శకత్వంలో రాబోతున్న ఈసినిమాను బోయపాటి రఘుబాబు నిర్మించారు.. ఆర్‌ఆర్ ధ్రువన్ సంగీతం అందించారు. ఈసినిమాకు మల్లికార్జున్ నరగాని సినిమాటోగ్రఫీ అందించారు.. కల్యాణమస్తు సినిమాను మే 12న విడుదల చేయనున్నారు.. డైరెక్టర్ ఓసాయి మాట్లాడుతూ, ఈసినిమా అవకాశం కల్పించిన ప్రొడ్యూసర్ బోయపాటి రఘుబాబు, శేఖర్‌గార్లకు కృతజ్ఞతలు అన్నారు. శివబాలాజీ మాట్లాడుతూ, ఈట్రైలర్ చాలా బాగుందన్నారు. ఈసినిమాలో ప్రతి ఒక్క టెక్నీషియన్ వారి ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. అంతేకాకుండా నటీనటులు మంచిగా పెర్ఫార్మ్ చేశారన్నారు.. కార్యక్రమంలో కాశీ విశ్వనాథ్, హీరోయిన్ వైభవిరావ , హీరో శేఖర్ వర్మ తదితరులు మాట్లాడారు.

## 'రెయిన్‌బో' ఫస్ట్‌షెడ్యూల్ కంప్లీట్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, శాకుంతల ఫేమ్ దేవ్ మోహన్ ప్రధానపాత్రల్లో తెరకెక్కుతున్న చిత్రం రెయిన్‌బో... ఫిమేల్ సెంట్రిక్ మూవీగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈ రొమాంటిక్ ఫాంటసీ డ్రామా మూవీని నూతన దర్శకుడు శాంతరూపన్ తెరకెకి ్కస్తున్నారు.. డ్రీమ్



వారియర్స్ బ్యానర్‌పై ఎస్‌ఆర్ ప్రకాష్, ఎస్‌ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.. కెఎం భాస్కరన్ ఫొటోగ్రఫీ అందిస్తున్నారు.. విషయం ఏంటంటే.. ఇటీవల ప్రారంభమైన రెయిన్‌బో ఫస్ట్‌షెడ్యూల్ పూర్తిఅయినందని మేకర్స్‌తాజాగా రష్మిక మందన్న తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్‌చేశారు.. తాము షూటింగ్ చేసిన పలు ప్రాంతాల్లో నెట్‌వర్క్ సమస్యల కారణంగా కొన్నాళ్లుగా సోషల్‌మీడియా లో యాక్టివ్‌గా ఉండే అవకాశం లేకుండా పోయిందని ఆమె తెలిపారు. తొలి షెడ్యూల్‌లో రెయిన్‌బో టీం అందించిన సపోర్ట్ తాను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. హీరో దేవ్ మోహన్‌తో కలిసి పలు పిక్స్‌తోపాటుతన షూట్ లొకేషన్ ఫిక్స్‌ను ఆమె పోస్ట్‌చేశారు.. త్వరలో మూవీకి సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ రానున్నాయి.

# మహిళా సాధికారత, స్వేచ్ఛకు..



**నిన్న మొన్నటి దాకా ఝుంఝును ప్రాంతంలో ఆడపిల్లలు ఇంటి నాలుగ్గోడలకే పరిమితమయ్యేవారు. ఆ సంప్రదాయ భావాలను బద్దలుకొడుతూ క్రీడాకారిణులుగా సత్తా చాటుకుంటున్నారిప్పుడు. ఇక్కడికి 70 కిలోమీటర్ల దూరానున్న లాంఫీర్‌లో హాకీని క్రికెట్‌తో సమానంగా చూస్తారు. కనీసం ఇరవైమంది అమ్మాయిలు హాకీ స్టిక్స్‌తో కనిపిస్తుంటారు. ఇది మహిళా సాధికారతకు, స్వేచ్ఛకు సంకేతమనే చెప్పాలి. ఇందులో మెచ్చుకోదగ్గ సంగతేమంటే వీళ్లెవరూ సంపన్నులు కాదు. రైతు కుటుంబాలకు చెందినవారే. ఇంతకీ ఈ మార్పెలా సాధ్యమైందంటే.. ఆ ఘనత లాంఫీర్ సర్పంచ్ నీరూ**

యాదవ్‌దే. ఇక్కడ ఆడ పిల్లలను స్వేచ్ఛగా తిరగనివ్వరు. చిన్నతనంలోనే పెళ్లి చేసేస్తారు. అమ్మాయిలకు ఆడుకునే అర్హత కూడా లేదన్నట్టు బయటకు రానివ్వరు. మూడేళ్ల క్రితం ఈ గ్రామానికి సర్పంచ్ అయిన నీరూ ఈ సంప్రదాయాన్ని మార్చాలనుకుంది. 'చక్ దే ఇండియా' చిత్రమే అందుకు ప్రేరణ. గతేడాది రాష్ట్రప్రభుత్వం అధ్వర్యంలో రూరల్ ఒలింపిక్స్ జరగబోతున్నప్పుడు కొందరు ఆడపిల్లలు నీరూని కలిశారు. 'హాకీ జాతీయ క్రీడ అంటారుగా! అది నేర్చుకోవాలనుంది. అబ్బాయిలేనా, మేమెందుకు ఆడకూడదు?' అనడిగారు. నీరూకి తన బాల్యం కళ్లముందు మెదిలింది. ఆమె తండ్రి ప్రధానోపాధ్యాయుడు తల్లి టీచర్. అయినా తనకు నచ్చిన ఆటలు ఆడలేకపోయింది. ఇప్పటికైనా మార్పు రావాలనుకుంది. వెంటనే హాకీ క్రీడకు ప్రణాళిక రచించింది. కానీ హాకీ కిట్లు, లేవు. అనుకున్నది సాధించేందుకు సర్పంచ్‌గా తన రెండేళ్ల జీతాన్ని వినియోగించింది. కిట్లు, కర్రలు, డ్రెస్సులు కొనుగోలుచేసింది. ఊళ్లో ఆటస్థలం లేనందున 8 కిలోమీటర్ల దూరానున్న సంఘానియా విశ్వ విద్యాలయానికి పిల్లల్ని స్వయంగా తీసుకెళ్లి ఆడే ఏర్పాటు చేసింది. వాళ్ల సంరక్షణ అంతా ఆమెదే. అంతేకాదు, హాకీ నేర్పడానికి కోచ్‌కి జీతం కూడా ఆమే చెల్లించింది. ఆ ప్రయత్నం వృథాపోలేదు. సత్ఫలితాలొచ్చాయి. గత ఏడాది రూరల్ ఒలింపిక్స్‌లోనూ జిల్లా స్థాయి గుర్తింపు వచ్చింది. కానీ ఇదంతా తేలిగ్గా సాధ్యమైన వ్యవహారమేం కాదు. నీరూ అమ్మాయిలను ప్రోత్సహించడంతో బాటే కొన్ని సార్లు వారితో కలిసి హాకీ ఆడుతుంది. వారి తల్లిదండ్రులను ఆటస్థలానికి రప్పిస్తుంది. మొదట్లో చాలామంది ఆడపిల్లలకు హాకీ అవసరమా అనేవారు. ఝుంఝును జిల్లా బాలికలు చదువులో ముందున్నట్లు క్రీడల్లోనూ ఉండాలనుకుంది. వాళ్లు హాకీలో రాణిస్తారంటూ తల్లిండ్రులను ఒప్పించేది నీరూ పట్టుదలతో అమ్మాయిలు నిర్బంధాలు లేకుండా, స్వేచ్ఛగా హాకీ ఆడగలిగారు. 'నా ప్రయత్నంతో చాలామంది అమ్మాయిలు మైదానానికి వెళ్లడానికి మొగ్గు చూపుతున్నారు. కొత్తపిల్లలు దెబ్బలు తగులుతాయని భయపడుతుంటే తల్లిదండ్రులే ప్రోత్సహించేంతగా మార్పొచ్చింది. బాగా ఆడుతున్నవారిని ఆదర్శంగా చూపిస్తూ ధైర్యం చెబుతూ ప్రేరేపిస్తున్నారు. 'నా భర్త ఇంజినీరు, మాజీ ఆర్మీ ఆఫీసరు. ఆయన మద్దతు ఉండబట్టే నేనిదంతా చేయగలుగుతున్నాను. పిల్లల ఆటతీరును మెరుగుపరచమే కాకుండా ఊళ్లో పెద్ద హాకీ టోర్నమెంట్‌ను నిర్వహించే పనిలో నిమగ్నమయ్యాను. దీనివల్ల చాలామంది అమ్మాయిలు జాతీయ స్థాయికి చేరే అవకాశముంది. క్రీడలను కెరియర్‌గా చేసుకోగలుగుతారు. దృఢసంకల్పం ఉంటే విజయం తథ్యం' అంటారు నీరూ. ❑



# షాంపూ వాడుతున్నారా..



**షాంపూతో తలస్నానం చేసేసి,** కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య..జుట్టు శుభ్రపడి పోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...

**చుండ్రు మాయం...**

గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది. రాలదుకూడా.

**పెరుగుదల మొదలిలా....**

జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్టిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితి లోకి వస్తాయి. జుట్టు కూడా పెరుగుతుంది. ❑

# స్నేహితులతో ఒత్తిడి అదుపు..



స్నేహితురా లుంటే కష్టం తీరి నట్టే.. పెద్దా, చిన్నా అని లేకుండా ఇప్పుడు దాదాపుగా అందరినీ బాధిస్తున్న సమస్య ఒత్తిడా దీనిని అదుపులో ఉంచడం అదుపులో ఉంచడం ఎలా అన్న అంశంపై నిల్లినాయిస్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పరిశోధనలు జరుగుతున్నాయి. ఈ పరిశోధనల్లో భాగంగా మహిళలు తమ ఒత్తిడిని అదుపులో ఉంచుకునే విధానం శాస్త్రవేత్తల్ని బాగా ఆకర్షించిందట. అదేంటో తెలుసా? మహిళలు తమకే కష్టం వచ్చినా మగవాళ్ల మాదిరిగా కోప్పడ్డమో, మనసులోనే ఉంచుకుని కుంగిపోవడమో చేయడం తనకు దగ్గరా ఉండే ఓ స్నేహితురాలితో ఈ విషయాన్ని పంచుకునే ప్రయత్నం చేస్తారట. ఇలా స్నేహితురాలితో పంచుకునే ప్రయత్నం చేస్తారట. ఇలా స్నేహితురాలితో పంచుకోవడం వల్ల ఒత్తిడి ఎదురయినప్పుడు విడుదలయ్యే కార్టిసాల్ స్థాయిలు అదుపులో ఉంటున్నాయని తేలింది. అయితే మగవాళ్లలో కూడా ఎక్కువమంది స్నేహితులు ఉన్నవారిలో ఆక్సిటోసిన్ అనే ఒత్తిడి నియంత్రణ హార్మోన్ విడుదల అవుతుందట. మొత్తం మీద ఓ మంచి స్నేహితురాలు, లేదా స్నేహితుడు వల్ల ఒత్తిడి అదుపులో ఉంటుందని తేలింది. ❑

# దొండకాయ ఉల్లికారం



**కావలసిన పదార్థాలు :**

దొండకాయలు– పావుకిలో, పెద్ద ఉల్లిపాయలు–2, జీలకర్ర– 1 టీస్పూను, ఎండుమిర్చి–4, నూనె–2, టేబుల్ స్పూన్లు, పసుపు–చిటికెడు, శనగపిండి–2 టేబుల్ స్పూను, ఉప్పు–రుచికి సరిపడా.

**తయారుచేసే విధానం :** దొండకాయలకు (ఉల్లికారం కూర్చడానికి అనుకూలంగా) నిలువుగా గాట్లు పెట్టుకోవాలి. జీలకర్ర, ఎండు మిర్చి, ఉల్లిపాయ ముక్కలి నూనెలో వేగించి ముద్దలా నూరుకోవాలి. పసుపు, ఉప్పు, ఉలిలపాయ మిశ్రమంగా బాగా కలిపి దొండకాయల్లో కూరాలి. తర్వాత కూరిన దొండకాయల్ని నూనెలో సన్నని మంటపై ఉడికించాలి. దించేముందు శనగపిండి చల్లి మరో 5 నిమిషాలు ఉంచి దించేయాలి. ❑

# అందమైన తినుబండారాల సోఫాలు





ఆపిల్, కొబ్బరి చిప్ప, పుచ్చకాయ, చీజ్‌ముక్క.. భలేగున్నాయే అనుకుంటున్నారా? ఇవన్నీ నయా సోఫాలు, ఇంటికి కొత్త అందాన్ని ఇస్తూనే ఆకర్షించేలా చేయాలన్న ప్రయత్నమే ఇది. బాగున్నాయి కదూ మీకూ నచ్చాయా తెచ్చేసుకోండి మరి.











**చెలి చిట్కా**



గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑

# సంస్థల తీరు తెలిసే మార్గం..

ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్ చదువుకుంటూనే సంస్థల తీరును తెలుసుకోగల మార్గాలు. వీటిని రెజ్యూమెకు అదనపు వెయిటేజీని ఇచ్చే మార్గాలుగానే భావించొద్దు. ఎందుకంటే ఇవి కెరియర్‌ను నిర్మించుకునే మార్గాలు కూడా కాబట్టి..



- సంస్థనీ కళాశాలగానే భావించొద్దు. వెళ్లి కూర్చుంటే చాలు.. నేర్పుతారన్న భావనా వద్దు. తెలియని విషయమేదైనా నేరుగా వెళ్లి తెలుసుకోండి. అమ్మాయిలు.. ఏమనుకుంటారోనని వెనకాడొద్దు. ఇచ్చిన పనిని ఉత్సాహంగా సమయానికి పూర్తి చేయండి. మొత్తంగా ఉద్యోగంలానే భావించండి.
- చాలామంది వీటిని సెలవుల్లోనే ఎంచుకుంటారు. కళాశాలకు వెళుతూనే చేస్తుంటే ఆ వివరాలను సంస్థకు తెలియ జేయండి. నేర్చేకోవాలన్న ఆరాటంలో చదువునూ నిర్లక్ష్యం చేయొద్దు. రెంటినీ సమన్వయం చేసుకోవాలి.
- నిపుణుల, అనుభవజ్ఞులతో పనిచేసే అవకాశం ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్‌లతో దొరుకుతుంది. వాళ్లతో పరిచయం పెంచుకోండి. అలాగని వాళ్ల సమయాన్ని వృథా చేయొద్దు. వాళ్ల పని, హోదా మొదలైనవి తెలుసుకోండి. తర్వాత కనిపించినప్పుడుపలకరించినా సరి పోతుంది. కావాలంటే కెరియర్ పరమైన సందేహాలనూ అడగొచ్చు.
- ఇక్కడ మీ ఉద్దేశం నేర్చుకోవడమే. కాబట్టి, తెలియదు అనడానికి సందేహించొద్దు. అర్థం కాని విషయాలను ప్రశ్నించండి. పైగా ఇది ఎదుటి వారికి మీ ఆసక్తిని తెలియ జేస్తుంది. ❑

# పట్టు చీరెల జాగ్రత్తలు..



**పండుగలు వరుసగా వస్తుంటాయి. ప్రతి కార్యక్రమానికీ చీర తీసి కట్టేస్తాం. అలా అన్ని చీరలను ప్రతిసారి వాష్‌చేయనవసరం లేదు. దుస్తుల నాణ్యత దెబ్బతినకుండా ఉండేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తే చాలు. అవి కెక్కువ కాలంమన్నుతాయి అదెలాగో చూద్దామ.**

కొత్త చీరలపై ఏవైనా మరకలు ఉంటే ఆ ప్రాంతం వరకే శుభ్రం చేయాలి. అలా కాకుండా చీర మొత్తాన్ని ప్రతిసారీ శుభ్రం చేస్తే రంగు, నాణ్యత రెండూ దెబ్బతింటాయి.

**లిక్విడ్‌లతో..** మార్కెట్‌లో దుస్తులు శుభ్రం చేసేందుకు రకరకాల లిక్విడ్‌సోప్‌లు దొరుకుతున్నాయి. నూలు వస్త్రాలకి వాటిని నేరుగా వాడొచ్చు. కానీ కొత్తవాటికీ ముందుగా చీర లోపలి భాగాన్ని లిక్విడ్ వేసిన నీళ్లలో ముంచి పరీక్షించండి. దాని వల్ల ఏ హాని లేదనిపిస్తేనే మొత్తం చీరకు వాడండి. ఎక్కువ మంది డిటర్జెంట్ పౌడర్, షాంపూలతో కొత్త చీరలను శుభ్రం చేస్తుంటారు. అలా చేసినప్పుడు గాఢత తక్కువగల ఉత్పత్తులను ఎంచుకోండి.

**చేత్తోనే మేలు...** షిఫాన్, జార్జెట్ చీరలను డెలికేట్ వాష్‌లో పెట్టి వాషింగ్ మెషిన్‌లో వేయొచ్చు . కనాఈ నాణ్యత, ఎంబ్రాయిడరీ, రంగులు తొందరగా పాడయ్యే అవకాశం ఉంది. కాబట్టి కొత్త చీరలు వేటినైనా చేత్తో శుభ్రం చేసేందుకే ప్రాధాన్యం ఇవ్వండి. రకరకాల రంగుల చీరలను ఒకటే బకెట్‌లో ఉంచి ఎప్పుడూ ఉతకకూడదు. ఒకదాని రంగు ఇంకొక దానికి అంటుకునే ప్రమాదం ఉంది. కొంత సమయమే కట్టిన వాటినైతే నీడలో కొంత సేపు ఆరబెట్టి మడత పెట్టి దాచుకోవచ్చు. ఫంక్షన్లు, డ్రైక్లీనింగ్ పట్టుచీరలకు, బాగా మెరిసే వాటికి మాత్రం చేయిస్తే సరిపోతుంది. కొన్ని ఖరీదుగల సిల్క్ చీరలను కూడా ఒదటిసారి డ్రైవాష్‌కి ఇవ్వండి. ఆ తర్వాత నుంచి ఇంట్లో శుభ్రం చేసుకోవచ్చు. పట్టుచీరలను ఒక్కసారి కట్టిన వెంటనే కాకుండా మూడు, నాలుగు సార్లు కట్టిన తర్వాతే క్లీనింగ్‌కి ఇవ్వాలి. కట్టిన వెంటనే ఆరబెట్టి, ఇంట్లోనే ఇస్త్రీ చేసుకొని దాచుకుంటే ఎక్కువ కాలం మన్నుతాయి.

**రంగులు పోకుండా. ...** ఎక్కువగా కాటన్ దుస్తులు నీళ్లలో ముంచగానే రంగు వదులుతాయి. అలా కాకుండా ఒక బకెట్‌లో కళ్లుప్పు వేసికరిగాక దాంట్లో పది నిమిషాలు దుస్తులు ఉంచిన తర్వాత ఉతకాలి. పైన ఎక్కువగా ఉన్న రంగు పోతుంది. తర్వాత నుంచి ఇక అవి రంగు వదలవు. మీకూ నచ్చాయి కదూ.

# భరతుడి భక్తి



**వాల్మీకి విరచిత** రామాయణ కావ్యంలో మానవలోకంలో వివిధ బంధాలు, వాటి విలువలు మనకు వివరించేలా ఉంటాయి. అయోధ్యాధీసుడైన దశరథమహారాజుకి, పుత్ర కామేష్ఠియాగంలో అగ్నిదేవుడి కృపతో కలిగిన నలుగురు కుమారులు శ్రీరాముడు లక్ష్మణుడు భరత, శత్రుఘ్నులు. అవతార పురుషుడైన, ఆదర్శమూర్తి, అయిన శ్రీరాముడు దశరధుని పెద్ద భార్య కౌశల్య తల్లి కాగా సమిత్రా సుతులు లక్ష్మణుడు,శత్రుఘ్నుడు. మూడవ భార్య కైక కుఆరుడు భరతుడుడిగా రామాయణం తెలిసిన వారందరికీ, విశ్వవిదితం. సోదర ప్రేమకు ప్రతీకలుగా ఈ నలుగురు ప్రసిద్ధులు. అన్నను వెన్నంటి, అనుక్షణం రాముని అనుసరించే లక్ష్మణు డు. 14 సం॥లు వనవాసకాలంలో భార్య ఊర్మిళను విడిచి సీతమ్మనే అమ్మగా ఎంచి, ఆమె ఒక సందర్భంలో ఆయనను దుర్భాషలతో, అనుమానించి, అవమానించినా, ఆమెను లక్ష్మణరేఖ రక్షణతో ఉంచి, అన్నావదినల క్షేమాన్ని కాంక్షించిన పుణ్య పురుషుడు. త్యాగశీలి లక్ష్మణుడు, అరణ్యవాసంలో నిద్రనే వదిలివేసి, సీతారాముల సన్నిధిలో ఉంటూ రావణ సోదరి. వారిని వేధించగా, సూర్పణఖ, ముక్కుకోసిన ముర్కోపి కూడా లక్ష్మణుడే. ఇక రామాయణంలో శ్రీరాముని మరో సోదరుడు భరతుడి ఘట్టం. అత్యంత ఆసక్తి కరం. దశరధుని మూడవ భార్య కైక కోరిక మేరకు ఆ మహారాజు ఆమెకు ఒసగిన రెండు వరాలలో మొదటగా, భరతుడిని అయోధ్య రాజుగా పట్టాభిషేకం, రెండవ వరంగా శ్రీరాముని అడవులకు పంపించడం, అరణ్య కాండలో ప్రధాన అంశం. ఆ సమయం లో భరతుడు అయోధలో లేకపోవడంతో ఆయనకు ఆ విషాద విషయం ఆలస్యంగా తెలుస్తుంది. పుత్రశోకంతో దశరధ మహారాజు మరణించగా అందుకు కారణమైన తల్లిని భరతుడు దూషించి తుదకు ఆమెను ఆవేశంతో వధించపూనుకుంటాడు. అంతట శ్రీరామ ప్రేమభరతుడిది. వెంటనే భరతుడు అడవులన్నే గావించి శ్రీరాముని ఉనికి తెలుసుకుని, తండ్రి మరణవార్త వినిపించి, ఆయనను అయోధ్యకు రాజుగా రమ్మని ప్రాదే యపడ తాడు. కాని పిత్రు వ్యాపరిపాలకుడైన శ్రీరాముడు భరతుని, అభ్యంథనను, తిరస్కరించి వేయడంతో రాముడు లేని రాజ్యం తనకు వద్దని, ఆయనను వనవాస అనంతరం అయోధ్యకు వచ్చేవరకూ అయోధ్య సింహాసనంపై ఉంచాలని రామపాదుకలు స్వీకరించి అవి తన తలపై ఉంచి, తిరుగుదారికి మళ్లడం, భరతునికి, అన్నగారిపై ఉన్న అభిమానానికి భక్తికి నిదర్శనం లోకానికి ఆదర్శం, భరతుడిది భవ్యచరితం, రామాయణ కావ్యంలో.

**- యం.వి.రమణకుమారి**

ఆధ్యాత్మికం

# చివరి బంతి వరకూ ఉత్కంఠభరితంగా మ్యాచ్




## లాస్ట్‌బాల్‌తో పంజాబ్‌కింగ్స్ గెలుపు

## నాలుగు వికెట్ల తేడాతో సీఎస్కే ఓటమి

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో మరో మ్యాచ్ అభిమానుల్ని ఉత్కంఠకు గురిచేసింది. చెన్నైలోని చేపాక్ స్టేడియం వేదికగా ఆదివారం జరిగిన ఈమ్యాచ్‌లోచెన్నై సూపర్‌కింగ్స్‌పై చివరి బంతికి పంజాబ్‌కింగ్స్ గెలిచింది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన చెన్నై సూపర్‌కింగ్స్ నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులు చేయగా లక్ష్యాన్ని చివరి బంతికి పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్ల నష్టానికి 201 పరుగులతోఛేదించింది. సీజన్‌లో ఎనిమిదవ మ్యాచ్ ఆడిన పంజాబ్‌కి ఇది నాలుగో విజయం అయితే చెన్నై సూపర్‌కింగ్స్‌కి మూడో ఓటమి. 201 పరుగుల ఛేదనలో పంజాబ్‌కింగ్స మొదటినుంచి దూకుడుగా ఆడింది.ఓపెనర్లు శిఖర్‌ధావన్ 28 పరుగులు ప్రభసిమ్రాన్‌సింగ్ 42పరుగులు తొలివికెట్‌కి 50 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. తర్వాత వచ్చిన లివింగ్ స్టోన్ 40 పరుగులుచేసాడు. మిడిల్ ఓవర్లలో భారీ సిక్సర్లు బాదాడు. శామ్‌కరన్ 29పరుగులుచేయగా జితేశ్ శర్మ 21పరుగులుచేసాడు. బంతులు.పరుగులమధ్య అంతరం తగ్గించేలా హిట్టింగ్‌చేసారు. చివరిలో పంజాబ్ విజయానికి ఆరుబంతుల్లో తొమ్మిది పరుగులు అవసరం అయ్యాయి. ఈ దశలో చివరి ఓవర్‌వేసిన పతిరన బౌలింగ్‌లో జాగ్రత్తగా ఆడిన షారూక్‌ఖాన్ రెండుపరుగులతో నాటౌట్‌గా నిలతిచాడు. సికిందర్ రజా 13 పరుగులుచేసినా నాటౌట్‌గానే నిలిచాడు. వరుసగా ఒకటి, ఎల్‌వన్, రెండు, రెండు మూడు చొప్పున పరుగులుచేసి పంజాబ్‌కు గెలుపును తెచ్చారు. చివరి బంతికి మూడు పరుగులు అవసరం కాగా బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ దిశగా బంతిని హిట్‌చేసినరజా షారూ క్‌తోకలిసి చకచకా మూడుపరుగులు చేసాడు. ఆ బంతిని చెన్నై ఫీల్డర్ థీక్షణ బౌండరీ వరకూ వెంటాడుతూ వెళ్లాడు. మ్యాచ్‌లో అంతకుముందు టాస్ గెలిచిన చెన్నై మొదట బ్యాటింగ్ చేసింది. జట్టు ఓపెనర్ దేవాన్ కాన్వె 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరిలోక్రీజులోకి వచ్చిన ధోనీ 13 పరుగులేచేసి నాటౌట్‌గా నిలిచాడు. చివరి రెండు బంతులకు సిక్స్‌లు కొట్టాడు. దాంతో చెన్నై 200 పరుగు లమార్కుని చేరుకోగలిగింది. పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, కరన్, రాహుల్ ఛాహర్, సికిందర్‌రజా ఒక్కో వికెట్ తీసారు. 19 ఓవర్లు ముగిసేసరికి పంజాబ్‌కింగ్స్ ఆరువికెట్లకు 192 పరుగులుచేసింది. విజయం కోసం ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేయాలి. చివరి ఓవర్ వేయడానికి జూనియర్ మలింగపతిరణ వచ్చాడు. తొలి బంతికి సికిందర్‌సింగిల్ తీసాడు. రెండో బంతి యార్కర్‌వేయగా భారీ షాట్ ఆడటంతటో షారూఖ్‌ఖాన్ విఫలం అయ్యాడు. లెగ్‌బైరూపంలో ఒకే పరుగు వచ్చింది.మూడో బంతిని స్లోగా వేయడంతో రజా షాట్ కొట్టలేదు. దాంతోమూడో బంతిక ఇపరుగురాలేదు. ఈ సమయంలో మూడు బంతులకు ఏడుపరుగులు అవసరం అవుతుంది. నాలుగు,ఐదు బంతులకు రెండేసి పరుగులుసాధించడంతో చివరి బంతికి విజయం కోసం పంజాబ్ మూడుపరుగులుచేయాలి. ఈసమయంలో పతిరణ షార్ట్‌బాల్‌వేయగా స్క్వేర్‌లెగ్‌దిశగా ఆడిన సికిందర్‌రజా మూడు పరుగులుపూర్తిచేసి పంజాబ్‌కింగ్స్‌కు సూపర్‌విక్టరీని తెచ్చాడు. ఇక ఈ మ్యాచ్‌లో ధోనీ ధనాధన్‌ప్రదర్శన చేసాడేఉ. 20 ఓవర్ తొలి బంతికి రవీంద్రజడేజా ఔట్ అయ్యాక వచ్చిన ధోనీ తొలతిబంతికి పరుగులు చేయలేదు. రెండోబంతికి సింగిల్, చివరిలో రెండు బంతులు బ్యాటింగ్‌చేసే ఛాన్స్‌రాగా సిక్సర్లు మోగించాడు. శామ్‌కరణ్ వేసిన షార్ట్‌పిచ్‌బాల్‌ను పాయింట్ దిశగా సిక్సర్ బాదిన ఆతడు చివరి బంతిన ఇమిడ్‌వికెట్‌మీదుగా భారీ సిక్సర్ సాధించాడు. దాంతో సీఎస్కే 20 ఓవర్లలో 200 పరుగులు రాబట్టింది.



# పంజాబ్ రిక్వెస్ట్ పట్టించుకోని సీఎస్కే!

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో అత్యధికమంది అభిమానులు ఎంఎస్‌ధోనీ బ్యాటింగ్‌చూసేందుకు ఆసక్తిచూపించారు. ఈ ఏడాద ఐపిఎల్‌కు ధోనీ రిటైర్మెంట్‌ప్రకటిస్తాడన్న ప్రచారంతో చెన్నైలో ఆడే ప్రతిమ్యాచ్‌లోనూ ధోనీ బ్యాటింగ్‌కోసం వెయిట్‌చేస్తున్నామని స్టేడియంలో ఫ్యాన్స్ ప్లకార్డులు చూపిస్తున్నారు. సిఎస్కే ఇప్పటికే ఎనిమిది మ్యాచ్‌లు ఆడగా సగం మ్యాచ్‌ల్లో ధోనీ అసలు బ్యాటింగ్‌కేరాలేదు. అయితే ధోనీ చేసిన సందర్భాల్లో జియోసినిమా వ్యూయర్‌షిప్ పీక్‌స్థాయికి వెళ్లింది. ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లుకూడా ధోనీ బ్యాటింగ్‌కోసం చూస్తున్నారు. సిఎస్కే, పంజాబ్‌కింగ్స్‌మధ్య ఆదివారంచెన్నైలోని చేపాక్‌స్టేడియంలో మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో ధోనీ మూడోనెంబరులో బ్యాటింగ్‌కి పంపించాలని ట్వీట్‌లు చేస్తూ పంజాబ్‌కింగ్స్ రిక్వెస్ట్ పంపించింది. అలాకానిపక్షంలో నంబర్‌ఫోర్‌లో అయినా బ్యాటింగ్‌కిపంపించాలనికోరింది. అప్పుడే సాధ్యమైనంతగా బ్యాటింగ్‌చూడగలమని చెప్పింది. కానీ సిఎస్కే యాజామన్యం రిక్వెస్ట్‌ని పట్టించుకోలేదు. టాస్‌గెలిచిన ధోనీ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. ఓపెనర్లుగా రుతురాజ్, దేవాన్ కాన్వేలు ఆడాఉ. ఈ ఇద్దరూ ఫ్లస్ వికెట్‌కి 9.4 ఓవర్లలో 86 పరగుల భాగస్వామ్యిం తెచ్చారు. నంబర్‌ఫైవ్ వరకూ కూడా ఇతర బ్యాటర్లను పంపించింది. చివరిలో మాత్రమే ఎంఎస్‌ధోనీ బ్యాటింగ్‌కు వచ్చాడు. దీనితో పంజాబ్ రిక్వెస్ట్‌ని సిఎస్కే పట్టించుకోలేదని తెలిపోయింది.

# వాంఖడే మ్యాచ్ ఐపిఎల్‌లో 1000వ మ్యాచ్!



**ముంబయి:** వాంఖడే వేదికగా జరుగుతున్న ముంబయి ఇండియన్స్ రాజస్థాన్‌రాయల్స్ మ్యాచ్‌కు ఒకప్రత్యేకత ఉంది. ఈరోజు ముంబయి కెప్టెన్ రోహిత్‌శర్మ 36వ పుట్టినరోజు. ముంబయి కెప్టెన్సీ చేపట్టి 10 ఏళ్లుపూర్తిచేసుకోడంతోపాటు ఆతని జన్మదినం సందర్భంగా టీమ్‌సభ్యులు శుభాకాంక్షలతో ముంచెతారు. ముంబయికి ఐదు టైటిళ్లు తెచ్చిన రోహిత్‌కు ఈమ్యాచ్ ఒకోప్రత్యేకత ఉంది. ఈమ్యాచ్ పరంగాచూస్తే ముంబయా రాజస్థాన్ జట్లమ్యాచ్ 1000వ మ్యాచ్ కావడం విశేషం. ఐపిఎల్ వెయ్యో మ్యాచ్‌మైలురాయిని అందుకోవడంతో ఆమ్యాచ్‌పై అభిమాననులు ఎంతో ఆసక్తినిచూపించారు. ఈమ్యాచ్‌లో గెలిచి రోహిత్‌కుముంబయి జట్టు గిఫ్ట్ ఇస్తుందని కామెంట్లు వెల్లువెత్తాయి. ఇదిలా ఉంటే కెప్టెన్ రోహిత్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ అభిమానులు భారీ కటౌట్ ఏర్పాటుచేసారు. 60 అడుగులు ఎత్తున కటౌట్‌ను ముంబయి ఇండియన్స్ తన సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ముంబయిని 2013, 2015, 2017,2019,2020 సీజన్లలో ఛాంపియన్‌గా రోహిత్ నిలతిపాడు. వచ్చే వన్డే ప్రపంచకప్‌లోను భారత్‌ను విజేతగా నిలపాలని అభిమానుల ఆశగా ఉన్నారుచ ఐపిఎల్ 2013సీజన్‌లో తొలిసారి కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మ్యాచ్‌లో రోహిత్‌కెప్టెన్సీ బాద్యతలుచేపట్టాడు.



# రెజ్లర్లు ఇక ఆటపై ఫోకస్ పెంచాలి

### రెజ్లర్ యోగేశ్వర్‌దత్

**న్యూఢిల్లీ:** బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై ఎఫ్ఐఆర్ నమోదుకావడంతో ఇక రెజ్లర్లు ఆటసాధనపై దృష్టిసారించాలని ఒలింపిక్‌పతక విజేత యోగేశ్వర్‌దత్ సూచించారు. బ్రిజ్‌భూషణ్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల విచారణకు ఒలింపిక్‌సంఘం నియమించిన ఏడుగురుసభ్యులకమిటీలో దత్‌కూడా ఒకరు. రెజ్లర్లు ఈచర్యను మూడునెలల కిందటే తీసుకుని ఉండాలని ఇపుడు ఎఫ్ఐఆర్ నమోదయింది. ఇక రెజ్లర్లు ఆటసాధనపై దృష్టిపెట్టాలన్నారు. శిక్ష విధించే అధికారి ప్రధానికి కూడా లేదు. ఆపని న్యాస్థానాలే చేస్తాయని అన్నాడు. కేవలం ఇరుపక్షాల వాదనలు విని నివేదికను తయారుచేసి అందచేయడమే కమిటీపని అని చెప్పాడు. అంతకుమంఉదు ఐఒఎ ఛైర్మన్ పిటి ఉషాకూడా రెజ్లర్ల తీరుపై అసంతృప్తి వ్యక్తంచేసారు. ఆటగాళ్ల వీదుల్లో ఆందోళనకు దిగేముందు ఒక్కసారి ఒలింపిక్ అసోసియేషన్‌ను సంప్రదించి ఉండాలన్నారు. లైంగిక వేధింపులపై విచారణకు భారత ఒలింపిక్ అసోసియేషన్‌కు ఓ కమిటీ ఉంది. వారి సమస్యలను చెప్పడానిక ఇముందు మావద్దకు రావాలని సూచించారు. కాని వారు రాలేదని, ఇది ఆటకు రెజ్లర్లకు కూడా మంచిదికాదన్నారు. వారు కొంచెం క్రమశిక్షణ పాటించాలన్నారు. మహిళా రెజ్లర్లను బ్రిజ్‌భూషణ్ లైంగికంగా వేధించాడని వినేష్‌పొగట్, సాక్షి మాలిక్, భజరంగ్ పూనియా తదితరులు తీవ్ర ఆరోపణలుచేసారు. ఈ క్రమంలోసుప్రీంకోర్టు జోక్యంతో బ్రిజ్‌బూషణ్‌పై ఎఫ్ఐఆర్‌నమోదు చేసారు. మరోవైపు పిటి ఉష వ్యాఖ్యలపై రెజ్లర్లు అసహనం వ్యక్తంచేసారు. వమిళా అథ్లెట్ అయిన పిటి ఉష మిగిలిన క్రీడాకారుల బాధను అర్థంచేసుకోడంలేదు. మేం చిన్నపుడు ఆమెనుచూసి స్ఫూర్తి పొందామని మా ఆందోలనలో క్రమశిక్షణ రాహిత్యం ఎక్కడుందని శాంతియుతంగా మేం ఇక్కడ కూర్చున్నామని సాక్షి మాలిక్ చెప్పింది.



# పవర్‌ప్లేలో హిట్టింగ్ చేయాల్సిందే!

## మరో 15 పరుగులుచేస్తే మెరుగయ్యేది: ధోనీ

**చెన్నై:** బ్యాటింగ్‌లో పది పదిహేను పరుగులు తక్కువ చేయడమే తమ ఓటమిని శాసించిందని చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ చెప్పాడు. పంజాబ్‌కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే నాలుగు వికెట్ల తేడాతో ఓటమి పాలయింది. ఈమ్యాచ్ తర్వాత తమ ఓటమికి గల కారణాలను ధోనీ వెల్లడించాడు. పవర్‌ప్లేలో తమ బౌలర్లుమెరుగ్గా బౌలింగ్‌చేయాల్సిందన్నాడు. విజయం కోసం అన్నివిధాలుగా సిద్ధం కావాల్సిన అవసరం ఉందని, బ్యాటింగ్ చివరి ఓవర్‌లో పదినుంచి 15 పరుగులు అదనంగాచేయాల్సి ఉందని, అపుడు మా బౌలింగ్‌కు రక్షణ లభించేదనిన స్లో బాల్స్ గ్రిప్ అయ్యాయని, మా బ్యాటర్లు నిలకడగా పరుగులుచేస్తున్నారని అన్నాడు. ఒకటిరెండు బ్యాడ్ ఓవర్లు దొరికి ఉంటే పరిస్థితులకు తగ్గట్లు సరైన బౌలింగ్‌చేయలేదని, సరైన ప్రదేశాల్లో బంతిని హిట్‌చేయలేదన్నాడు. జట్టులో ఉన్న సమస్య తెలుసుకోవాల్సి ఉందని, ప్రణాళిక తప్పా లేదా అమలుచేయడంలో వైఫల్యమా అన్నది గుర్తించాలని, పతిరణ అద్భుతంగా బౌలింగ్‌చేసాడని, పవర్‌ప్లేలోనే కట్టుదిట్టంగా బౌలింగ్ చేయాల్సి ఉందని ధోనీ వ్యాఖ్యానించాడు.











బీమా పరిమితి
జూన్ 2014 నుండి ఏప్రిల్ 2023 వరకు

| | | |
|---|---|---|
| **ప్రమాదవశాత్తు మరణం** | | |
| ఆధారపడిన వారికి రూ. 6 లక్షల పరిహారం | 4,001 లబ్ధిదారులు | రూ. 223 కోట్లు |
| **అంగ వైకల్యం చెందినట్టయితే** | | |
| కార్మికునికి రూ. 5 లక్షల పరిహారం | 504 లబ్ధిదారులు | రూ.8.9 కోట్లు |
| **వివాహ కానుక** | | |
| మహిళా కార్మికురాలికి, ఇద్దరు కుమార్తెలకు రూ.30,000 అందజేత | 46,638 లబ్ధిదారులు | రూ.130 కోట్లు |
| **ప్రసూతి ప్రయోజనం** | | |
| ఇద్దరు పిల్లల వరకు రూ. 30,000 | 101,983 లబ్ధిదారులు | రూ.280 కోట్లు |
| **సహజ మరణం** | | |
| ఆధారపడిన వారికి రూ. 1 లక్ష పరిహారం | 35,796 లబ్ధిదారులు | రూ.288 కోట్లు |
| **నైపుణ్య శిక్షణ** | | |
| కార్మికులకు మరియు ఆధారపడిన వారికి నైపుణ్య శిక్షణ | 149,536 లబ్ధిదారులు | రూ.94 కోట్లు |
| **దహన సంస్కార ఖర్చులు** | | |
| ఆధారపడిన వారికి రూ. 30,000 పరిహారం | 39,797 లబ్ధిదారులు | రూ.98 కోట్లు |
| **వైద్య ఖర్చులు** | | |
| రోజుకు రూ. 300 పరిహారం నెలకు రూ. 4,500 3 నెలల వరకు కార్మికునికి | 2,875 లబ్ధిదారులు | రూ.2.8 కోట్లు |
| **కోవిడ్ - 19 పరిహారం** | | |
| వివిధ కార్యక్రమాల్లో భాగంగా రూ.1,005 కోట్లు పంపిణీ | | |



జారీ చేసినవారు: ప్రత్యేక కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.